epaper.vaartha.com
WWW.VAARTHA.COM
: fb.com/vaartha

Published from Nizamabad, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

నిజామాబాద్
22-6-2024 శనివారం
సంపుటి: 30 సంచిక: 143
పేజీలు: 10+4 వెల: 6.50


# ఒకే దఫాలో రుణమాఫీ

### త్వరలో విధివిధానాలతో ఉత్తర్వులు

### పూర్తి రుణమాఫీ కోసం రూ. 31 వేల కోట్లు అవసరం

### రైతు భరోసాపై మంత్రివర్గ ఉపసంఘం జులై 15 లోగా నివేదిక

### కేబినెట్ నిర్ణయాలు వెల్లడించిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్21:** వ్యవసాయాన్ని పండుగ చేయాలన్నదే కాంగ్రెస్ విధానమని, రైతులకు ఒకే దఫాలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. శుక్రవారం సాయంత్రం సచివాలయంలో రాష్ట్ర కేబినెట్ సమావేశం జరిగింది. అనంతరం కేబినెట్ నిర్ణయాలను ఆయన మీడియా ప్రతినిధులకు వివరించారు. 'కాంగ్రెస్ పార్టీ, సోనియాగాంధీ...ఏదైనా మాట చెబితే అది శిలాశాసనం. ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కొని నిలబడి... ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం మా నాయకుల గొప్పతనం అని చెప్పారు. మాట ఇస్తే మడమ తిప్పని నాయకులు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, మల్లిఖార్జున ఖర్గే, ఇచ్చిన మాట ప్రకారం రూ.2లక్షల రుణమాఫీ చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు.

2022 మే6న వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్‌గాంధీ రుణమాఫీ హామీ ఇచ్చారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రూ.2లక్షల వరకు పంట రుణాలు మాఫీచేయాలని కేబినెట్ నిర్ణయించిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంవచ్చిన తర్వాత గత ప్రభుత్వం 2014, 2018లో రుణమాఫీ చేసిందని, పదేళ్లలో రుణమాఫీ రూ.28వేల కోట్ల వరకు చేసిందని, మొదటిసారి రూ.16వేల కోట్లు, రెండోసారి రూ.12వేల కోట్లు రుణమాఫీ చేసిందని తెలిపారు. అప్పటి ప్రభుత్వం 2018 డిసెంబర్ 11 కటాఫ్ తేదీగా నిర్ణయించింది. మా ప్రభుత్వం 2018 డిసెంబర్ 12 నుంచి మొదలు పెట్టి 2023 డిసెంబర్ 9 వరకు కటాఫ్ తేదీగా పరిగణనలోకి తీసుకుందని, ఐదేళ్ల మధ్య కాలంలో రాష్ట్రంలో ఉన్న రైతులు తీసుకున్న రుణాలు రూ.2లక్షల వరకు మాఫీ చేయాలని కేబినెట్ నిర్ణయించిందని తెలిపారు.

రుణమాఫీ కోసం దాదాపు రూ.31వేల కోట్లు అవసరమని అంచనా వేశామన్నారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం రుణమాఫీ చేయాలని నిర్ణయించిందని, గత ప్రభుత్వం పదేళ్లలో రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదన్నారు. తమ ప్రభుత్వం ఎనిమిది నెలల్లోనే రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటోందన్నారు. రుణమాఫీ నియమ నిబంధనలకు సంబంధించి త్వరలో జీవో విడుదల చేస్తామని, ఆ జీవోలో అన్ని పొందు పరుస్తామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15లోగా రుణమాఫీ చేసి తీరుతామని, దీనిపై



ఎవరికి శషబిషలు అవసరం లేదని, డెడ్‌లైన్ కంటే ముందే రుణమాఫీ చేస్తామన్నారు. రైతు భరోసాపై రకరకాల చర్చలు జరగుతున్నాయని, రోడ్లు, కొండలు, గుట్టలకు, రియల్ ఎస్టేట్ భూములకు, ధనికులకు రైతు భరోసా ఇస్తున్నారని చర్చ జరుగుతోందని, ఈ నేపథ్యంలో రైతుభరోసాను పారదర్శకంగా అందించేందుకు మంత్రివర్గ ఉపసంఘంను నియమించామన్నారు.

డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క అధ్యక్షతన >>2



శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శ్రీనగర్‌లోని దాల్ లేక్‌వద్ద యోగ సాధనలో ప్రధాని మోడీ 2లో

# యోగముద్రలో మోడీ

### ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం

### బిఆర్ఎస్‌కు బిగ్ షాక్..

# 'చేయి'పట్టిన పోచారం



### ఇంటికి వెళ్లి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించిన సిఎం రేవంత్

### మరో 20 మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేల చేరికపై ఫోకస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్21:** బిఆర్ఎస్ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. బిఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి (బాన్సువాడ ఎమ్మెల్యే) కాంగ్రెస్ పార్టీలోకిచేరారు. శుక్రవారం ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి.... పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఇంటికి వెళ్లారు. పోచారాన్ని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి ఆహ్వానం పట్ల పోచారం సానుకూలంగా స్పందించడంతో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ పునర్నిర్మాణంలో భాగంగా పోచారం శ్రీనివాస్‌రెడ్డిని కలిశామని, పెద్దలుగా అండగా నిలబడాలని వారిని కోరామన్నారు. రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రైతుల సంక్షేమానికి >>2

# సింగరేణిపై ప్రధానిని కలుస్తాం

### ● బొగ్గు వేలంలో ప్రైవేటు రాకూడదు ● కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి డి.సిఎం భట్టి వినతి ● సింగరేణి కార్మికులకు నష్టం రానివ్వం: కేంద్రమంత్రి కిషన్

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** సింగరేణికి బొగ్గు గనుల కేటాయింపు కోసం తాను, సిఎం రేవంత్‌రెడ్డి ప్రధానితో మాట్లాడేందుకు వస్తామని, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అవకాశం ఇస్తే అఖిలపక్షంగా వచ్చి ప్రధానిని మోడీని కలుస్తామని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం 10వ బొగ్గు బ్లాక్‌ల వేలం ప్రక్రియను హైదరాబాద్‌లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రారంభించారు. సింగరేణి భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని రిజర్వేషన్ ప్రకారం సింగరేణికి బొగ్గు బ్లాక్‌లు కేటాయించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున భట్టి విక్రమార్క వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ బొగ్గు వేలంలో ప్రైవేటువారికి అవకాశం కల్పించడంవల్ల సింగరేణి కుదేల్ అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. >>2



# నీట్ కౌన్సెలింగ్ వాయిదాకు సుప్రీం 'నో'

### జులై 8న తదుపరి విచారణ

**హైదరాబాద్,జూన్21,ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్)-2024 కౌన్సెలింగ్‌ను వాయిదా వేయడానికి సుప్రీంకోర్టు ధర్మాసనం నిరాకరించింది.

నీట్‌పరీక్షను వాయిదావేయాలని కోరుతూ >>2









శుక్రవారం వివిధ ప్రాంతాలలో యోగసాధన చేసిన రాష్ట్రపతి ముర్ము, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్, పురందేశ్వరి.



బద్రీనాథ్ ఆలయం వద్ద వేలాదిమంది ఒకే సారి యోగ సాధన

# యోగముద్రలో ప్రధాని మోడీ

## విదేశాల్లోనూ యోగా; 2015 తర్వాతే ఈ మార్పు: ప్రధాని

**శ్రీనగర్, జూన్ 21 :** శ్రీనగర్‌లోని దాల్ సరస్సు సమీపాన నిర్వహించిన 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. విదేశాల్లో యోగా చేసేవారి సంఖ్య క్రమంగా పెరుగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. పదేళ్లుగా ప్రపంచవ్యాప్తంగా యోగా దినోత్సవం నిర్వహించుకుంటున్నామని గుర్తుచేశారు. 2015లో తొలిసారి యోగా గురించి ప్రస్తావించాక మార్పు మొదలైందని తెలిపారు. యోగానేర్పేందుకు వందల సంఖ్యలో సంస్థలు వెలిశాయన్నారు. శ్రీనగర్‌లోని దాల్ సరస్సు సమీపాన నిర్వహించిన 10 అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఫ్రాన్స్‌కు చెందిన 101 ఏళ్ల మహిళా యోగా గురువును ఈ ఏడాది పద్మశ్రీతో సత్కరించినట్లు మోడీ గుర్తు చేశారు. ఆమె ఎప్పుడూ భారత్‌కు రాకపోయినప్పటికీ.. యోగాపై అవగాహన కల్పించడం కోసం తన జీవితాన్ని ధారపోశారని కొనియాడారు. ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలు, సంస్థల్లో యోగాపై నేడు అధ్యయనాలు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే అనేక పరిశోధనా పత్రాలు ప్రచురితమయ్యాయని తెలిపారు. యోగా ఇప్పుడొక దైనందిన కార్యక్రమైందన్నారు. దీని ప్రాముఖ్యతను అనేక దేశాధినేతలు తనని అడిగి తెలుసుకున్నారని వెల్లడించారు. ప్రధాని మోడీ రాక నేపథ్యంలో కశ్మీర్ వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రఖ్యాత దాల్ సరస్సు ఒడ్డున దాదాపు ఏడు వేల మందితో కలసి ప్రధాని ఆసనాలు వేసుందుకు ఏర్పాట్లు చేశారు. కానీ, భారీ వర్షం కారణంగా బహిరంగ ప్రదేశంలో కార్యక్రమం నిర్వహించడంలో ఇబ్బందులు ఎదురయ్యాయి. దీంతో అప్పటికప్పుడు వేదికను షేర్ -ఏ కాశ్మీర్‌సమావేశ కేంద్రానికి మార్చారు. ఫలితంగా కార్యక్రమం ఆలస్యంగా ప్రారంభమైంది. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జెపి నడ్డా ఢిల్లీలోని యమునా కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. వందలాంది మందితో కలిసి యోగసనాలు వేస్తూ అవగాహనకల్పించారు. మరో మంత్రి అశ్విన్‌వైష్ణవ్ సైతం ఢిల్లీలోనే ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. సరిహద్దులో సైనికుల దగ్గరి నుంచి ఐఎస్ఎస్ విక్రమాదిత్య యుద్ధనౌక వరకు అనేక చోట్ల యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. న్యూయార్క్‌లోని ప్రఖ్యాత టైమ్‌స్కేర్ కూడలిలో వేలాది మంది ఆసనాలు వేసి కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు.

## సుప్రీం 'నో'

>> దాఖలైన పిటిషన్లను శుక్రవారం సుప్రీం ధర్మాసనం విచారించింది. విచారణ సందర్భంగా జులై 6 నుంచి ప్రారంభం కానున్న కౌన్సెలింగ్‌ను వాయిదా వేసేందుకు నిరాకరించింది. నీట్ పరీక్ష వ్యవహారంపై దర్యాప్తు జరిపించడంతోపాటు ఆ పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని కోరుతూ దాఖలైన కొత్త పిటిషన్లపై జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టీలతో కూడిన వెకేషన్ బెంచ్ నిరాకరించింది. వాటిపై దాఖలైన పిటిషన్లను జులై 8 నుంచి విచారింనున్నందున జులై మొదటి వారంలో మొదలుకానున్న కౌన్సెలింగ్‌ను వాయిదా వేయాలని పిటిషనర్ తరపున న్యాయవాది కోరారు. అందుకు నిరాకరించిన సుప్రీం ధర్మాసనం.. దాఖలైన పిటిషన్లపై స్పందన తెలియజేయాలని ఎన్‌టిఎకి నోటీసులు జారీ చేసింది. వాటిని కూడా పెండింగ్ పిటిషన్లతో కలిపి జులై 8న విచారిస్తామని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఇదే సమయంలో మేఘాలయాలోని ఓ పరీక్ష కేంద్రంలో నీట్‌కు హాజరైన అభ్యర్థులు పరీక్షా సమయంలో తాము 45 నిమిషాలు నష్టపోయామని.. గ్రేస్ మార్కులు పొందిన 1563 అభ్యర్థుల జాబితాలో తమను కూడా చేర్చి ..ఈ నెల 23న నిర్వహిస్తోన్న పరీక్షకు అవకాశం కల్పించాలని పిటిషన్‌ను దాఖలుచేశారు. స్పందించిన ధర్మాసనం పిటిషన్‌పై స్పందించాలని కేంద్రంతోపాటు ఎన్‌టీఏకి నోటీసులు జారీ చేసింది.

## రూ.60 లక్షల గంజాయి పట్టివేత

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు కొనసాగుతున్నాయి. శుక్రవారం ఖమ్మం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు చేజింగ్ చేసి రూ.60 లక్షల విలువైన గంజాయిని పట్టుకున్నారు. ఖమ్మం ఆర్టీవో కార్యాలయం సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా, తమిళనాడు ప్రాంతానికి చెందిన కారువచ్చింది. కారునువెంబడించి దుమ్మగూడెం పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. వారు వెంటనే కారును స్వాధీనం చేసుకుని అందులోని గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు.

## రుణమాఫీ

>> మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్‌బాబు,పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సభ్యులుగా కేబినెట్ సబ్ కమిటీని నియమించామన్నారు. జూలై 15లోపు మంత్రి వర్గ ఉపసంఘం ప్రభుత్వానికి నివేదిక అందిస్తుందన్నారు. ఈ నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టి అందరి సూచనలతో పారదర్శకంగా రైతు భరోసా అమలు చేస్తామన్నారు. ఆ నివేదిక ఆధారంగా రైతు భరోసా విధి విధానాలు ఖరారు చేస్తామన్నారు. మంత్రివర్గ నిర్ణయాలు, ప్రభుత్వ పరిపాలనపరమైన నిర్ణయాలను వెల్లడించే బాధ్యత మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీసుకుంటారని, వారిద్దరు ఇచ్చే సమాచారమే ప్రభుత్వ అధికారిక సమాచారమని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఏదైనా సమాచారం ప్రసారంచేసే ముందు మీడియా మిత్రులు ఇది గమనించాలని, పాలనా పరమైన సమాచారం ఆ ఇద్దరి మంత్రుల నుంచే తీసుకోవాలని సూచించారు. ఈ కేబినెట్ భేటీలో రైతుల సంక్షేమానికి సంబంధించి మరిన్ని చర్చలు జరిగినట్లు సమాచారం. వ్యవసాయ శాఖ పేరును వ్యవసాయ సంక్షేమశాఖగా పేరును మార్చాలని యోచన చేసినట్లు తెలిసింది. రైతు సంక్షేమానికి పెద్ద పీట వేయాలని, రైతులకు ఉచితంగా పంటల భీమాపథకం వర్తింపచేయాలని చర్చించినట్లు సమాచారం. ఫార్మర్ ఫస్ట్ నినాదానికి ప్రాధాన్యత ఇవ్వాలని రేవంత్ సర్కార్ నిర్ణయించినట్లు సమాచారం.

## ప్రొఫెసర్ జయశంకర్‌కు నివాళి అర్పించిన స్పీకర్, మండలి చైర్మన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్21:** అసెంబ్లీ లాబీలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారంనాడు ఆయనకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వేదాంతం నరసింహాచార్యులు, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ మాజీ స్పీకర్ మధుసూదనా చారి పాల్గొన్నారు.

## సింగరేణిపై ప్రధానిని కలుస్తాం

>> గోదావరి పరీవాహక ప్రాంతంలో సిగరేణికి ఉన్న 1400 మిలియన్ టన్నుల బొగ్గు తీసేలా చట్ట ప్రకారం రిజర్వేషన్ కోటాలో బ్లాక్‌లు కేటాయించాలన్నారు. ప్రస్తుతం సింగరేణి 39 గనులతో నడుస్తున్నా కొత్త గనుల కేటాయింపు లేకపోవడం వల్ల ప్రస్తుతం ఉన్న బ్లాక్‌లు క్రమంగా తగ్గిపోతాయని చెప్పారు. ఈ విధంగా వచ్చే 2032 నాటికి 13 భూగర్భ, 9 ఓపెన్ కాస్ట్ గనులు మూతపడబోతున్నాయని వివరించారు. 2037-38 నాటికి మరో 5 గనులు క్లోజ్ కానున్నాయని తెలిపారు. ఈ విధంగా ప్రస్తుతం 39 గనులు, 40 వేల మంది కార్మికులు ఉన్న సింగరేణిలో మరో 15 ఏళ్లలో 8 గనులు, 800 మంది కార్మికుల స్థాయికి పడిపోయి సంస్థ మూత పడుతుందన్నారు. మరోవక్క త్వరలో ప్రారంభించబోతున్న 4 వేల మెగావాట్ల యాదాద్రి విద్యుత్ ప్లాంటు, మరో 4 వేల మెగావాట్ల ఎన్టీపీసీ ప్లాంట్, సింగరేణి నిర్మిస్తున్న 800 మెగావాట్ల యూనిట్‌కు దాదాపు 24 మిలియన్ టన్నుల బొగ్గు అవసరం ఉందని పేర్కొన్నారు.

కాగా గతంలో వేలం ద్వారా ప్రవేటుకు ఇచ్చిన సత్తుపల్లిలో బ్లాకులు 3, కోయగూడెం బ్లాక్‌లు 3లో ఇప్పటి వరకూ బొగ్గు తవ్వకాలు ప్రారంభించలేదన్నారు. ఈ కేటాయింపులను రద్దు చేసి వీటిని సింగరేణికి కేటాయించాలని కోరారు. త్రైపాక్షిక ఒప్పందం మేరకు గోదావరి, ప్రాణహిత ప్రాంతాల్లో సింగరేణికి 600 చదరపు కిలోమీర్ల విస్తీర్ణంలో 44 మైనింగ్ లీజులకు సంబంధించి 3008 మిలియన్ టన్నుల బొగ్గుకు అవకాశం లభించిందని, అయితే ఇప్పటి వరకూ కేవలం 1585 మిలియన్ టన్నులు మాత్రమే తీశారన్నారు.

అయితే ఎంఎండి ఆర్ చట్టం సవరణ వల్ల ఈ లీజు హక్కులు కోల్పోవాల్సిన వస్తోందని తెలిపారు. రిజర్వేషన్ ప్రకారం సింగరేణికి సత్తుపల్లి, కోయగూడెం, శ్రావణపల్లి, పీకేఓసిడిప్ సైడ్ బ్లాక్‌లను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ నుంచి కాకుండా మొట్టమొదటి సారి కమర్షియల్ బొగ్గుగనుల వేలం ప్రక్రియ హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నారని తెలిపారు. కిషన్‌రెడ్డికి తెలంగాణ పరిస్థితులు బాగా తెలుసునని, సింగరేణి సంస్థ తెలంగాణ రాష్ట్రానికి ఆయువుపట్టు,కొంగు బంగారం అన్నారు. సింగరేణి బొగ్గువల్లే మన రాష్ట్రంలో థర్మల్ ప్లాంట్స్ నడుస్తున్నాయని, 130 ఏళ్ల అనుభవం ఉన్న సింగరేణి సంస్థకు కొత్త బ్లాక్‌లు కేటాయించాల్సిన అవసరం ఉందని తెలిపారు. 2015లో కొత్త చట్టం వల్ల సింగరేణి తనక ఉన్న అర్హతలను కోల్పోయిందని తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల గతంలో ప్రైవేటు సంస్థల చేతుల్లోకి కోల్ బ్లాక్ వెళ్లాయన్నారు. సత్తుపల్లి,కోయగూడెం, మరో రెండు బ్లాక్‌లను సింగరేణికి కేటాయించాలని కేంద్రం వద్ద ప్రతిపాదన ఉందన్నారు.

బొగ్గు గనుల వేలంతో రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా లబ్ధి చేకూరుతుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. బొగ్గు గనుల వేలాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. సింగరేణి ఉద్యోగులు,కార్మికులకు నష్టం జరగకుండా చూస్తామన్నారు. సింగరేణిని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలను దృష్టిలో పెట్టుకొని వేలం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఆదాయం కోసం మాత్రమే బొగ్గు గనుల వేలం వేయడం లేదన్నారు.

బొగ్గు గనులు కావాలంటే అన్ని సంస్థలకు ఒకే విధానం ఉందని, సింగరేణిని ఆదుకునేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తామని, ఆ సంస్థలో కొన్ని సమస్యలు ఉన్నాయని, వాటిని తప్పకుండా పరిష్కరిస్తా మన్నారు. ఢిల్లీ వెళ్లాక దీనిపై అధ్యయనం చేస్తా,సింగరేణి విషయలో బొగ్గుగనుల శాఖ అధికారులకు పూర్తి అవగాహన ఉందన్నారు. ఈ విషయాన్ని ఎవరూ రాజకీయం చేయకూడదని కోరుతున్నానన్నారు. కాంగ్రెస్, బిజెపి ఒకటేనని బిఆర్ఎస్, బిఆర్ఎస్, బిజెపి ఒకటేనని కాంగ్రెస్ నేతలు విమర్శించడం సరికాదన్నారు. సింగరేణి కార్మికులు ఆందోళన చెందకూడదని కోరుతున్నా, వేలంపాట వల్ల రాష్ట్రాలకే ఆదాయం వస్తుంది తప్ప కేంద్రానికి కాదని వివరించారు.

## 'చేయి'పట్టిన పోచారం

>> పోచారం ఎన్నో సేవలు అందించారన్నారు. పోచారం సలహాలు,సూచనలు తీసుకునేందుకు వచ్చామని చెప్పారు. పోచారం సూచనలకు ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ రైతుల సంక్షేమ కోసం పోచారం కాంగ్రెస్‌లో చేరారని, భవిష్యత్‌లో పోచారం శ్రీనివాస్‌రెడ్డికి సముచిత గౌరవం కల్పిస్తామని సిఎం రేవంత్ హామీ ఇచ్చారు. నిజామాబాద్ జిల్లాలో అసంపూర్ణంగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ఆయన సహకారం తీసుకుంటామన్నారు. తమది రైతు సంక్షేమ రాజ్యమని,రైతు సంక్షేమం కోసం అవసరమైన అందరినీ కలుసుకుని పోతామని పేర్కొన్నారు.

**రేవంత్‌రెడ్డికి ఇంకా 20 ఏళ్లు రాష్ట్రానికి నాయకత్వం వహించే సామర్థ్యం ఉంది: పోచారం**

పోచారం స్పందన... రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడినతర్వాత జరుగుతున్న పరిణామాలను గమనించిన పిమ్మట నేను సిఎం రేవంత్ రెడ్డిని మా ఇంటికి మనఃస్ఫూర్తిగా ఆహ్వానించానని తెలిపారు. రాష్ట్రం కోసం రేవంత్ సర్కార్ చిత్తశుద్ధితో పనిచేస్తోందని ఆయనకు మద్దతుగా నిలిచేందుకే కాంగ్రెస్‌లో చేరినట్లు పోచారం తెలిపారు. రైతుల కోసం వారు తీసుకుంటున్న చర్యలను అభినందిస్తున్నట్లు తెలిపారు. ప్రాజెక్టులపై ఆయన తీసుకున్న నిర్ణయాలు సమర్థనీయమన్నారు. రేవంత్ నాయకత్వంలో మరింత కష్టపడి పనిచేస్తామని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డికి ఇంకా 20 ఏళ్లు రాష్ట్రానికి నాయకత్వం వహించే సామర్థ్యం ఉన్నదని, రాష్ట్ర ప్రగతికి చేదోడు,వాదోడుగా ఉంటూ రైతుల సంక్షేమం కోసం అందరం సమిష్టిగా కృషి చేస్తామన్నారు.

**మరో 20 మంది చేరికలపై కాంగ్రెస్ ఫోకస్...**

బిఆర్ఎస్‌కు చెందిన చాలా మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని అధికార వర్గాలు చెబుతున్నాయి. లోక్‌సభ ఎన్నికలకు ముందే వారిని పార్టీలో చేర్చుకోవాలని భావించినా... ఏఐసిసి అనుమతితో పాటు వివిధ కారణాలతో ఆ దిశగా పిసిసి ముందుడుగు వేయలేదు. సార్వత్రిక ఎన్నికల్లో 14 స్థానాల్లో గెలుస్తామని అధికార పార్టీ ధీమా వ్యక్తం చేసినా,ఆశించిన మేర ఫలితాలు రాలేదు. బిజెపి ధీటుగా సీట్లు సాదించడంతో,పార్టీ బలోపేతంపై కాంగ్రెస్ నాయకత్వం దృష్టి సారించింది. పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీతో పాటు కీలక నేతలు, ఈ చేరికలపై దృష్టి సారించారు.

గత ఎన్నికల్లో బిఆర్ఎస్ నుంచి 39 మంది ఎమ్మెల్యేలు గెలుపొందగా, ఇప్పటికే కడియం శ్రీహరి,దానం నాగేందర్,తెల్లం వెంకట్‌రావు కాంగ్రెస్ గూటికి చేరారు. ఇంకా 20 మంది వరకు తమ పార్టీలో చేరుతురాని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా సిఎం రేవంత్‌రెడ్డి, పోచారాన్ని పార్టీలోకి ఆహ్వానించారు. సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి 8 స్థానాల్లో గెలుపొందటం, వరుస వైఫల్యాలతో బిఆర్ఎస్ కొట్టుమిట్టాడుతున్న తరుణంలో,బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కమలం గూటికి చేరే అవకాశం ఉందని కాంగ్రెస్ భావిస్తోంది. ఇది జరిగితే బిజెపి బలోపేతమయ్యే అవకాశం ఉందని,ఆ పరిస్థితి రాకముందే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను తమవైపు తిప్పుకునేందుకు కాంగ్రెస్ నాయకత్వం దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

## బిఆర్ఎస్ ఖాళీ

### ఎమ్మెల్యే దానం నాగేందర్

**హైదరాబాద్ (పంజగుట్ట), జూన్ 21, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ఖాళీ అవబోతుందంటూ ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యాఖ్యానించారు. శుక్రవారం బంజారాహిల్స్‌లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్‌లో చేరడాన్ని స్వాగతిస్తూ ఆయనీ వ్యాఖ్యలు చేశారు. పోచారంతో పాటు మరో ఇరవై మంది శాసన సభ్యులు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన వెల్లడించారు. నగరంలో మల్లారెడ్డితో పాటు మరికొందరు ఎమ్మెల్యేలు కూడా ఆసక్తిగా ఉన్నారని అదునుచూసి వారు కూడా కాంగ్రెస్‌లో చేరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ అధినేత అనుసరించిన విధానాల కారణంగానే ఈ పరిస్థితి వచ్చిందని ఆయన వ్యాఖ్యానించారు. త్వరలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటాయన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 22-06-2024, శనివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
పౌర్ణమి ఉ.6.37, పాడ్యమి తె.5.13,
మూల సా.5.53,
వర్జ్యం సా.4.20-5.54, తె.3.09-4.42,
దు.ఉ.5.42-7.23,
శుభ సమయం : ఉ.7.30-8.15,
సా.6.00-7.00
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** కొత్త, విద్యలపై ఆసక్తి చూపుతారు. చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గుపుతారు.

**వృషభం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**మిథునం:** ఋణాలు కొంత వరకు తీరుస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి.

**కర్కాటకం :** జీవిత భాగస్వామి ద్వారా ఆస్తిలాభం పొందుతారు. సంఘంలో గౌరవం.

**సింహం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**కన్య :** ప్రముఖుల కలయిక, సోదరుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**తుల :** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి.

**వృశ్చికం:** కుటుంబ సభ్యులను కలిసి కష్టసుఖాలు పంచుకుంటారు. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**ధనుస్సు:** నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**మకరం:** కుటుంబ వ్యవహారాలు చికాకు పరుస్తున్న జీవిత భాగస్వామి సహాయం అందుతుంది.

**కుంభం:** బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించు కుంటారు.

**మీనం :** ప్రముఖులతో పరిచయాలు. దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:21/06/24

DAY - SINGAM SERIES Dr No:244
1st Prize Rs.100000/- 651441
2nd Prize Rs.7000/- 97526
3rd Prize Rs.3500/-
10881 11254 17659 35894 46523
47406 62007 67801 82418 89801
4th Prize Rs.200/-
0222 0709 0847 1360 1496 4059 5537
5756 7492 9181
5th Prize Rs.100/-
0141 1802 2426 2761 3166 4155 4742
7371 7626 9666
6th Prize Rs.50/-
0060 1465 3245 4580 6217 7838 9425
0190 1563 3473 4634 6587 7957 9569
0205 1719 3651 4739 6768 8031 9587
0208 1792 3693 4914 6830 8173 9612
0220 2019 3705 5010 6886 8234 9726
0403 2105 3710 5127 6909 8338 9747
0478 2192 3844 5216 7033 8349 9839
0538 2252 3917 5433 7065 8469 9849
0688 2266 3980 5646 7106 8641 9970
1035 2281 4210 5683 7348 8690 9997
1088 2282 4239 5827 7396 8708
1185 2417 4281 6112 7532 9040
1333 2540 4462 6127 7695 9106
1432 2677 4518 6128 7727 9390
1440 2779 4566 6144 7820 9418

DAY - KUIL SERIES Dr No:244
1st Prize Rs.100000/- 193595
2nd Prize Rs.7000/- 52246
3rd Prize Rs.3500/-
09244 09836 10276 65917 72400
72477 75430 75525 82897 88933
4th Prize Rs.200/-
1650 2956 3825 5738 5872 6344 7605
8094 9304 9396
5th Prize Rs.100/-
0678 1426 3682 4445 5059 5336 6322
7519 9466 9978
6th Prize Rs.50/-
0023 1071 2743 4284 6272 7369 9095
0079 1433 2757 4487 6351 7420 9131
0130 1463 3088 4678 6423 7472 9206
0172 1503 3312 4784 6490 7776 9263
0192 1585 3447 5289 6646 7779 9270
0227 1592 3474 5392 6652 7917 9427
0426 1655 3487 5633 6711 7929 9548
0437 2094 3519 5705 6788 8000 9686
0485 2176 3572 5709 6809 8088 9719
0656 2253 3635 5886 6834 8095 9975
0702 2317 3686 5904 6942 8277
0712 2415 3822 5906 6949 8668
0878 2417 4084 6106 7094 8757
0890 2576 4124 6113 7151 8807
1050 2583 4125 6124 7292 8852

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:21/06/24

DAY - ROSA SERIES Dr No:244
1st Prize Rs.100000/- 376217
2nd Prize Rs.7000/- 09476
3rd Prize Rs.3500/-
20811 32560 38867 40956 58575
61983 73734 88203 89805 95882
4th Prize Rs.200/-
1663 2476 3338 4722 5195 5399 5712
5899 7724 8307
5th Prize Rs.100/-
1281 1695 1798 3098 3727 3889 4453
4661 7045 8273
6th Prize Rs.50/-
0108 1581 2738 3900 5259 7200 9172
0123 1620 2811 3928 5495 7315 9173
0285 1633 3057 4233 5497 7805 9306
0428 1698 3119 4308 5590 7810 9343
0453 1806 3191 4382 5633 7892 9608
0627 1840 3329 4429 5717 7964 9732
0637 1845 3375 4439 5734 7977 9843
0639 2145 3466 4803 6356 7981 9859
0802 2152 3471 4869 6471 8091 9863
0867 2197 3625 4876 6566 8185 9970
0984 2251 3647 4988 6600 8266
1238 2478 3689 5089 6808 8511
1251 2608 3699 5168 6809 8533
1296 2660 3828 5169 6865 8623
1543 2700 3888 5227 6871 9021

DAY - DEAR SERIES Dr No:244
1st Prize Rs.100000/- 572854
2nd Prize Rs.7000/- 71277
3rd Prize Rs.3500/-
01179 22348 34087 38851 49245
53508 68086 73248 83361 83849
4th Prize Rs.200/-
0701 0869 1966 5111 6513 6810 7541
8487 9303 9951
5th Prize Rs.100/-
0203 0337 0751 1828 5488 5720 6840
8650 9176 9217
6th Prize Rs.50/-
0218 1357 3372 4409 6173 7773 9397
0223 1398 3430 4436 6179 8036 9401
0242 1435 3717 4582 6221 8424 9467
0248 1476 3737 4838 6233 8517 9609
0274 1900 3776 5097 6301 8536 9681
0442 1985 3879 5237 6345 8576 9686
0762 2023 3993 5308 6383 8594 9800
0825 2128 4007 5355 6569 8682 9838
0925 2386 4030 5409 6995 8789 9852
0957 2554 4033 5430 7004 8802 9988
1023 2607 4088 5471 7043 8867
1283 2619 4089 5475 7155 8968
1330 2867 4296 5548 7231 8970
1346 2894 4301 5645 7366 9209
1356 3179 4390 5972 7391 9295

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:21/06/24

DAY - THANGAM SERIES Dr No:244
1st Prize Rs.100000/- 748160
2nd Prize Rs.7000/- 01829
3rd Prize Rs.3500/-
05137 10841 12187 14568 35327
41414 63908 64215 74035 88278
4th Prize Rs.200/-
1259 2779 3134 4681 5754 5846 6091
8205 8550 9691
5th Prize Rs.100/-
1095 2012 2442 5299 5402 6463 6786
6814 7374 8097
6th Prize Rs.50/-
0010 0968 2285 4235 5816 7926 9287
0044 0973 2396 4308 5880 7997 9356
0053 1030 2490 4385 5951 8030 9473
0192 1031 2562 4398 6036 8181 9604
0247 1161 2635 4475 6043 8183 9704
0402 1169 2669 4498 6515 8429 9832
0430 1411 3050 4777 6774 8443 9864
0493 1500 3130 5016 6789 8568 9903
0637 1567 3232 5041 7238 8660 9910
0663 1640 3334 5052 7333 8829 9990
0704 1993 3532 5090 7489 8916
0758 2047 3672 5141 7543 8995
0794 2206 3873 5153 7688 9066
0865 2210 3900 5309 7690 9081
0952 2211 4010 5362 7888 9189

DAY - VAIRAM SERIES Dr No:103
1st Prize Rs.50000/- 396898
2nd Prize Rs.7000/- 90047
3rd Prize Rs.3500/-
14293 28240 32966 45315 56722
87532 89507 91382 94699 96378
4th Prize Rs.200/-
0375 1348 1581 3673 4190 4803 5562
7633 8919 9173
5th Prize Rs.100/-
0393 1895 5041 5075 5707 6422 6443
6662 9808 9859
6th Prize Rs.50/-
0031 1416 2998 4072 5332 6910 8889
0056 1483 3010 4113 5449 7034 8897
0082 1520 3024 4242 5522 7072 9332
0337 1586 3193 4446 5545 7305 9375
0370 1601 3247 4492 5602 7461 9451
0533 1888 3314 4505 5695 7529 9471
0580 1969 3494 4567 5815 7541 9502
0643 2111 3531 4756 6030 7561 9552
0795 2333 3648 4821 6044 7736 9835
1035 2336 3681 4831 6084 7834 9990
1037 2341 3858 4870 6407 7999
1065 2577 3903 4944 6673 8277
1149 2711 3926 4998 6685 8334
1179 2866 3987 5023 6718 8416
1380 2882 4004 5065 6846 8695

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:21/06/24

DAY - NALLANERAM SERIES Dr No:244
1st Prize Rs.50000/- 236556
2nd Prize Rs.7000/- 71487
3rd Prize Rs.3500/-
06680 18976 35766 56884 59694
65335 66830 68981 69332 87558
4th Prize Rs.200/-
0075 2304 2379 2988 4332 4693 4903
6481 7631 9558
5th Prize Rs.100/-
0360 0891 1930 3071 4788 4794 5588
7848 8403 8607
6th Prize Rs.50/-
0150 1620 3356 4674 6307 8176 9227
0224 1634 3368 4764 6367 8247 9324
0265 1963 3439 4791 6454 8287 9335
0801 1978 3838 5035 6736 8423 9373
0956 1982 3853 5099 6946 8431 9395
0996 1992 3869 5193 7230 8490 9405
1068 2021 3931 5239 7273 8542 9476
1216 2182 3984 5312 7433 8557 9680
1296 2233 4028 5493 7574 8646 9769
1350 2467 4036 5725 7667 8700 9920
1359 2486 4046 5759 7733 8870
1443 2531 4316 5852 7925 8897
1465 2780 4411 5865 7942 9153
1600 3130 4579 6051 8132 9186
1615 3249 4648 6145 8134 9222

DAY - MANI SERIES Dr No:103
1st Prize Rs.50000/- 952334
2nd Prize Rs.7000/- 75766
3rd Prize Rs.3500/-
06619 16067 18864 28583 32621
42923 46840 67245 72029 85628
4th Prize Rs.200/-
1580 2785 4001 5126 8102 8735 8775
9417 9574 9798
5th Prize Rs.100/-
0396 0434 1763 2070 2393 2670 3816
4842 4979 5634
6th Prize Rs.50/-
0039 1329 2332 3387 5419 7085 8654
0117 1392 2586 3580 5466 7114 8670
0187 1414 2608 3615 5532 7227 8760
0271 1423 2665 3692 5624 7437 8911
0279 1445 2730 3901 5668 7491 9041
0327 1489 2741 3907 5748 7516 9047
0367 1503 2822 4059 5790 7533 9122
0543 1559 2823 4390 5934 7702 9166
0783 1633 2875 4613 6005 8347 9287
1021 1690 3068 4621 6125 8424 9978
1181 1790 3075 4711 6470 8431
1230 1834 3200 4801 6560 8483
1239 2113 3231 5002 6661 8506
1295 2266 3283 5038 6810 8596
1300 2268 3337 5392 6845 8649

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:21/06/24

DAY - KUMARAN SERIES Dr No:244
1st Prize Rs.50000/- 625406
2nd Prize Rs.7000/- 63734
3rd Prize Rs.3500/-
13132 30000 45195 65568 68811
70256 92154 94826 94989 97351
4th Prize Rs.200/-
0210 0889 2751 2989 5904 6862 8370
8605 8623 9062
5th Prize Rs.100/-
0192 1306 3568 3656 4598 4745 7646
9498 9812 9859
6th Prize Rs.50/-
0032 1223 2687 4399 5044 6374 8551
0040 1300 2810 4474 5069 6519 8640
0128 1422 2837 4485 5145 6697 8746
0191 1448 2897 4506 5163 6726 8879
0314 1566 2922 4548 5253 6969 9272
0640 1755 2972 4556 5286 6988 9377
0765 1818 3197 4583 5301 7128 9383
0847 1890 3310 4702 5643 7245 9634
0861 1941 3494 4718 5660 7341 9647
1044 2061 3524 4758 5747 7450 9958
1054 2140 3717 4825 5861 7795
1062 2291 3914 4914 5974 7825
1099 2503 4223 4951 6115 8211
1125 2526 4330 5014 6190 8402
1167 2568 4356 5035 6301 8423

DAY - VISHNU SERIES Dr No:244
1st Prize Rs.50000/- 738703
2nd Prize Rs.7000/- 85608
3rd Prize Rs.3500/-
17038 34255 35784 38983 42020
43572 50643 65216 83426 96595
4th Prize Rs.200/-
1488 1837 2927 2979 5581 6014 6515
6757 8392 9588
5th Prize Rs.100/-
1267 1324 2619 3197 4359 4429 7381
7763 8122 9979
6th Prize Rs.50/-
0075 1453 2905 4134 6076 8018 9507
0216 1454 2934 4220 6112 8079 9529
0272 1466 3173 4290 6176 8110 9603
0303 1482 3201 4786 6187 8113 9629
0360 1592 3327 4972 6256 8179 9709
0420 1710 3370 5011 6617 8224 9748
0422 2046 3396 5160 6741 8371 9761
0573 2071 3504 5252 6772 8385 9816
0619 2178 3517 5392 7277 8551 9864
0817 2470 3556 5690 7362 8724 9959
0852 2616 3700 5693 7378 8810
1016 2629 3704 5775 7597 8855
1079 2661 3835 5825 7669 9005
1118 2687 4052 5965 7829 9014
1323 2851 4080 5999 7952 9351

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:21/06/24

SWARNALAXMI SERIES Dr No:244
1st Prize Rs.50000/- 386632
2nd Prize Rs.7000/- 97690
3rd Prize Rs.3500/-
18320 29369 31200 31487 42300
42798 53381 53923 64898 75678
4th Prize Rs.200/-
2273 2679 3372 4743 5688 5939 6486
7209 8215 9266
5th Prize Rs.100/-
1500 1856 1916 1943 4930 5336 6901
7386 8624 9190
6th Prize Rs.50/-
0114 1491 2224 4001 6076 7718 9416
0128 1521 2328 4016 6114 7803 9428
0230 1594 2356 4276 6151 7874 9487
0235 1605 2528 4385 6200 7876 9538
0372 1624 2671 4450 6548 7913 9556
0397 1696 2683 4487 6556 8079 9643
0579 1824 2800 4521 6660 8115 9649
0661 1862 2857 4646 6801 8198 9789
0686 1864 3017 4814 6856 8362 9873
0697 1899 3038 4949 6937 8415 9895
1080 1908 3212 5026 7174 8578
1164 2043 3449 5249 7288 8835
1206 2075 3872 5393 7301 9067
1394 2113 3882 5515 7472 9243
1484 2207 3968 5667 7557 9396

DAY - LION SERIES Dr No:103
1st Prize Rs.50000/- 241421
2nd Prize Rs.7000/- 28266
3rd Prize Rs.3500/-
17742 28821 39496 41283 41990
52558 63347 74872 85370 96582
4th Prize Rs.200/-
0323 0452 1690 3022 3100 3229 6768
6942 7650 7986
5th Prize Rs.100/-
0807 1504 1542 2305 4446 5617 5661
7040 7856 9169
6th Prize Rs.50/-
0094 1313 2605 4790 5980 7617 9398
0116 1327 2740 4803 6014 8115 9585
0270 1459 2763 4868 6333 8361 9607
0320 1531 2796 4957 6527 8644 9648
0337 1532 2815 5318 6541 8753 9773
0354 1637 2896 5345 6564 8770 9789
0414 1953 2963 5362 6601 8800 9791
0425 2072 3228 5397 6658 8855 9793
0434 2111 3336 5477 6951 9042 9828
0457 2144 3910 5493 7003 9111 9895
0465 2194 4069 5649 7212 9312
0597 2203 4104 5753 7215 9337
0923 2285 4441 5872 7300 9348
1127 2429 4442 5906 7406 9370
1221 2487 4757 5957 7494 9392

ఢిల్లీ లిక్కర్ స్కాం..

## కవిత రిమాండు పొడిగింపు

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి తీహార్ జైల్లో వున్న బిఆర్ఎస్ ఎంఎల్సీ కవిత జుడిషియల్ రిమాండును సిబిఐ ప్రత్యేక కోర్టు (రౌస్ అవెన్యూ కోర్టు) మరోసారి పొడిగించింది. కవిత రిమాండు గడువు ముగియడంతో శుక్రవారం నాడు వర్చువల్ ద్వారా సిబిఐ అధికారులు కోర్టులో హాజరు పరిచారు. అనంతరం ఈ కేసును విచారించిన సిబిఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి కావేరి బవేజ కవిత రిమాండును జూలై నెల ఏడవ తేదీ వరకు పొడిగించారు. గత మార్చి నెల 15వ తేదీన కవితను ఈడీ అధికారులు హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో అరెస్టు చేయడం తెలిసిందే. అదే రోజు విమానంలో ఢిల్లీకి తరలించి మరుసటి రోజు కోర్టులో హాజరు పరిచి జైలుకు తరలించడం విదితమే. దీని తరువాత సిబిఐ కూడీ కవితను అరెస్టు చేసింది.

## కరెంటు షాక్‌తో ఇంటర్ విద్యార్థి మృతి

**హైదరాబాద్ (హాయత్‌నగర్), జూన్ 21, ప్రభాత వార్త:** కరెంటుషాక్‌తో ఇంటర్మీడియెట్ విద్యార్థి మృతి చెందిన సం ఘటన హయత్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు.. తెనాలికి చెందిన విజయ్ కుమార్ కుటుంబంతో కలిసి సికిందరాబాద్ వెస్ట్ మారేడుపల్లిలో నివాసముంటున్నాడు. అతని కుమారుడు గిరీష్ కుమార్(16)ను ఇటీవలే కోహెడలోని నారాయణ కళాశాలలో ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరంలో చేర్పించారు. హాస్టల్ ఉండడం ఇష్టంలేని గిరీష్‌కుమార్ గురువారం అర్ధరాత్రి ఒంటిగంట తరువాత కళాశాల నుంచి పారిపోయే క్రమంలో కళాశాల గోడ దూకేందుకు యత్నించాడు. ఈ క్రమంలో పక్కనున్న ట్రాన్స్‌ఫార్మర్ కరెంటు తీగలుతగిలి కరెంట్ షాక్‌కు గురై సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. నారాయణ కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే గిరీష్‌కుమార్ మృతి చెందాడని విద్యార్థి సంఘాల ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థి గోడదూకి పారిపోయేందుకు యత్నిస్తే సెక్యూరిటీ సిబ్బంది ఏం చేస్తున్నారని వారు ప్రశ్నించారు. కళాశాల వద్ద అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు.


గిరీష్‌కుమార్ (ఫైల్)


నిజాం కళాశాల గ్రౌండ్‌లో ఆసనాలు చేస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

## యోగాతో సుఖవంతమైన జీవితం

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 21, ప్రభాతవార్త:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం నిజాం కళాశాల గ్రౌండ్‌లో యోగా కార్యక్రమం పెద్ద ఎత్తున జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డితోపాటు ఆనేకమంది బిజెపి నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు, ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అనేక ఆసనాలు చేశారు. అనంతరం జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు యోగా అభ్యసించడం వల్ల ఎక్కువ కాలం జీవితాన్ని సుఖవంతంగా కొనసాగించవచ్చునని సూచించారు. దశాబ్ద కాలంగా యోగాపై ప్రధాని నరేంద్రమోదీ దృష్టి కేంద్రీకరించడంతో దేశ ప్రజలలో యోగాపై పూర్తిగా అవగాహన వస్తున్నదని, యోగా చేస్తున్నారని చెప్పారు.

# ప్రతి ఇంటా అమ్మ చేతి వంట


శుక్రవారం సచివాలయంలో మహిళాశక్తి క్యాంటిన్లను ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారితో కలిసి ప్రారంభిస్తున్న మంత్రి సీతక్క

## మహిళాశక్తి క్యాంటిన్లకు పూజలు.. సచివాలయంలో క్యాంటిన్లను ప్రారంభించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మహిళా సంఘసభ్యులందరిని కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో మా ప్రభుత్వం ఉందని ఆ దిశలో గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలు పెంచుతున్నామని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళాశిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి మంత్రి సీతక్క శనివారం సచివాలయంలో మహిళాశక్తి క్యాంటిన్లను ప్రత్యేకపూజలు చేసి ప్రారంభించారు. మహిళా సంఘాలకు 17 రకాల వ్యాపారాలు చేసేందుకు అవకాశాలు కల్పించామని సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నారు. సర్వపిండిని తొలి వినియోగదారుడిగా సీతక్క కొనుగోలు చేసి వాట రుచిచూసి మంచిగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. సచివాలయానికి వచ్చే సందర్శకులకు తెలిసేలా మంత్రుల పేషివద్ద మహిళాశక్తి క్యాంటిన్ల సైన్‌బోర్డులుకూడా ఏర్పాటు చేయాలని సూచించారు. కార్పొరేట్ క్యాంటిన్లను తలపిస్తున్న మహిళా శక్తి క్యాంటిన్లు సచివాలయంలో ఏర్పాటు చేసిన తీసిపోని విధంగా ఉన్నాయని ఆమెతెలిపారు. మహిళా సంఘాల సభ్యులు తమకు సచివాలయంలో క్యాంటిన్ ఏర్పాటు చేసేందుకు అవకాశం ఇచ్చినందుకు మంత్రి సీతక్క ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మహిళా సంఘాలు పారిశ్రామిక వేత్తలుగాఎదిగి వేల మందికి ఉపాధి కల్పించాలని కోరారు. పేదరిక నిర్మూలన జరగాలంటే మహిళలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధిచెందాలని ఆమె కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనకు అనుగుణంగా సోలార్ ఉత్పత్తి ఈవెంట్ మేనేజ్‌మెంట్ డెకరేషన్ ఫోటోగ్రఫీ, మీసేవ కేంద్రా లు వంటి వ్యాపారాలలో వడ్డీలేని రుణాలు పెట్టుబడి పెట్టాలని కోరారు. పిండి వంటలు అంతర్జా తీయ స్థాయిలో సరఫరాచేసే స్థాయికి మహిళలు ఎదు గాలని కోరారు. సెక్రటేరి యట్‌లో మొదట అడుగు మహిళా క్యాంటిన్లతో పడిందని రాబోయేరోజుల్లో 20 ఆసుపత్రులలో మహిళాశక్తి క్యాంటిన్లు ప్రారంభిస్తామని తెలిపారు.


భారత ప్రభుత్వం
**కమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ**
**టెలికమ్యూనికేషన్స్ విభాగం**
**సంచార్ భవన్, 20 అశోకా రోడ్, న్యూఢిల్లీ**
వీరికి,
ప్రకటన
**శ్రీ M. శ్రీనివాసరావు (స్టాఫ్ నం.20702)**
ఇందుమూలముగా పైన పేర్కొనబడిన అధికారికి తెలియజేయునది ఏమనగా ఇండియన్ టెలికమ్యూనికేషన్ సర్వీసెస్, గ్రూప్ 'A' అధికారి, 05 సంవత్సరాల కంటే ఎక్కువ కాలం నుండి ఎటువంటి సూచన/అనుమతి లేకుండా డ్యూటీ నుండి గైర్హాజరు అవుతున్నారు. పైన పేర్కొన్న అధికారి విధుల నుండి తప్పించుకు గైర్హాజరు అవుతున్నారు మరియు వారి దగ్గర నుండి ఎటువంటి రకమైన సెలవు యొక్క సమాచారం అందలేదు. వారు తన విధుల నిర్వహణలో వైఫల్యం చెందారు మరియు పూర్తిగా నిజాయితీగా వ్యవహరించడంలో డ్యూటీపై అంకిత శ్రద్ధాసక్తిలో వైఫల్యం చెందారు మరియు ఒక ప్రభుత్వ ఉద్యోగి వ్యవహరించకూడని విధంగా ప్రవర్తించారు. ఈ విధంగా అనధికారికంగా డ్యూటీ నుండి గైర్హాజరు అయినందున ఈ ప్రకటన ప్రచురితమైన తేదీ నుండి 15 రోజులలోపుగా పైన పేర్కొనబడిన అధికారికి తన ప్రాతినిధ్యం ఇవ్వడానికి ఒక అవకాశం ఇస్తున్నట్లుగా ఇందుమూలముగా ప్రకటించడమైనది.
సం/- బిజేందర్ సింగ్,
అండర్ సెక్రటరీ టు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, టెలికమ్యూనికేషన్స్ విభాగం
రూమ్ నం.419, సంచార్ భవన్, 20 అశోకా రోడ్, న్యూఢిల్లీ-110001
CBC 06201/11/0002/2425 టెలి: 011-23036282



తెలంగాణ ప్రభుత్వం
**పురపాలక సంఘ కార్యాలయము మెదక్**
**కొటేషన్ నోటీస్**
కొ.నెం.E1/MCM/Quotations/Summer Action Plan/15th FC Tied/24 తేది: 21.06.2024
పురపాలక సంఘ కార్యాలయము మెదక్ నుండి ఈ దిగువ చూపిన వివిధ పనులకు కొటేషన్‌లు కోరనైనది. 1. 2023-24 BE ఏర్పాటు క్రింద కొత్త Eicher 380 ఆఫ్ 40 HP ట్రాక్టర్ ఇంజిన్, అన్ని అనుబంధ పరికరాలు మరియు పన్నులు మరియు రిజిస్ట్రేషన్ ఛార్జీలతో సహా సరఫరా మరియు అందవేత. 2. MEPMA నిధుల క్రింద పిల్లికొట్యాల వద్ద పట్టణ గృహవసతి లేని షెల్టర్‌ల కొరకు ఫర్నీచర్ సరఫరా మరియు అందవేత. 3. 5500 లీటర్ల సామర్థ్యంతో ట్రాలీతో సహా వాటర్ ట్యాంకర్ అన్ని అనుబంధ పరికరాలు, పన్నులు, 18% GST కలిపి రిజిస్ట్రేషన్ ఛార్జీలతో సరఫరా మరియు అందవేత. 4. నీటి సరఫరా నిర్వహణ, లీకేజీలు అరికట్టడానికి విడి సామగ్రి నీటి సరఫరాకు S/d. 5. హరితహారం కొరకు కొత్త డ్రిల్ బిట్స్ యొక్క కొనుగోలు & కప్లింగ్, పోస్ట్ హోల్ డిగ్గింగ్ యోక్ యొక్క మరమ్మతు. 6. పారిశుధ్య వాహనాలకు మరమ్మతులు, స్పేర్ పార్ట్‌లు సరఫరా/అందవేత. 7. అన్ని రకాల మోటార్‌లకు రివైండింగ్ మరియు మరమ్మతులు. 8. మెదక్ పట్టణంలో నీటి సరఫరా నిర్వహణకు బ్లీచింగ్ పౌడర్ సరఫరా/అందవేత. 9. మెదక్ పట్టణంలో పారిశుధ్య నిర్వహణకు సున్నం పౌడర్ సరఫరా/అందవేత. పైన చూపిన పనికి తేది: 29.06.2024 రోజు సాయంత్రము 5.00 గం.ల వరకు కొటేషన్‌లు స్వీకరించబడును. గమనిక : పూర్తి వివరముల కొరకు మున్సిపల్ కమిషనర్ మరియు ఇంజనీర్‌గారిని సంప్రదించగలరు. ఫోన్ నెం: 9154293322, 9154293336.
సం/-. కమిషనర్, పురపాలక సంఘం మెదక్.
DIPR.No.994-PP/CL/Advt/1/2024-25 తేది: 21.06.2024


# నీట్ రద్దు చేయకపోతే 24న పార్లమెంట్ ఘెరావ్

### విద్యార్థులకు కేంద్రప్రభుత్వం మోడీ క్షమాపణలు చెప్పాలి

### సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి నిందితులను శిక్షించాలి

### కాంగ్రెస్ ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో భారీఎత్తున నిరసన ర్యాలీ



**హైదరాబాద్, జూన్ 21,ప్రభాతవార్త :** నీట్ పరీక్ష రద్దు చేయకపోతే 24న పార్లమెంట్ వద్ద ఘెరావ్ చేస్తామని ఇరువై నాలుగు లక్షల మంది విద్యార్థులతో నీట్ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ హెచ్చరించారు. శుక్రవారం గాంధీభవన్ నుంచి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీర్యాలీని చేపట్టారు. నీట్ పరీక్ష నిర్వహించిన నేషనల్ టెస్టింగ్ ఏజన్సీపై కఠినచర్యలుతీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ టి.జగ్గారెడ్డి, భువనగరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్, ఎమ్మెల్యే దానం నాగేందర్, అంజన్‌కుమార్ యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి తదితరులుపాల్గొన్నారు. మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ జూన్ 14 విడుదల కావాల్సిన నీట్ రిజల్ట్ ఎందుకు పదిరోజుల ముందు విడుదల చేశారో మనం అర్థం చేసుకోవాలని అన్నారు. నీట్ విషయంలో కేంద్రం ఎన్‌టిఎ విఫలమైనాయని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు వచ్చేరోజు ఈ ఫలితాలు ప్రకటిస్తే ఈ అక్రమాలను ఎవరు గుర్తించరని ఒక కుట్రపూరితంగా రిజల్ట్ విడుదలచేశారని ఆయన దుయ్యబట్టారు. ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ బిజెపి పాలిత రాష్ట్రాలలోనే నీట్ లీకేజి జరిగినట్లు స్పష్టంగా తెలుస్తున్నదని బీహార్, గుజరాత్, హర్యానాలో లీకేజి చేశారని తెలిపారు. పరీక్ష 30నిమిషాలు లేట్ అయిందని గ్రేస్‌మార్కులు కూడా 60,70 చొప్పున కలిపినారని ఆయన ఆవేదన చెందారు. నీట్ పేపర్ 40లక్షలకు విక్రయించారని ఆయన ఆరోపించారు రాహుల్ గాంధీని కలిసి తెలంగాణ పిల్లలు బాధను వ్యక్తం చేశారని ఆయన తెలిపారు. నీట్ పరీక్ష రద్దుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్‌టిఏకు భవిష్యత్‌లో ఏ పరీక్ష నిర్వహణ బాధ్యత ఇవ్వకూడదని వెంకట్ అన్నారు. నీట్ పరీక్ష మళ్లీ నిర్వహించాలని కోరా రు. ఒకే పరీక్షా కేంద్రంలో ఎనిమిది ర్యాంకులు ఎలా వస్తాయని ఆయన కాంగ్రెస్ అధి కార ప్రతి నిధి లింగం ప్రశ్నించారు. హరీష్‌రావు విజ్ఞత లేకుండా మాట్లాడుతున్నారని కాంగ్రెస్ నేత రియా జ్ రవళీరెడ్డి దయాకర్, సత్యం మండిపడ్డారు.


**ఈ వ్యక్తి కనపడటం లేదు**



శ్రీ అంకుష్ కుమార్, స్టెనోగ్రాఫర్ గ్రేడ్-II సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్, ఫరీదాబాద్ తండ్రి లేట్ శ్రీ సత్యపాల్ సింగ్ నివాసం: ఇ.నం.09, న్యూ సాకేత్ కాలనీ, రాజ్‌గర్ రోడ్, హిసార్, హర్యానా-125001, సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్, భూజల్ భవన్, ఫరీదాబాద్‌లో పని చేస్తున్న శ్రీ అంకుష్ కుమార్ 27.02.2021 నుండి కనబడటం లేదు మరియు అతని కుటుంబం గురించి ఎటువంటి సమాచారం లేదు.
అతని ఉనికి, ఎక్కడ ఉన్నదీ ఎవరికైనా తెలిసినట్లయితే దయచేసి ఈ క్రింది చిరునామాకు సమాచారం ఇవ్వవలసినదిగా కోరుతున్నాము.
డైరెక్టర్ అడ్మినిస్ట్రేషన్
సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్
భూజల్ భవన్, NH-IV
ఫరీదాబాద్ (హర్యానా) 121001
ఫోన్ నం: 0129-2477420, 2477223
CBC 45103/12/0001/2425


# రూ. 300 కోట్ల మైనింగ్ అక్రమాలకు పాల్పడిన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

### సోదాల అనంతరం ఇడి వెల్లడి

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** పటాన్‌చెరు ఎంఎల్ఏ గూడెం మహిపాల్ రెడ్డి (బిఆర్ఎస్) అతని సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి ఇళ్లతో పాటు వారి బంధువుల ఇళ్లపై రెండు రోజుల పాటు నిర్వహించిన సోదాలపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు శుక్రవారం నాడు అధికారిక ప్రకటన విడుదల చేశారు. పటాన్‌చెరు ఎంఎల్ఏ మహిపాల్ రెడ్డితో పాటు అతని సోదరుడు మధుసూదన్ రెడ్డి మైనింగ్ పేరిట అనేక అక్రమాలకు పాల్పడినట్లు ఆధారాలు వుండడం వల్లే దాడులు నిర్వహించినట్లు ఆ ప్రకటనలో అధికారులు తెలిపారు. గురువారం ఉదయం పటాన్‌చెరు పరిధిలో నివసించే ఎంఎల్ఏ మహిపాల్ రెడ్డి ఆయన సోదరుడు మధుసూదన్ రెడ్డి సమీప గ్రామాల్లో వుండే వారి బంధువుల ఇళ్లలో ఈడీ అధికారులు సోదాలు చేబట్టడం తెలిసిందే. ఈ సోదాలు రాత్రి పొద్దుపోయే వరకు కొనసాగడం విదితమే. 40 మందికి పైగా అధికారులు పలు బృందాలుగా విడిపోయి ఈ సోదాలు నిర్వహించగా ఈ సందర్భంగా పెద్ద ఎత్తున పత్రాలతో పాటు కొంత నగదును, వస్తువులను జప్తు చేశారు. మహిపాల్ రెడ్డి సోదరుడు మధుసూదన్ రెడ్డి ఇటీవలే అక్రమ మైనింగ్ కేసులో అరెస్టయి 21 రోజుల పాటు జైల్లో వుండి బెయిలు పై విడుదలయ్యారు. ఈ ఘటన జరిగిన వారం రోజులలోపే ఈడీ అధికారులు సోదాలు జరపడం మరింత సంచలనం రేపింది. కాగా ఈ సోదాలపై ఈడీ అధికారులు ఒక ప్రకటన విడుదల చేస్తూ మనీలాండరింగ్, హవాలా నేపథ్యంలో సోదాలు జరిగాయని తెలిపారు. సంతోష్ శ్యాండ్, సంతోష్ గ్రానైట్ కంపెనీల ద్వారా మహిపాల్ రెడ్డి అతని సోదరుడు మదుసూదన్ రెడ్డి అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఈడీ అధికారులు వెల్లడించారు. మహిపాల్ రెడ్డి, మదుసూదన్ రెడ్డి లు 300 కోట్ల రూపాయల అక్రమ మైనింగ్‌కు పాల్పడ్డారని వారు తెలిపారు. దీనివల్ల ప్రభుత్వానికి 39 కోట్ల రూపాయల నష్టం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా 19 లక్షల రూపాయల నగదును జప్తు చేశామని వారు తెలిపారు. బినామీ లావాదేవీలు జరిగినట్లు తేలిందని, పలు బ్యాంకు ఖాతాలను ఇంకా తెరవాల్సి వుందని, దీనిపై విచారణ జరుగు తోందని వారు పేర్కొన్నారు.

## అన్నారంలో సెంట్రల్ వాటర్ పవర్ రీసెర్చ్ స్టేషన్ నిపుణుల పరిశోధనలు


**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త :** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలో రెండో అత్యంత కీలకమైన అన్నారం బ్యారేజికి బుంగలు పడి ప్రాజెక్టు అస్థిత్వంపై అనిశ్చితి నెలకొన్న తరుణంలో శుక్రవారం పణేకు చెందిన సెంట్రల్ పవర్ రిసెర్చ్ స్టేషన్ శాస్త్రవేత్తలు ఇతర నిపుణులు ఆరుగురు ధనుంజయనాయుడు నేతృత్వంలో అక్కడ భూభౌతిక స్థితి, ప్రాజెక్టు వద్ద నీటి త్వరణం గణన చేసే పరిశోధనలు మొదలు పెట్టారు. బ్యారేజిలోని 34,35 పియర్ ప్రవాహం దిగువవైపు పరీక్షలు చేయడం మొదలు పెట్టగా ఈ మొత్తం కార్యక్రమాన్ని రాష్ట్ర ఆనకట్టల భద్రత సంస్థ ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారు.

సిడబ్ల్యుపిఆర్ఎస్ బృందం పది రోజులపాటు పరిశోధనలు జరిపి అన్నారం భవిష్యత్‌పై కీలక సమాచారం అందించే అవకాశం ఉంది. నేషనల్ డ్యామ్‌స్టేఫీ అథారిటి నిపుణుల కమిటీ సూచించినట్లుగా గ్రౌండ్ పెనెట్రింగ్ రాడార్స్ జిపిఆర్ సాంకేతిక ఇతర పద్ధతులను పాటిస్తూ పరీక్షలు చేస్తున్నారు. కటాఫ్‌వాల్స్‌కి కటాఫ్ ర్యాఫ్ట్ పునాదుల్లో పగుళ్ల పూడివేయడానికి బుంగలు ఏర్పడిన ప్రాంతంతో ఎందుకు అలా ఏర్పడి నాయో గమనించి వాటిని పూడ్చడనికి అవసరమైన పద్ధతులు వీరు సూచించే అవకాశం ఉంది. బ్యారేజి గేట్లు మూసి వేశాక నీటి ఉధృతి పీడనం పెరిగి లీకేజిలు పునరావృతం కావడాన్ని ధనుంజయ్ బృందం అత్యంత ప్రాధన్యతతో అధ్యయనం చేసిందని ఆయన అన్నారు. బ్యారేజి 28,38 గేట్లముందు నీళ్ళు లీక్ ఉన్నాయి వాటిని తాత్కాలికంగా ఇసుక బస్తాలు, బౌల్డర్ రింగ్ బండలను నిర్మించారు. బ్యారేజి గేట్లు ముందు భాగం కాంక్రీట్ బ్లాక్‌లకు దిగువన నిర్మించిన ఇన్‌వర్టెడ్ ఫిల్టర్ సైతం కొట్టుకుఒకి పోయిన ప్రాంతాన్ని కూడా ధనుంజయ్ బృందం పరిశీలించనున్నది.

# బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వేధింపులు

### మాజీమంత్రి హరీశ్‌రావు

**పటాన్‌చెరు, జూన్ 21, ప్రభాతవార్త :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలైన బీజేపి, కాంగ్రెస్‌లు బీఆర్ఎస్ నాయకులను బెదిరించి లొంగదిసుకునే ప్రయత్నం చేస్తున్నాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరిష్‌రావు శుక్రవారం ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే సోదరుడు గూడెం మదుసుధన్‌రెడ్డిలను కలిశారు. గురువారం వారి ఇళ్లలో ఇడి సోదాలు చేసిన విషయం తెలిసిందే. ఈడీ అధికా రుల తనిఖీల వివరాలను గూడెం బ్రదర్స్‌ను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఎమ్మెల్యే కుటింబీకులను కలిసి ధైర్యాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ అధికారంలో ఉన్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిపక్ష ఎమ్మెల్యేలను ఇడి, ఐటి దాడులతో వేదిస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఇంట్లో ఎలాంటి అవినీతి ఆస్తులు దొరకలేదని, బీహర్, గుజరాత్‌లలో నీట్ ప్రశ్నాపత్రాలను అమ్ముకున్నారని తెలిపారు. ప్రశ్నాపత్రాలు లీకవుతున్నా అక్కడ ఈడీ అధికారులు ఎందుకు దాడులు చేయటం లేదని ప్రశ్నించారు. మన రాష్ట్రంలో లక్షలాది కుటుంబాలు నీట్ పరీక్ష రాశారని, వారి భవిష్యత్తు అయోమయంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఒత్తిడికి గురి చేస్తుందని విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇండ్ల చుట్టూ తిరుగుతూ అధికార పార్టీ బెదిరింపు ధోరణికి పాల్పడుతున్నా రని అన్నారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి చాలా ధైర్యంగా ఉన్నరని, వారు ఏలాంటి తప్పులు చేయలేదని తెలిపారు. ఈడీకి ఎలాంటి అక్రమ ఆస్తులు దొరకలేదని అన్నారు. ఇంట్లో చిన్నపిల్లలు ఎడుస్తున్నా, కర్కశంగా ఎమ్మెల్యే ఇంట్లో ఈడీ దాడులు చేయడం దారుణమన్నారు. మాకు న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉందని, ధర్మం, గెలుస్తుందని ఆయన అన్నారు. మాజీ మంత్రితో పాటు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మాణిక్‌రావు, కొత్త ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సి భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, ఎర్రోళ్ల శ్రీనివాస్, వంటేరు ప్రతాప్‌రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆదర్శ్‌రెడ్డి, బూరుగడ్డ నగేష్, కురుమ స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు


భారత ప్రభుత్వం
**సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ**
వికలాంగత్వంతో ఉన్న వ్యక్తులు (దివ్యాంగజనులు) యొక్క సాధికారత యొక్క విభాగం
పండిత్ దీన్‌దయాళ్ అంత్యోదయ భవన్, సిజిఒ కాంప్లెక్స్, లోధి రోడ్, న్యూఢిల్లీ
**2024 సంవత్సరానికి వికలాంగత్వంతో ఉన్న వ్యక్తుల సాధికారత కొరకు జాతీయ అవార్డులకు 'ఆన్‌లైన్' ద్వారా దరఖాస్తులకు ఆహ్వానం**
2024 సంవత్సరానికి వికలాంగత్వంతో ఉన్న వ్యక్తుల సాధికారత కొరకు జాతీయ అవార్డులకు దరఖాస్తులు/నామినేషన్‌లు కోరబడుతున్నవి. గృహ వ్యవహారాల మంత్రిత్వ శాఖచే రూపొందబడిన సురక్షిత కేంద్రీకృత పోర్టల్ పాస్‌వర్డ్‌పై ఆన్‌లైన్ పద్ధతి ద్వారా మాత్రమే దరఖాస్తులు స్వీకరించబడతాయి. (www.awards.gov.in) **15 జూన్, 2024 నుండి అది తెరువబడుతుంది. దరఖాస్తులు/నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ 31 జూలై, 2024).**
పై పోర్టల్‌పై అందుబాటులో ఉన్న ఫార్మాట్‌లో నిర్దేశించబడిన అన్ని సంబంధిత వివరాలు నామినేషన్‌లో కలిగి ఉండవలెను. వాటిలో గుర్తింపు పొందిన, స్ఫూర్తిదాయకమైన విజయాలను స్పష్టంగా వివరణాత్మకంగా కూడా కలిగి ఉండవలెను.
డిపార్ట్ వెబ్‌సైట్ (www.depwd.gov.in) మరియు అవార్డ్ పోర్టల్ (www.awards.gov.in) పైన కూడా వికలత్వంతో ఉన్న వ్యక్తుల సాధికారత కొరకు జాతీయ అవార్డుల హేతుబద్ధమైన సరళమైన రీతిలో మార్గదర్శకాలు, అర్హతా ప్రమాణాలు మరియు ఇతర వివరాలు అందుబాటులో ఉన్నాయి.
**భౌతిక రూపంలో ఉన్న నామినేషన్‌లు/దరఖాస్తులు ఈ అవార్డులకు అంగీకరించబడవు**
జాతీయ అవార్డ్‌లు మరియు అవార్డ్ యొక్క ఒక్కొక్క కేటగిరీకి అర్హత ఈ క్రింది విధంగా:

1. వ్యక్తిగత ఉత్కృష్టతకు జాతీయ అవార్డ్‌లు

| క్ర.సం. | అవార్డ్ కేటగిరీ మరియు అర్హత | అవార్డ్‌ల సంఖ్య |
|---|---|---|
| 1 | **i) సర్వశ్రేష్ట దివ్యాంగజన్:** (ఏ రంగం లేదా కార్యకలాపానికి చెందినదైనా: విద్య/ఆరోగ్యం/ఉద్యోగం/కళ & సంస్కృతి/క్రీడలు/సృజనాత్మకత/వికలతలతో ఉన్న వ్యక్తుల సాధికారత/సామాజిక సేవ వగైరా. **ఒక రోల్ మోడల్:** RPwD చట్టం క్రింద నిర్దేశిత వికలాంగతలు 21 రకాలలో ఏదైనా ఉన్న వికలాంగతలతో అందరి వ్యక్తులకు ఓపెన్. | 06 (03 పురుషులకు మరియు 03 మహిళలకు) అవార్డ్ యొక్క నగదు రూపేణా రూ.2.00 లక్షలు ఒక్కొక్కటి |
| 2 | **ii) శ్రేష్ట దివ్యాంగజన్:** ఎ) లోకొమోటార్ వికలాంగత (లోకొమోటార్, కండరాలు, డిస్ట్రోఫీ, మరుగుజ్జుతనం, యాసిడ్ దాడి బాధితులు, కుష్టు నయమైనవారు, సెరిబ్రల్ పాల్సీ) బి) దృష్టి లోపం (గుడ్డితనం, తక్కువ చూపు) సి) వినికిడి లోపం (చెవిటితనం, వినపడటం కష్టం, మాట్లాడటం & భాషా వికలత) డి) తెలివితేటలు అశక్తత (మానసికంగా ఎదుగుదల లేమి, మానసిక ప్రవర్తన, నిర్దిష్ట నేర్చుకొనే అశక్తత, ఆటిజం (స్పెక్ట్రమ్ అస్తవ్యస్తం) ఇ) (క్ర.సం. ఎ) నుండి డి) పై అశక్తతలు తప్ప ఏవైనా ప్రత్యేక లోపాలు (ఎదుగుదల అవకతవకలు, రక్త బలహీనతల కారణంగా కలిగే లోపాలు, హెమోఫిలియా, తలస్సీమియా, సికిల్ సెల్ రోగం, క్రానిక్ నరాల రోగాలు, మల్టిపుల్ స్కెలిరోసిస్, పార్కింగ్‌సన్ రోగం, మల్టీపుల్ వికలాంగతలు) ఈ సబ్ కేటగిరీలలో ఒకటి లేదా ఎక్కువగా వ్యక్తి(లు) అర్హత గల వారు లేనట్లయితే ఆ అవార్డులు ఇతర అదనపు సబ్ కేటగిరీలలోని వ్యక్తి(లు) ఇవ్వబడతాయి. ఉద్యోగం/స్వయం ఉపాధి/ఆరోగ్యం/క్రీడలు/కళ/సంస్కృతి/డ్రాయింగ్/పెయింటింగ్/సంగీతం వికలాంగత ఉన్న వ్యక్తుల సాధికారత సృజనాత్మక పని యొక్క ఏ ఇతర రకమైనా వగైరా) | 10 (ఎ) నుంచి (ఇ) ఐదు కేటగిరీలలో ఒక్కొక్క దానిలో 1 పురుషునికి 1 స్త్రీకి నగదు రూపేణా అవార్డ్: రూ.1.00 లక్ష |
| | **iii) శ్రేష్ట దివ్యాంగ బాల/బాలిక:** (RPwD చట్టం క్రింద నిర్దేశిత వికలాంగత యొక్క ఏ కేటగిరీలో అయినా) కళ & సంస్కృతి, డ్రాయింగ్, పెయింటింగ్, మ్యూజిక్ లేదా ఏ సృజనతో కూడిన పని అయినా వగైరా రంగాలలో (18 సంవత్సరాల వరకు వయస్సు ఉన్న వికలాంగత ఉన్న పిల్లలు) | 2 (1 బాలునికి మరియు 1 బాలికకు) నగదు రూపేణా అవార్డ్: రూ.1.00 లక్ష ఒక్కొక్కరికి |
| 3 | **దివ్యాంగజనులకు కార్యరత్ సర్వ శ్రేష్ట వ్యక్తి:** | 1 అవార్డ్ నగదు రూపేణా అవార్డ్: రూ.1.00 లక్ష |
| 4 | **దివ్యాంగత రంగంలో సర్వ శ్రేష్ట పునరావాస పేషేవర్** | 1 అవార్డ్ నగదు రూపేణా అవార్డ్: రూ.1.00 లక్ష |
| 5 | **దివ్యాంగత రంగంలో సర్వ శ్రేష్ట అనుసంధానం/నూతన ఆవిష్కరణ/ఉత్పాద వికాసం** | 1 అవార్డ్ నగదు రూపేణా అవార్డ్: రూ.1.00 లక్ష |

II) వికలాంగ బాధితులైన వ్యక్తుల సాధికారత అంకితమైన సంస్థలకు జాతీయ అవార్డ్‌లు

| క్ర.సం. | అవార్డ్ కేటగిరీ | అవార్డ్‌ల సంఖ్య (ఒక్కొక్క అవార్డీకి ఒక సర్టిఫికెట్ మరియు ఒక షీల్డ్) |
|---|---|---|
| 1 | **దివ్యాంగజన్ సశక్తికరణ్ హేతు సర్వశ్రేష్ట సంస్థాన్:** (ప్రైవేట్ సంస్థ, NGO) | 1 సమగ్ర పునరావాస సర్వీస్‌ల ఏర్పాటుకు అవార్డ్ మరియు సమ్మిళత విద్యకు 1 అవార్డ్ (సమ్మిళిత విద్యను పెంపొందింపచేసే లేదా సమకూర్చే సంస్థలకు) |
| 2 | **దివ్యాంగజనులకు సర్వశ్రేష్ట నియోక్త:** (ప్రభుత్వ సంస్థ/పబ్లిక్ సెక్టార్ సంస్థలు/స్వతంత్ర ప్రతిపత్తి సంస్థలు/ప్రైవేట్ సెక్టార్) | 1 అవార్డ్ |
| 3 | **దివ్యాంగజనులకు సర్వశ్రేష్ట ప్లేస్‌మెంట్ ఏజెన్సీ:** ప్రభుత్వం కాకుండా/రాష్ట్ర ప్రభుత్వం/స్థానిక సంస్థలు | 1 అవార్డ్ |
| 4 | **సుగమ్య భారత్ అభియాన్ యొక్క కార్యన్‌వాయన్/బాధాముక్త వాతావర యొక్క సృజనలో సర్వశ్రేష్ట రాజ్యం/యుటి/జిల్లా** | 1 అవార్డ్ |
| 5 | **సర్వశ్రేష్ట సుగమ్య యాతాయత్ యొక& సాధన సూచనా మరియు సంచార ప్రోద్యోగిక్ ప్రభుత్వ/ప్రైవేట్ సంస్థ** | 1 అవార్డ్ |
| 6 | **దివ్యాంగజనుల అధికార అధినియం/UDID మరియు దివ్యాంగ సశక్తికరణ్‌కి అన్యయోజనలకే కార్యన్‌వాయన్‌లో సర్వశ్రేష్ట యుటి/జిల్లా** | రాష్ట్రం/యుటికి 1 అవార్డ్ మరియు జిల్లాకు 1 అవార్డ్ |
| 7 | **అపనే రాజ్య/యుటిలో దివ్యాంగజనులకు అధికార్ అధినియం కొరకు కార్యన్వయన్‌లో సర్వశ్రేష్ట ప్రదర్శన్ కన్‌వాలే రాజ్య దివ్యాంగజన్ ఆయుక్త** | 1 అవార్డ్ |
| 8 | **పునరావవాస సేవల కొరకు పేషేవర్ తయార్ కరన్‌వాలీ సర్వశ్రేష్ట సంస్థాన్** | 1 అవార్డ్ |

CBC 38117/11/0002/2425

వార్త

మిత్రులు, శ్రేయోభిలాషులు చూసినట్లుగా మనల్ని మనం తరచుగా చూసుకోలేం.

-ఫ్రెడరిక్ లీ

# విద్యార్థుల జీవితాలతో ఆటలాడొద్దు

**అక్రమాలకు పాల్పడి విద్యార్థుల నిరుద్యోగల జీవితాలతో ఆటలాడుకొనే అధికారులను ఉద్యోగాల నుండి తొలగించడమే కాదు క్రిమినల్ కేసులు పెట్టి ప్రాసిక్యూట్ చేయాలి. లీకులకు పాల్పడితే జీవితకాలం జైళ్లలోనే మగ్గిపోవాల్సి వస్తుందనే భయం లీకు వీరులకు కలిగేలా చట్టాలను రూపొందించాలి. వారి ఫోటోలను పత్రికల్లో, టివీల్లో వాల్‌పోస్టర్ల ద్వారా ప్రజలకుతెలియజేయాలి. ప్రభుత్వం ఇంత కఠినంగా వ్యవహరించకపోతే డబ్బుతో ప్రశ్నాపత్రాలు సంపాదించి ర్యాంకులు, ఉద్యోగాలు దక్కించుకోవాలనే ఆశపడేవారికి, ప్రశ్నపత్రాలతో వ్యాపారం చేయాలనుకునేవారికి భయం ఉండదు.**

అయ్యవారు ఏం చేస్తున్నారంటే చేసిన తప్పులు దిద్దుకుంటున్నారని వెనుకటికి ఎవరో అన్నారట. అలా ఉంది పరీక్షల నిర్వహణలో పెద్దలు వ్యవహరిస్తున్న తీరు. లక్షలాది మంది విద్యార్థుల, నిరుద్యోగుల జీవితాలకు సంబంధించిన అత్యంత కీలకమైన పరీక్షల నిర్వహణలో ప్రభుత్వాలు ఘో రంగా విఫలమవుతున్నాయి. ఫలితంగా దేశంలో కోట్లాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పడుతున్న వేదన, టెన్షన్, ఇక్కట్లు అన్నీఇన్నీ కావు. కోట్లాది రూపాయల ప్రజా ధనం వెచ్చించి ఎంతో పకడ్బందీగా, కట్టుదిట్టంగా లీకులు, కాపీయింగ్‌కు అవకాశం లేకుండా నిర్వహించాల్సి న పరీక్షలు కొందరు అధికారుల అసమర్థత, అవినీతి, అలక్ష్యంతో లక్ష లాదిమంది విద్యార్థుల భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. జరగాల్సి న నష్టం జరిగిన తరువాతపరీక్షల అనంతరం కళ్లు తెరిచిన పాలకులు వాటిపై విచారణలు, దర్యాప్తులంటూ కొన్నిసార్లు కాలం గడపడం, మరికొన్ని సందర్భాల్లో పరీక్ష లను రద్దుచేసి మళ్లీ నిర్వహిస్తున్నారు. రాసిన పరీక్షలు మళ్లీ రాయాలంటే ఆ విద్యార్థులు ఎంతటి మానసిక సంక్షోభానికి గురవుతారో ఈపెద్దలు పట్టించుకున్నట్లు కన్పించడం లేదు. ఏదోఒకసారి పొరపాటుతోనో, గ్రహపాటుతోనో జరిగిందంటే అర్థం చేసుకోవచ్చు. కానీ మళ్లీమళ్లీ పరీక్షల నిర్వహణలో అవకతవకలు చోటు చేసుకోవడం మాత్రం విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకోవడమే కాదు, బాధ్యతారాహిత్యానికి పరాకాష్ఠ. దేశంలో ఒకవైపు నీట్ పరీక్షాపత్రం లీకైందని, పలు అక్రమాలు జరిగాయని ఆరోపణలు దేశవ్యాప్తంగా దుమారం లేపుతున్న తరుణంలో మరో సంచలన పరిణామం చోటుచేసుకుంది. మంగళవారం దేశవ్యాప్తంగా నిర్వహించిన యుజిసినెట్ (యూనివర్సిటీ ఆఫ్ గ్రాంట్స్ కమిషన్ జాతీయ అర్హత పరీక్ష)ను రద్దుచేస్తున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ బుధవారం రాత్రి ప్రకటించింది. ఈ పరీక్షలో అవకతవకలు జరిగినట్లు గుర్తించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఈ అవకతవకలపై దర్యాప్తుకోసం సిబిఐకి అప్పగించారు. యుజిసినెట్ పరీక్షను మంగళవారం మూడువందల పదిహేడు నగరాల్లో పన్నెండువందల ఐదు సెంటర్లలో తొమ్మిది లక్షల మందికిపైగా అభ్యర్థులు హాజరయ్యారు. వారంతా మళ్లీ పరీక్షలు రాయాల్సి వస్తున్నది. ఇక దేశవ్యాప్తంగా వైద్యవిద్యా కోర్సుల్లో ప్రవేశాలకు మే ఐదో తేదీన నిర్వహించిన నెట్-యుజి 2024 పరీక్షాపత్రాలు లీకయ్యాయని పెద్దఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. ముఖ్యంగా ఇంటర్మీడియేట్ తర్వాత జరుగుతున్న ప్రవేశపరీక్షలుఎంసెట్ కానీ, మరే ఇతర పరీక్షలతోపాటు వైద్యవిద్యకు నిర్వహించే నీట్ పరీక్షలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఒకటి, రెండు మార్కుల తేడాలతో ఎందరో విద్యార్థుల జీవితాలు తారుమారు అవుతాయి. ప్రధానంగా వైద్యవిద్య పేద, బడుగు వర్గాలకే కాదు ఎగువ మధ్యతరగతి వారికి కూడా అందని ద్రాక్షపండులాగా తయారైంది. వైద్యవిద్య వ్యాపారం దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయలు గుమ్మరిస్తున్నది. విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేసే ఈ పరీక్షలను ఎంతో పకడ్బందీగా

దామెర్ల సాయిబాబ

వందశాతం లీక్‌ప్రూఫ్‌గా, కాపీరహితంగా నిర్వహించలేకపోతున్నారనేది కాదనలేని వాస్తవం. వైద్యవిద్యకు ఉన్న ప్రాముఖ్యతను, డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని అవకతవకలను అధిగమించే ధ్యేయంగా జాతీయస్థాయిలో ఒకే పరీక్షను నిర్వహించే విధంగా ఆ బాధ్యతను ఎన్‌టిఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ)కు అప్పగించారు. కానీ ఈసారి నెట్ నిర్వ

## ఒక్క మాట

హించిన పరీక్షల్లో 720కి వందశాతం 720 మార్కులు ఏకంగా అరవైఏడు మంది విద్యార్థులకు రావడంతో అనుమానాలు మొదలయ్యాయి. ఇలా అత్యధిక మార్కులు వచ్చినవారిలో ఎనిమిదిమంది ఒకే పరీక్షా కేంద్రంలో ఆరుగురు ఒకే గదిలో పరీక్ష రాయడంతో ఈ అనుమానాలకు బలం చేకూరింది. పరిపాలనాపరమైన ఇబ్బందుల వల్ల 1563 మంది విద్యార్థులకు పరీక్షా సమయం తగ్గిందని, అందుకు పరిహారంగా గ్రేస్‌మార్కులు కలిపినట్లు కమిటీ వెల్లడించడంతో ఒక్కసారిగా దేశవ్యాప్తంగా నిరసనలు, ఆందోళనలు మొదలయ్యాయి. సమయం తగ్గితే అదనంగా సమయం కేటాయించాలే కానీ మార్కులు ఎలా కలుపుతారనే ప్రశ్నకు జవాబులేకుండాపోయింది. లీకులు వాస్తవమేనంటూ ముందు రోజే తమకు నీట్ ప్రశ్నపత్రం అందిందని బీహార్‌లో అరెస్టయిన కొందరు విద్యార్థులు పోలీసుల ముందు అంగీకరించారు. ఈ లీకుల్లో కీలక సూత్రధారైన నిందితుడు ఒక్కొక్క విద్యార్థినుండి ముప్పయి రెండులక్షలు వసూల్ చేసినట్లు వెలుగుచూసింది. ఈ లీకులు అనేవి ఇప్పటికిప్పుడు కొత్తగా వచ్చింది కాదు. చివరిది కూడా కాకపోవచ్చు. ఎంసెట్ ఆరంభం నుంచి ప్రశ్నపత్రాల్లో తప్పులు, లీకులు, మామూలుగా మారిపోయాయి. బయటపడినప్పుడు తప్పని పరిస్థితుల్లో పరీక్షలు రద్దు చేయడం, తిరిగి పరీక్షలు పెట్టడం, నిందితులపై కేసులు పెట్టడం, ఆ తర్వాత మరిచిపోవడం కేసులను అటకెక్కించడం సర్వసాధారణమైపోయింది. ఇంజినీరింగ్‌కు కొంత డిమాండ్ తగ్గినా మెడికల్ సీట్లకు రానురాను డిమాండ్ పెరుగుతూనే ఉంది. తమ పిల్లలను డాక్టర్ చేయాలనేది తల్లిదండ్రులకు ఒక స్వప్నంగా మారిపోయింది. ఎనిమిదో తరగతి నుండే శిక్షణ ఇప్పించే తల్లిదండ్రులున్నారు. అప్పటి నుండి పిల్లలకు కూడా పండుగలు, పబ్బాలు శుభకార్యాలే కాదు, కుటుంబ సభ్యులు మరణించినా రాలేని పరిస్థితి. సర్వం పరీక్షలే ధ్యేయంగా చదువుతున్న విద్యార్థులు లక్షల సంఖ్యలో ఉన్నారు. మరొకపక్క మెడికల్‌పై ఉన్న మోజును సొమ్ము చేసుకునేందుకు ఏనాటి నుంచో కొన్ని ముఠాలు ఒకవ్యూహం ప్రకారం ప్రశ్నపత్రాలు సంపాదించడం, కాపీయింగ్‌కు పాల్పడడం లాంటివి జరుగుతూనే ఉన్నాయి. గతంలో ఎన్నోసార్లు లీకై కొందరిని అరెస్టు చేసినా సిఐడి సమగ్రంగా పరిశోధిస్తుందని చెప్పుకున్నా అన్నీ కాగితాలకే పరిమితమైయ్యాయి. ఏదిఏమైనా ఈ లీకలతో మళ్లీ మళ్లీ పరీక్షలు రాయాల్సి రావడంతో తమ భవిష్యత్తు ఏమవుతుందోనని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పడుతున్న మానసిక వేదన, టెన్షన్ అంతాఇంతా కాదు. ప్రస్తుత నెట్ ప్రశ్నపత్రం లీకులో కూడా లక్షలాది రూపాయలు చేతులు మారినట్టు నిందితులే ఒప్పుకుంటున్నారు. కోట్లల్లో వ్యాపారం జరిగి ఉండవచ్చు. చదువుల తల్లి సరస్వతిదేవిని నడిబజారులో విక్రయించే ఘోరస్థితికి చేరడం, చదువే జీవన్మరణ సమస్యగా రాత్రింబవళ్లు కృషి చేస్తున్న విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచిస్తే హృదయం ద్రవించక మానదు. ప్రశ్నపత్రాలు లీకై బయటపడకుండా ఉంటే ఆ ప్రశ్నపత్రాలు కొన్నవారు అందలమెక్కిపోతున్నారు. ప్రశ్నపత్రాల జవాబును కంఠస్తం చేసిన ప్రబుద్ధులు ఎలాంటి కష్టం లేకుండా మేధావులుగా ఉన్నతస్థాయికి వెళ్లిపోతుంటే సంవత్సరాల తరబడి కష్టపడి చదివిన మెరికల్లాంటి విద్యార్థులు ఎందరో వెనుకబడిపోతున్నారు. నిత్యం అధ్యయనాలతో విజ్ఞానం ఆర్జించి పరిశోధనతో మేధాసంపత్తిని పెంచుకోవాల్సి నవిద్యావిధానం డబ్బుతో కొనుక్కునే అంగడి సరుకుగా మార్చడం అత్యంత విచారకరం. ఇందుకు కోచింగ్ సెంటర్లను, రెసిడెన్షియల్ కాలేజీలను దళారులను మరెవరినో నిందించి ప్రయోజనం ఉండదు. విద్యను, ఉద్యోగాలను వ్యాపార వస్తువులుగా మార్చి స్వేచ్ఛగా అమ్ముకొనే అవకాశం కల్పించిన ప్రభుత్వాలనే నిందించాలి. తప్పుపట్టాలి. అధికారంలో ఎవరు ఉన్నా తమచేష్టలు, మాటలమంత్రాలతో, విన్యాసాలతో పాలకులను మెప్పించగల సామర్థ్యం కొందరి అధికారుల్లో ఉంది. వారికి కొందరు విద్యావ్యాపారవేత్తల అండదండలున్నాయి. ఇప్పుడు ఈ రెండు సంఘటనలు కేంద్రప్రభుత్వ ప్రతిష్టకు మచ్చతెచ్చాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి లీకేజీలు బయటపడినప్పుడు సంబంధిత మంత్రులు రాజీనామా చేసిన సందర్భాలున్నాయి. గతంలో ఒకసారి ఇంటర్మీడియట్ ప్రశ్నపత్రాలు లీక్‌కు సంబంధించి అప్పటి విద్యాశాఖమంత్రి ముద్దుకృష్ణమనాయుడు రాజీనామా చేశారు. మరొకసారి పదవ తరగతి పరీక్షలకు సంబంధించి అప్పటి మంత్రి రామచందర్‌రావును తప్పించారు. కానీ ఈ పరీక్షల నిర్వాకంలో కీలకపాత్ర వహించే అధికారులకు మాత్రం ఎలాంటి ఇబ్బందులు కలగడంలేదు. ఈ అక్రమాలకు పాల్పడి విద్యార్థుల, నిరుద్యోగల జీవితాలతో ఆటలాడుకొనే అధికారులను ఉద్యోగాల నుండి తొలగించడమే కాదు క్రిమినల్ కేసులు పెట్టి ప్రాసిక్యూట్ చేయాలి. లీకులకు పాల్పడితే జీవితకాలం జైళ్లలోనే మగ్గిపోవాల్సి వస్తుందనే భయం లీకు వీరులకు కలిగేలా చట్టాలను రూపొందించాలి. వారి ఫోటోలను పత్రికల్లో, టివీల్లో వాల్‌పోస్టర్ల ద్వారా ప్రజలకు తెలిజేయాలి. ప్రభుత్వం ఇంత కఠినంగా వ్యవహరించకపోతే డబ్బుతో ప్రశ్నపత్రాలు సంపాదించి ర్యాంకులు, ఉద్యోగాలు దక్కించుకోవాలని ఆశపడేవారికి, ప్రశ్నపత్రాలతో వ్యాపారం చేయాలనుకునేవారికి భయం ఉండదు. ఇలాగే ఈ నిర్వాకం నిరాటంకంగా కొనసాగుతూనే ఉంటుంది. ●

# రాక్షసత్వానికి మించిన ఉన్మాదమిది

భారతదేశ సంస్కృతీసంప్రదాయాలకు పుట్టినిల్లుగా పదేపదే ఎంతో గొప్పగా చెప్పుకుంటాం. సమాజంలో పూజ్యనీయులైన మహిళల రక్షణ విషయంలో చెప్పుకోదగిన గౌరవ మర్యాదలతో ప్రవర్తించలేకపోతున్నాం. మహిళా భద్రత విషయంలో విఫలమవుతున్నామేమోననిపిస్తున్నది. చట్టం తనపని తాను చేసుకుపోతుందని పాలకులు ఎంతగా చెప్తున్నా చట్టాలు కానీ, ఏ అధికారులు కానీ తమను ఏమీ చేయలేవనే ధీమాతో మహిళలపై నేరాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. వాస్తవంగా చదువు సంధ్యలు పెరిగేకొద్దీ, విజ్ఞానం ఆర్జించే కొద్దీ, మనుషుల ప్రవర్తనలో మార్పు రావాలి. సభ్యతాసంస్కారం మరింత పెరగాలి. దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామేమోననిపిస్తున్నది. ప్రేమించలేదనే నెపంతో యువతులను గొంతు కోసి చంపేసంఘటనలు తరచుగా జరుగుతున్నాయి. తెలంగాణలోని నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలో ఒక చెంచు మహిళను కొందరు కిరాతకులు ఓ ఇంట్లో నిర్బంధించి వివస్త్రను చేసి శరీరంపై వాతలు పెట్టి కండ్లలో, మర్మాంగాలో కారంపెట్టి చిత్రహింసలు పెట్టిన దారణ సంఘటన నిన్న గురువారం వెలుగు చూసింది. దాదాపు వారం రోజులుపైగా ఆమెను చిత్రహింసలు పెట్టినట్లు సమాచారం. ఆలస్యంగా పోలీసులకు ఈ సమాచారం అందడంతో నిందితులపై కేసు నమోదుచేసి బాధి తురాలిని ఆస్పత్రికి తరలించారు. మొన్న ఆరేళ్ల చిన్నారి పై ఒక కామాంధుడు పాశవికంగా అత్యాచారం జరిపి హత్య చేసిన సంఘటన కలవరం కలిగిస్తుంది. తల్లిపక్కన నిద్రిస్తున్న ఆరేళ్ల బాలికను ఆ కామాంధుడు అర్థరాత్రి ఎత్తుకెళ్లాడు. మెలుకువ వచ్చి చూసేసరికి పక్కన ఉం డాల్సి న పెద్దకుమార్తె కన్పించకపోవడంతో చుట్టుపక్కల వారిని నిద్రలేపి సమాచారం ఇచ్చింది. సిసికెమెరాల్లో ఫుటేజిని పరిశీలించడంతో ఆ చిన్నారిని ఒకవ్యక్తి ఎత్తు కెళ్లినట్లు గుర్తించారు. మరుసటిరోజు ఉదయం ఆ పరి సరప్రాంతాల్లో ఉన్నపొదల్లో చిన్నారి విగత జీవిగా కన్పించింది. నిందితుడు ఆమెను శారీరకంగా హింసించిన ఆనవాళ్లు గుర్తించారు. కాళ్లు చేతులు విరిచినట్లు పాలిపోయి ఉన్నాయి. రక్తపు మడుగులో విగతజీవిగా కన్పించిన బిడ్డను చూసి తల్లిదండ్రులు విలవిల్లాడారు. ఈ అఘాయిత్యానికి పాల్పడిన ఆ రాక్షసుడు గొంతునులిమి హత్య చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. నేరాన్ని అంగీకరించడంతో అరెస్టు చేసి జైలుకు పంపారు. మొన్న తెలంగాణాలో ఒక పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ తన పోలీసు స్టేషన్లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న మహిళను రివాల్వర్‌తో బెదిరించి అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో విచారణ అనంతరం ఆయనను అరెస్టు చేశారు. ఆ తరువాత ఉద్యోగం నుండి తొలగించారు. అంతకు ముందు విజయవాడలో నిత్యం రద్దీగా ఉండే ప్రభుత్వ ఆస్పత్రిలో దారుణ సంఘటన జరిగింది. మానసిక వికలాంగురాలైన ఒక యువతిని ఇరుకుగదిలో బంధించి దాదాపు ముప్ఫై గంటలకుపైగా ముగ్గురు కిరాతకులు అత్యాచారం చేశారు. ఇక తానుపోతే తన పిల్లలకు దిక్కు ఉండదనే భయాందోళనతో పిల్లలను కూడా చంపి ఆత్మహత్యలకు పాల్పడుతున్న తల్లులు కూడా ఉన్నారు. దీనికితోడు కుల, మత వర్గాలకు అతీతంగా సమాజాన్ని తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతుంటే మరొకపక్క మూర్తీభవించిన మూఢ నమ్మకాలు, కులవ్యవస్థపై ఉన్న భ్రమలతో నేటికీ కన్న తల్లిదండ్రులే హత్యలకు పాల్పడుతున్నారు. కుత్రపన్ని లక్షలాది రూపాయలు సుపారీలు ఇచ్చి తమ కుమార్తెల పసుపుకుంకుమలను తుడిచివేసేందుకు కూడా వెనుకాడడం లేదు. మొన్న ఆ మధ్య భువనగిరి జిల్లాలో జరిగిన సంఘటన కలవరపరుస్తున్నది. తన కుమార్తె తమ అభిష్టానికి వ్యతిరేకంగా ప్రేమించి పెళ్లి చేసుకోవడం నచ్చక హంతకుల ముఠాకు సుపారిఇచ్చి హత్యచేయించిన దారుణ సంఘటన వెలుగులోకి వచ్చింది. అది మొదటిదికాదు. చివరిది కూడా కాకపోవచ్చు. హైదరాబాద్ శివారులో గతంలో జరిగిన సంఘటనలు ఇప్పటికీ మరచిపోలేకపోతున్నారు. తమ కుమార్తె తమను ఎదిరించి కులాంతర వివాహం చేసుకుందన్న ఆ తండ్రి విచక్షణ మరిచి గొంతుకోసి హత్యచేశాడు. దాదాపు నాలుగేళ్ల క్రితం వివాహం జరిగినా, రెండేళ్ల వయసు ఉన్న కుమారుడు వారికి ఉన్నా, మరొకపక్క కుమార్తె నిండుగర్భిణి అని తెలిసినా అవన్నీ విస్మరించి ఆనాటి పగతో మంచిచెడులు మరచి రాక్షసుడిగా మారి గొంతుకోసి నేరుగా పోలీసుస్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. అలాగే మిర్యాలగూడ ఉదంతం రెండు కుటుంబాల్లో విషాదం నింపింది. కులాంతర ప్రేమ పెళ్లిళ్లపై జరుగుతున్న ఈ అమానుషత్వంలో ఈ పదేళ్లలో తెలుగు రాష్ట్రాల్లోనే దాదాపు వందమందికిపైగా హత్యలకు, ఆత్మహత్యలకు గురై ఉంటారని చెప్తున్నారు. ఇక తమ ప్రేమ వివాహాలకు పెద్దలు అంగీకరించకపోవడంతో ఎందరో యువతీయువకులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అలాగే ప్రేమవివాహాల పేరుతో జరుగుతున్న మోసాలు అన్నీఇన్నీ కావు. కొన్ని సందర్భాల్లో మోసపోయిన యువతులు దగా చేసినవారి ఇంటి ముందు ధర్నాలు, నిరాహార దీక్షలు చేసినా, చేస్తున్న సంఘటనలు కోకొల్లలు. ఇక వేధింపుల గూర్చి చెప్పక్కర్లేదు. ఈ విష సంస్కృతి పెరిగిపోతుందనేందుకు పోలీసు రికార్డులే అద్దం పడుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన షీటీమ్స్ కొంతమేరకు ఫలితాలు ఇస్తున్నాయి. కానీ అవి చాలావరకు నగరాలకే పరిమితమయ్యాయి. నిర్భయ చట్టంకూడా ఏమీచేయలేకపోతున్నది. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర పాలకులు చట్టాలుచేసి చేతులు దులుపుకోకుండా ఆచరణకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాలి.

మీ ఆలోచనలు సదాచారమార్గం నుంచి మిమ్మల్ని దూరం చేసే సంకేతాలను ఇస్తున్నాయంటే దురదృష్టం మీకై కాచుకు కూర్చుంది అని భావించండి.



తిరుక్కురళ్

తొందరపడి నిర్ణయాలకు రావడం అనే వ్యాయామాన్ని మాత్రమే మూర్ఖులు చేస్తుంటారు.



విలియం కౌంటన్

# ప్రజావాక్కు



### విద్యాహక్కు చట్టం అమలు చేయాలి

భారతదేశంలో ఉన్న పేదపిల్లలందరికీ అన్నిప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లు కేటాయించి వారందరి నుంచి ఎటువంటి ఫీజు తీసుకోకుండా ఉచితంగా విద్యను బోధించాలనే ఉద్దేశంతో కేంద్రప్రభుత్వం విద్యాహక్కు చట్టాన్ని 2009వ సంవత్సరంలో రూపొందించింది. ప్రస్తుతం ఈ చట్టం తెలంగాణ రాష్ట్రంలో అమలుకావడం లేదు. ప్రస్తుతం అన్నిప్రైవేట్ స్కూళ్లలో విద్యావిధానంమొత్తం వ్యాపారంగామారింది. ప్రతిసంవత్సరం పాఠశాల యాజమాన్యం వారు వారి ఇష్టానుసారం ఫీజులను పెంచి లాభాలను పొందుతూకూడానాణ్యమైన విద్యనువిద్యార్థులకు అందించడం లేదు. ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వమైన విద్యాహక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో వెంటనే అమలు చేసే దిశగా కార్యాచరణ రూపొందించాలి.

-కె.శ్రావణ్, కొండాపూర్, జనగామ

### రైల్వే ప్రమాదాలను నివారించాలి

ఆంధ్రప్రదేశ్‌తెలంగాణ ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పటి నుంచి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఎంతో ప్రాముఖ్యత గల జంక్షన్. స్థానిక లోకల్ స్టేషన్లు ఉన్న రిజర్వేషన్ చేసేవారు, జనరల్ క్లాస్ ప్రయాణీకులు చాలాహెచ్చుగా ఉంటారు. ఫ్లాట్‌ఫారంలో దాదాపు మొత్తం ప్రదేశం నిండిపోతుంది. స్లీపర్ క్లాస్ వెయిటింగ్ రూంప్రదేశం ఒకచిన్న స్టేషన్‌గామాదిరిగా ఉంది. జనరల్ వెయిటింగ్ రూం కూడా విశాలంగాలేదు. అధిక రద్దీ వల్ల జరగబోయే నష్టాలుతెలిసినవే. స్టేషన్ సూపరింటెండెంట్ వారిస్థాయిలో లేకపోయినా జనరల్ మేనేజర్ స్థాయిలో ప్రత్యామ్నయం కోసం రైల్వేశాఖకి చేసిన ప్రయత్నాలను వేగవంతం చేస్తే, ప్రయాణీకుల రక్షణతోపాటు ఆదాయం కూడా పెరుగుతుంది.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

### మాతృభాషకు పెద్దపీటవేయాలి

ప్రాచీన హోదాగా గుర్తింపు పొందిన తెలుగు భాషను తెలంగాణరాజధానిలో మాట్లాడేవారేకరవయ్యారు. నామ ఫలకాలు, వాణిజ్య, వ్యాపార కేంద్రాలు, ఆంగ్లంలోనే పెద్ద పెద్దఅక్షరాలతో నిండిఉండడం, తల్లిభాషను ఓమూల రాసి ఉండడం జీర్ణించుకోలేకున్నాం. మాతృభాషకు పెద్దపీట వేసేభాగంలో రెండుతెలుగురాష్ట్రాల్లో70శాతం తెలుగును ఉపయోగించే విధంగా చట్టంతేవాలి. ఉల్లంఘించిన వారిని కఠినంగా శిక్షించాలి.

-ఆర్ వెంకటేష్‌చరన్, బెంగళూరు

### క్షేత్రస్థాయి పరిశీలన అవశ్యం!

రాష్ట్రంలోకొత్తగా కొలువు తీరినపలువురు మంత్రులు తమతమ శాఖల అధికారులకు పాలనాపరమైన అంశాలపై ఆదేశాలు జారీచేస్తున్నారు. అయితే ఆదేశాలతో తమ కర్తవ్యం అయిపోయిందనుకుంటే భంగపాటు తప్పదు. ముఖ్యమంత్రిలా క్షేత్రస్థాయి పర్యటనలుచేస్తూ వాస్తవ పరిస్థితిని మదింపు చేసుకోవాలి. అధికారులు ఇచ్చే సమాచారాన్ని వాస్తవ పరిస్థితిని తరచు తనిఖీలు చేయాలి. ప్రజలు విన్నూతమైన, వేగవంతమైన పాలన కోరుకుంటున్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా మంత్రులు పాలన సామర్థ్యం కనబరచాలి. కుంటిసాకులు, సంజాయిషీలకు కాలం చెల్లింది. మంత్రులు ఆ విషయం గుర్తెరిగి ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలుపుకోవాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### వరికి మద్దతు నామమాత్రమే

కేంద్రం 2024-25 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి 14 పంటల ఉత్పత్తులకు కనీస మద్దతు ధరను పెంచింది. జాతీయ సగటు వ్యయం ఆధారంగా పంటల సాగు ఖర్చుకు ఒకటిన్నర రెట్లుఎక్కువ ఆదాయం రైతుకు అందాలనే విధానానికి అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం వెల్లడించింది. పెరిగిన మద్దతు ధర ఆయా పంటలకు రూ.117 నుంచి రూ.983 వరకు ఉంది. వరి మద్దతు ధర క్వింటాల్ రూ.3వేలు, పత్తికి రూ.8వేలు వరకు రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అయితే వరిమద్దతు ధరను రూ.117 నామ మాత్రంగా పెంచి రూ.2,300 చేశారు. మద్దతు ధరల విషయమై కేంద్రం పునరాలోచన చేయాలి.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### రాష్ట్రపతి జోక్యం చేసుకోవాలి

దేశవ్యాప్తంగా లక్షల మంది విద్యార్థులు వైద్యవిద్య ప్రవేశాలకు సంబంధించి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ద్వారా నిర్వహించిన నీట్ యూజిసి 2024 పరీక్షలో అవకతవకలు జరిగినట్లు గత కొన్ని రోజులుగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నెల 4న వెలువడిన నీట్‌ఫలితాలు దేశవ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రులనుంచి తీవ్ర విమర్శలను ఎదుర్కొన్నాయి. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్‌ని నిర్ణయించే నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలకు సంబంధించి నిష్పక్షపాతంగా సమగ్ర దర్యాప్తు జరిగేలా గౌరవ భారత రాష్ట్రపతివారు జోక్యం చేసుకుని బాధిత విద్యార్థులకు న్యాయం చేయాలి.

-గొనప అప్పన్న విశాఖపట్నం

# ఇవిఎంల విషయంలో శషభిషలు దేనికి?

ఎన్నికల తేదీ ప్రకటన వెలువడిన నాటి నుండి ఫలితాలు వెల్లడయ్యేంత వరకు, మరో రెండు, మూడు నెలల వరకు ఇవిఎంలపై పలు అనుమానాలు వెల్లడవుతూనే ఉన్నాయి. ఇప్పుడు ఎలెన్‌మాస్క్ ఎక్స్‌లో ఇవిఎంలపై చేసిన ప్రకటనతో మరోసారి ప్రపంచవ్యాప్తంగా దుమారం చెలరేగింది. అయితే ఆయన ప్రస్తావించింది. మనదేశంలోని ఇవిఎంలను గురించి మాత్రం కాదు. మనదేశంలో అన్ని జాతీయ, ప్రాంతీయ స్థాయి రాజకీయ పార్టీలు ఏదో ఒక సందర్భంలో ఇవిఎంలపై స్పష్టమైన అనుమానాలు, అపనమ్మకాన్ని వ్యక్తం చేసినవే. గతంలో బిజెపి, కాంగ్రెస్ టిడిపి, బిఆర్‌ఎస్, వామపక్షాల నేతలు ఇవిఎంలపై పలు అనుమానాలు వ్యక్తం చేశారు. నరేంద్రమోడీ మొదలుకొని చంద్రబాబు వరకు వారూవీరూ అనితేడా లేదు. అందరూ ఇవిఎంలపై తప్పుపట్టినవారే. ఎలెన్‌మాక్స్ మొదలుకొని ఇతర ఎలక్ట్రానిక్, కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ నిపుణులు పలు సందర్భాల్లో ఇవిఎంలను ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా, కౌంటర్ సాఫ్ట్‌వేర్ ద్వారా హ్యాక్ చేయవచ్చునని సాంకేతికంగా అది సాధ్యమేనని అంటున్నారు. ఈ ఇవిఎంలు కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ ఆధారంగా రూపొందలేదు. బ్లూటూత్ ఆధారంగా, లేదా ఏ ఇతర రిమోట్ కంట్రోల్ డివైజ్ ఆధారంగా ఎన్నికల ఫలితాలను తారుమారు చేయలేం. ఇది క్యాలిక్యులేటర్ వేల పనిచేసే ఎలక్ట్రికల్ సర్క్యూట్ ఆధారంగా పనిచేసే ఎలక్ట్రానిక్ పరికరం. ఛార్జీ చేయబడిన బ్యాటరీ ఆధారంగా ఇవిఎంలలో విద్యుత్ ప్రవహించి పనిచేసే యంత్రం. దీనిని దూరం నుంచి గానీ, దగ్గర నుంచి గానీ రిమోట్‌ను లేదా సెల్‌ఫోన్ వంటి పరికరాలతో హ్యాక్ చేయలేం. ఏ సాఫ్ట్‌వేర్ దీనిముందు పనిచేయదు. దాదాపు ఈసిఎల్ కంపెనీ

డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్

వాదనలతో ఎన్నికల సంఘం ఏకీభవించింది. ఇవిఎంలను ఏ విధంగా కూడా హ్యాక్ చేసి ఎన్నికల ఫలితాలను తారుమారు చేయలేం అని బలంగా నమ్ముతుంది. రోజురోజుకు శాస్త్ర, సాంకేతిక రంగంలో అనూహ్య మార్పులు జరుగుతున్నాయి. కలలో కూడా అసాధ్యం అనుకున్నవి, ఆచరణ



లో సుసాధ్యం అవుతున్నాయి. కనుక ప్రజాస్వామ్య దేశాలలో పలు రాజకీయ పార్టీలు, పార్టీనేతలకు పలు అనుమానాలు ఉన్నప్పుడు ఇవిఎంలను కొనసాగించడం ఎందుకు? పాత బ్యాలెట్ పత్రాల ఆధారంగా ఎన్నికలు నిర్వహించాలి అంటున్నారు. దీనికితోడు ఆర్థికంగా, సాంకేతికంగా మన కన్నా ఎంతో అభివృద్ధిచెందిన అమెరికా, ఇతర యూరోపియన్ దేశాలు ఇవిఎం లాంటి యంత్రాల జోలికిపోకుండా బ్యాలెట్ బాక్సులనే ఉపయోగిస్తున్నారు. కనుక మనం కూడా అనుమానాలకు తావులేకుండా బ్యాలెట్ పత్రాలనే ఉపయోగించడం మేలు అంటున్నారు. చదువుకున్న వారికి, కొందరు సాంకేతిక నిపుణులకు అనుమానాలు ఉన్నప్పుడు ఇవిఎం లాంటి మెషన్లను ఎందుకు ఉపయోగించాలి? కేరళ రాష్ట్రంలో ఒక గుర్తుపై మీట నొక్కితే వేరే గుర్తుకు ఓటుపడినట్లు పోలింగ్ బూత్‌లో ఈ విషయంలో గొడవ జరిగినట్లు గతంలో రెండు, మూడుసార్లు మీడియాలో వార్తలు వచ్చాయి. అలాంటప్పుడు పాత బ్యాలెట్ పేపర్లతో ఓట్లు వేస్తేసరి అంటున్నారు. భారత ఎన్నికలసంఘం అతిపెద్ద ప్రజాస్వామిక దేశంలో 1951 నుంచి2024 వరకు అనేక ఎన్నికలను అతి సమర్థవంతంగా క్రమశిక్షణతో, పారదర్శకంగా నిర్వహించి, ఇరుగుపొరుగు దేశాలతోపాటు, ప్రపంచదేశాల్లో మంచి పేరు ప్రతిష్టలు పొందింది. కనుక ఎన్నికల సంఘం అనవసరంగా ప్రిస్టేజ్‌కి పోకుండా ప్రజాస్వామ్యంలో ప్రజల అభిప్రాయానికి విలువ ఇవ్వడం ఏ వ్యక్తికైనా, వ్యవస్థలకైనా తప్పనిసరి. కనుక భారత ఎన్నికల సంఘం తలుచుకుంటే ఈ సమస్యను ఒకగంటలో పరిష్కరించవచ్చు. ఎంపిక చేసిన అధికార, విపక్షనేతల, జాతీయ విదేశీ, మీడియా సమక్షంలో సాంకేతిక నిపుణులు కోరిన ఇవిఎంలను ఇచ్చి పరీక్షించిన తరువాత సాంకేతికంగా ఫలితాలను మార్చగలిగేలా సాంకేతిక నిపుణులకు అవకాశం ఇచ్చి వారు చేసిన ఆరోపణలను రుజువు చేయమని ఛాలెంజ్ విసరాలి. వారు రుజువు చేయగలిగితే భవిష్యత్తులో ఇవిఎంలకు బదులు బ్యాలెట్ బాక్సులను ఉపయోగించాలి. హాకర్లు విఫలమైతే ఇవిఎంలను తిరిగి కొనసాగించాలి. దీనితో 'సీతమ్మ తల్లి' వలే అపవాదులను ఎదుర్కొని, భారత ఎన్నికల సంఘం అగ్నిపరీక్షకు తలొగ్గి పునీతగా విజయ గర్వంతో తలెత్తుకొని నిటారుగా నిలబడుతుంది. సాంకేతిక లోపాలుంటే సవరించుకుంటుంది. ఎన్నికల సంఘానికి పోయేదేమీ లేదు. ప్రతీదీ పారదర్శకంగా ఉండటం అన్నివిధాల మేలు. ●

# కరవులను తరిమికొట్టడం సాధ్యమేనా?

సుమారు 800 కోట్ల ప్రజల ఆహార అవసరాలు, భద్రత, శ్రేయస్సు, ఆరోగ్యం, జీవనోపాధి లాంటి ప్రతీ అభివృద్ధి అంశాలు సారవంతమైన భూములపైనే ఉన్నాయి. ప్రకృతి వైపరీత్యాలతోపాటు మనిషి స్వయం కృతాపరాధం వలన భూమి మీద కరవులు, నేల, ఎడారీకరణ ఎక్కువవుతుంది. ఒక ప్రాంతంలో ఎక్కువ కాలం వర్షాలు కురవకపోవడం వలన ఆ ప్రాంతంలో పంటల ఉత్పత్తి తగ్గే స్థితిని కరవు అని, సారవంతమైన భూమిలో ఏరకమైన పంటలూ పండే వీలు లేకపోవడాన్ని ఎడారీకరణ అని అంటారు. ఈ రెండు ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటాయి. ఈ రెండింటికి నేలక్షీణత ఒకకారణం. ఐక్యరాజ్య సమితి సమాచారం ప్రకారం గతదశాబ్దకాలంలో ఎడారీకరణ తీవ్రత 35 రెట్లుపెరిగింది. ప్రపంచవ్యాప్తంగా ప్రతిసెకనుకు సుమారు నాలుగు ఫుట్‌బాల్ మైదానాల విస్తీర్ణంలో సారవంతమైన భూమి క్షీణించబడుతుంది. 2040 సంవత్సరం నాటికి 25 శాతం పిల్లలు నీటి కరవును ఎదుర్కోబోతారు. 2050 సంవత్సరం నాటికి ప్రపంచ జనాభాలో 75 శాతం ప్రజలు కరవులకే లోనవుతారు. మనదేశంలో 2015 నుండి 2019 మధ్యలో 30.51 మి.హె నేల క్షీణించింది. 2015 లో 4.42శాతంగా ఉన్న క్షీణత 2019 నాటికి9.45 శాతానికి పెరిగింది. 25 అక్టోబర్ 2023నాటికి 25.1కోట్ల మంది భూమి క్షీణత బారినపడ్డారు. నీతి అయోగ్ ప్రకారం ప్రతీ సంవత్సరం 12 మిలియన్ హెక్టార్ల విస్తీర్ణం (నిమిషానికి హెక్టార్లు) కరవులు, ఎడారీకరణ కారణంగా నష్టపోతున్నాయి. దీనివలన నిమిషానికి ఇరవై మిలియన్ టన్నుల ధాన్యం కోల్పోయినట్లే. దేశవ్యాప్తంగా చూస్తే రాజస్థాన్లో 21.23 హెక్టార్ల భూమి ఎడారిగా మారగ, మహారాష్ట్ర

డి.జయరామ్

గుజరాత్‌లో వరుసగా 14.3 మి.హె, 1.02 మి.హెభూమి క్షీణించింది. మన దేశంలో 21 శాతం ప్రాంతంలో యేటా 700 మి.మీ కంటే తక్కువ వర్షాలు కురుస్తున్నాయి. ఈ ప్రాంతాలు కరవు ప్రాంతాలుగా మారుతున్నాయి. మొత్తం కరవు ప్రదేశంలో విపరీతమైన కరవుగల ప్రాంతం దాదాపు 12శాతంగా ఉంది. గుజరాత్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, వాయువ్య మధ్యప్రదేశ్, పశ్చిమ రాజస్థాన్లు ఇందులో ఉన్నాయి. తీవ్రమైన కరవు నలభైరెండు శాతంవిస్తరించి ఉంది. ఇందులో ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ, మహారాష్ట్రలోని మరాఠ్‌వాడా విదర్భలోని కొన్ని ప్రాంతాలున్నాయి. దాదాపు నలభై ఆరు శాతానికిపైగా మితమైన కరవుఉంది. ఉత్తరమధ్యప్రదేశ్, చోటా నాగ్‌పూర్, ఒడిశా, జమ్మూకాశ్మీర్, తూర్పు తమిళనాడులు ఇందులోకి వస్తాయి. దీని ప్రకారం దేశంలో భూసారక్షీణత, ఎడారీకరణ సుమారు 97.84 మిలియన్ హెక్టార్లుగా తేలింది. పర్యావరణ అటవీవాతావరణ మార్పులమంత్రిత్వశాఖ డేటాప్రకారం మనదేశం తనభూమిలో దాదాపు 32 శాతం క్షీణత, 25 శాతం ఎడారీకరణకు గురవుతోందని తెలిపింది. ఇస్రో స్పేస్ అప్లికేషన్ సెంటర్ నివేదిక ప్రకారం భారత్‌లో 90శాతం రాష్ట్రాల్లో ఎడారీకరణ విస్తరించింది. దీంతో వ్యవసాయరంగం కుదేలైపోతోంది. భారత్‌లో మొత్తం 29 రాష్ట్రాలకుగాను 26 రాష్ట్రాల్లో గత పదేళ్లలో ఎడారి ప్రాంతం బాగా పెరిగింది. రాజస్థాన్, ఢిల్లీ, గోవా, మహారాష్ట్ర, జార్ఖండ్, నాగాలాండ్, త్రిపుర, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో రోజురోజుకీ సారవంతమైన భూములు తగ్గిపోతున్నాయి. 2003 నుండి 2011 మధ్యలో అత్యధికంగా 1.8 మిలియన్ హెక్టార్ల భూమి ఎందుకూ పనికిరాకుండా పోయింది. ఆంధ్రప్రదేశ్ 14.35 శాతం, తెలంగాణలో31.40 శాతం, భూములు నిరుపయోగంగా మారాయి. ఎపిలో అనంతపురం జిల్లా, తెలంగాణలో ఉమ్మడినల్గొండ జిల్లాలో అధికంగా ఎడారీకరణ జరుగుతోంది. 1.6 బిలియన్ హెక్టార్ల పంటభూమి క్షీణత అనేది 3.2బిలియన్ల ప్రజల మీద ప్రభావం చూపుతుంది. 2050సంవత్సరం నాటికి ప్రపంచ జనాభాలో మూడొంతులమంది కరవులకు లోనవుతారని తెలిపింది. 4.8 నుండి 5.7 బిలియన్ల మంది ప్రజలు యేటా ఒక నెలపాటు నీటి కొరతను ఎదుర్కొంటారు. నీటి కొరత క్షీణిస్తున్న పంట ఉత్పాదకత, సముద్ర మట్టం పెరుగుదల, అధిక జనాభావంటి ఇతర అంశాలతోపాటు కరవుకారణంగా 2050నాటికి 216 మిలియన్ల మంది ప్రజలు వలస వెళ్లవలసి వస్తుందని తెలిపింది. ఇది ఆహార అభద్రత, నీటికొరత, అనారోగ్యాలతోపాటు పేదరికం, నిరుద్యోగానికి దారితీస్తాయి. ఇవిప్రజల్లో ఆర్థికఅసమానతలను పెంచుతాయి. చాలా మంది వలసపోతారు. జీవవైవిధ్యం, నీటి వనరులు, వృక్షసంపదకు నష్టం కలిగిస్తుంది. 2040నాటికి ఆహార ధరలు 30 శాతం వరకు పెరిగే అవకాశం ఉంటుంది. నేటికీ ప్రపంచంలో 115 దేశాలు భూపునరుద్ధరణలో నిమగ్నమయ్యాయి. ఒక మిలియన్ హెక్టార్ల నేలఅటవీ నిర్మూలనను పునరుద్ధరణచేశారు. ఇక మన దేశంలో 1988 నాటి జాతీయ అటవీ విధానం లక్ష్యంగా మొక్కలను నాటడం, అడవుల విస్తీర్ణంపెంపుద్వారా ఎడారీకరణను ఎదుర్కోవడం జరుగుతోంది. 2021 నుండి 2022మధ్య 18.94 మి.హెక్టార్ల అటవీపెంపకం జరిగింది. సాధారణ అడవులతోపాటు మడఅడవులనూ కాపాడాలి. కొత్తగా మొక్కలను పెంచాలి. నీటి వనరులను సంరక్షించాలి. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# 49కి చేరిన కల్తీసారా మృతులు



**చెన్నై,జూన్ 21 :**తమిళనాడులో కల్తీసారా బారిన పడి మృత్యువాత పడుతున్న వారి సంఖ్యక్రమంగా పెరుగుతోంది. కళ్లకురిచ్చి జిల్లా కరుణాపురం కల్తీసారా ఘటనలో 49 మంది మృతి చెందారు. 25 మంది పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటనలో మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశముందని చెబుతున్నారు. పలు ఆసుపత్రుల్లో 115 మంది చికిత్స పొందుతున్నట్లు అధికారులు తెలిపారు. కల్తీసారా ప్రభావంతో కొందరికి కిడ్నీలు, ఇతర అవయవాలు విఫలమవడంతో నిపుణులైన వైద్యులను రంగంలోకి దింపారు. విళుపురం, తిరువణ్ణామలై, తిరుచ్చి,సేలం తదితర జిల్లాల పరిధి లోని వైద్యకళాశాల వైద్యుల్ని తీసుకొచ్చి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు కుటుంబం పెద్దలను కల్తీసారా బలితీసుకోవడంతో కరుణాపురం చుట్టుపక్కల గ్రామాల్లో రోదను మిన్నంటుతున్నాయి. నిరసనలు పెల్లుబుకుతుండటంలో శాంతి భద్రతలు అదుపు తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం 1,000 మంది పోలీసుల్ని రంగంలోకి దించింది.

**అంత్యక్రియలకు వెళ్లి మద్యపానం :** కరుణాపురంలో ఓ వ్యక్తి అత్యక్రియలకు వెళ్లిన వారు అక్కడ అందుబాలుటో ఉన్న సారాను తాగినట్లు అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. వారిలోనే కొందరు మృత్యువాతపడి, మరికొందరు బాధితులుగా మారి ఆసుపత్రుల్లో ఉన్నారు. కల్తీసారా కలిపిన మిథనాల్ కారణం గానే ఈ మరణాలు సంభవిస్తున్నట్లు ప్రభుత్వం భావిస్తోంది. దర్యాప్తును సీబీసీఐడీకి అప్పగించి, మద్రాస్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో విచారణ జరిపించేందుకు ఏక సభ్య కమిటీని ఏర్పాటు చేసింది. కళ్లకురిచ్చి కలెక్టర్‌ను బదిలీ చేయగా ఎస్పీని సస్పెండ్ చేశారు. మరో 9 మంది ఉన్నదికారుల్ని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులిచ్చారు. మిథనాల్‌తో సారా అమ్ముతున్న విక్రయదారుల్ని అరెస్టుచేస్తున్నారు. ముఖ్యమంత్రి స్టాలిన్ మృతులకుటుంబాలకు రూ.10లక్షలు, చికిత్స పొందుతున్న వారికి రూ.50 వేల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. కల్తీసారా వ్యవహారంపై విచారణ జరపాలని మద్రాస్ హైకోర్టులో రెండు వ్యాజ్యాలు దాఖలయ్యాయి. కళ్లకురిచ్చి మరణాలపై దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ నిన్న తమిళనాడు అసెంబ్లీలో సంతాపం పాటించారు. గవర్నర్ ఆర్ఎన్.రవి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 22న రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలియజేయాలని బీజేపీ రాష్ట్ర నాయకత్వం నిర్ణయించింది.

# యుఎఇ చారిత్రక నిర్ణయం

## అత్యాచారం, వివాహేతర బంధాల కేసుల్లో అబార్షన్లకు ఓకే




**అబుదబి, జూన్ 21:** మహిళకు సంబంధించి కఠిన చట్టాలను అమలుచేసే యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ) ఈ మధ్య వారికి కొన్ని సడలింపులు కల్పిస్తోంది. మహిళల హక్కులు, వారి సాధికారత కోసం పలు సంస్కరణలు తీసుకొస్తూ లింగ సమానత్వం దిశగా అడుగులు వేస్తోంది. తాజాగా ఆ దేశం గర్భవిచ్ఛిత్తిపై చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. అత్యాచారం, అక్రమ సంబంధం వంటి కేసుల్లో అబార్షన్లకు అనుమతించేందుకు ఓ తీర్మానాన్ని ఆమోదించింది. ఈ మేరకు యుఎఇ అధికారిక మీడియా సంస్థ 'ది నేషనల్' కథనం వెల్లడించింది.

ఈ తీర్మానం ప్రకారం అత్యాచారం లేదా వివాహేతర సంబంధం వల్ల మహిళలు గర్భం దాల్చితే దాన్ని తొలగించుకునేందుకు అనుమతి లభిస్తుంది. అత్యాచార ఘటనను లేదా అక్రమ సంబంధంతో గర్భం దాల్చిన విషయాన్ని బాధితులు తక్షణమే అధికారులకు చెప్పాలి. దాన్ని నిరూపించే నివేదికను పబ్లిక్ ప్రాసిక్యూషన్ నుంచి తీసుకురావాలని ఆ తీర్మానంలో పేర్కొన్నారు. మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని 120 రోజుల్లోపు గర్భాన్ని మాత్రమే తొలగించేందుకు అనుమతి కల్పించారు. అది కూడా మహిళ ప్రాణానికి ఎలాంటి ముప్పు రాదని నిర్ధారించిన తర్వాతే దీనిపై నిర్ణయం తీసుకోవాలని సూచించారు. కాగా యుఎఇలో కనీసం సంవత్సరం నుంచి ఉంటున్న మహిళలకు మాత్రమే ఈ కొత్త నిబంధనలు వర్తించనున్నాయి.

'అత్యాచారం, అక్రమ సంబంధం వంటి కేసుల్లో దోషులను శిక్షించేందుకు అనేక చట్టాలు ఉన్నాయి. ఈ నేరాల వల్ల మహిళలకు ఎదురయ్యే గర్భధారణ సమస్యను పరిష్కరించేందుకు చట్టాలు కావాలి. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం' అని యుఎఇ ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. దీనిపై గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన తర్వాత ఈ కొత్త నిబంధనలు అమలులోకి రానున్నాయి. ప్రస్తుతం యుఎఇ చట్టాల ప్రకారం.. అత్యాచార కేసుల్లో దోషిగా తేలితే జీవితఖైదు విధిస్తారు. అదే బాధితురాలు 18 యేళ్లలోపు అమ్మాయి లేదా దివ్యాంగురాలైతే నేరస్థులకు మరణశిక్ష వేస్తారు.

# అంబానీ డీప్‌ఫేక్ వీడియో వైరల్..కేటుగాళ్ల వలలో డాక్టర్



**ముంబయి,జూన్ 21:** స్టాక్ మార్కెట్ పెట్టుబడులతో పెద్ద మొత్తంలో లాభం అంటూ ఆన్‌లైన్ మోసగాళ్లు విసిరిన వలలో ఒక డాక్టర్ చిక్కుకున్నాడు. ముంబై స్టాక్ మార్కెటింగ్ ట్రేడింగ్ గురించి పెద్దగా పరిచయం లేకపోయినా.. అధిక రాబడి ఆశించి దానిలో పెట్టుబడులు పెట్టేందుకు పలువురు ఆసక్తి చూపుతున్నారు. దీనిని ఆసరాగా చేసుకొని మోసగాళ్లు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారు. అందుకు కృత్రిమ మేధ సాంకేతికను వినియోగిస్తున్నారు. డీప్‌ఫేక్ వీడియోలతో అమాయకులను బుట్టలో వేసుకుంటున్నారు. ఈ తరహాలో భారత ప్రముఖ పారిశ్రామిక వేత్త ముఖేశ్ అంబానీ డీప్‌పేక్ కారణంగా ఓ వైద్యుడు మోసపోయారు. మహారాష్ట్రలోని అంధేరికి చెందిన డాక్టర్ పాటిల్‌కు ఇన్‌స్టాగ్రాం ఖాతా లక్ష్యంగా ఒక వీడియో దర్శనిమిచ్చింది. రాజీవ్ శర్మట్రేడ్ గ్రూప్, దానికి చెందిన బీఎస్ఎఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అకాడమీలో పెట్టుబడులు పెడితే భారీ రిటర్న్ వస్తాయిని పేర్కొంది. ఆన్‌లైన్‌లో ఆ సంస్థ గురించి వెతికితే ముంబయి, లండన్‌లో దాని కార్యాలయాలు ఉన్నట్లు ఆయనకు కనిపించింది. దాని గురించి ముకేశ్ అంబానీయే ప్రచారం చేసినట్టు ఉండడంతో ఆయనకేటుగాళ్ల కుట్రలో చిక్కారు. దాంతో ఆయన ఏడు లక్షల రూపాయలను 16 బ్యాంక్ ఖాతాలకు పంపించారు. చెప్పినట్టుగా ట్రెండింగ్ వెబ్‌సైట్‌లో భారీ లాభాలు కనిపించాయి. దాంతో ఆ డబ్బును విత్‌డ్రా చేసుకుందామని ప్రయత్నించగా సాధ్యం కాలేదు. అప్పటికే తాను మోసపోయాన్న విషయంపాట్‌కు అర్థం కాలేదు. పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేశారు. అప్పుడే మోసగాళ్ల డీప్‌ఫేక్ టెక్నాలజీ వాడాడని బయటపడింది. సదు ఖాతాల అక్రమ లావాదేవీలను బ్లాక్ చేసేలా బ్యాంకులకు పోలీసులు ఆదేశాలిచ్చారు. ఈమధ్యకాలంలో సెలబ్రిటీల డీప్‌పేక్ వీడియోలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఈ మార్ఫింగ్ వీడియోలపై ప్రముఖుల నుంచి ఆందోళన వ్యక్తమవుతోంది.

ఓ గేమింగ్ యాప్‌నకు సచిన్ తెండూల్కర్ ప్రచారం చేస్తున్నట్లు గతంలో ఒక వీడియో వైరల్ అయింది. ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి కూడా వాటి బారిన పడ్డారు. ట్రెండింగ్ యాప్‌లకు ఆయన ప్రచారం చేస్తున్నట్లు వీడియోలు చక్కర్లు కొట్టాయి. డీప్‌ఫేక్‌పై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతున్న నేపథ్యంలో కేంద్రం దీనిపై చర్యలు చేపట్టింది. ఈ నకిలీ వీడియోల వ్యాప్తిని నిలువరించేందుకు కొత్త మార్గాలను సిద్ధం చేస్తోంది.

# జూన్‌టీంత్ వేడుకలపై కాల్పులు: మృతులు15 మంది

## అనేకమందికి గాయాలు



**ఆక్లాండ్, జూన్ 21:** అక్రమంగా నిర్వహిస్తున్న సైడ్‌షోలో జరిగిన ఆకస్మిక కాల్పుల్లో 15 మంది వరకూ చనిపోయినట్లు కాలిఫోర్నియా పోలీసులు తెలిపారు. గురువారం జూనెటీంత్ వేడుకల్లో ఈ కాల్పులు జరిగాయని అనేకచోట్ల 50కిపైగా ఉన్న బుల్లెట్ డొల్లలను స్వాధీనంచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఒకరికంటే ఎక్కువ మంది ఈ కాల్పుల్లో పాల్గొన్నారని అన్నారు. లేక్‌మెర్రిట్ ప్రాంతంలో జరిగిన ఈ కాల్పుల్లో 15 మంది వరకూ చనిపోగా మరికొందరు తీవ్రంగా గాయపడినట్లు పోలీసులు తెలిపారు. అయితే నిందితులకోసం గాలిస్తున్నామని, ఇప్పటివరక ఎలాంటి అరెస్టులు లేవని పోలీసులు ధృవీకరించారు. రెండురోజులముందునుంచే సుమారు 20 వాహనాలు, అన్ని వాతావరణా ల్లోను నడిచే వాహనాలు, డర్ట్ బైకులు రాత్రి 8.15 గంటల ప్రాంతంలో అక్కడకు చేరుకు న్నాయని, ఈ సరస్సుకు ఉత్తరం వైపున సైడ్‌షో ప్రారంభించారని, జూన్‌టీంత్ వేడుకలుగా చెప్పుకునే ఈ వేడుకలకు సుమారు ఐదువేలమందికిపైగా హాజరయ్యారు. వీధుల్లో రెచ్చిపోయి వాకోవర్లు చేయడంఈ వేడుకల్లో కీలకంగా ఉంటుంది. వందలాదిమందిప్రేక్షకులు కూడా ఉత్సాహంగా ఈ వేడుకలు చూసేందుకు వస్తారు. అన్ని డైరెక్షన్లలోను కార్లను బ్రేక్‌చేసి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కూడా కలిగి స్తుంటారు. ఓక్లాండ్ పోలీస్ చీఫ్ ఫ్లాయిడ్ మిచెల్ మాట్లాడుతూ సైడ్‌షో వాహనం పక్కనుంచే ఒక వ్యక్తి వెళ్లాడని, వెనువెంటనే అనేకమంది అక్కడకు చేరుకుని ఆతనిపై దాడిచేసారని, ఈ దాడుల్లో పరస్పరం బాధితులకు తీవ్ర గాయాల యినట్లు తెలిపారు. అందరినీ ఆసుపత్రికి తరలించామన్నారు. ఈగుంపులో కొందరు పోలీస్ అదికారులపైనా దాడులకు దిగారు. ఒక అధికారిపై దాడిచేస్తున్నందుకు ఒక మహిళను కస్టడీలోకి తీసుకున్నామని, తుపాకీ గాయాలు తగిలిన మరొక బాధితుడికి పోలీస్ అధికారి ఫస్ట్ ఎయిడ చేస్తుండగా దాడులుచేసారన్నారు. ఇపుడు డిటెక్టివ్‌లు సోషల్‌మీడియాలో తనిఖీద్వారా షూటర్ల గుర్తింపును రాబడుతున్నట్లు మిచేల్ తెలిపారు. తుపాకీ కాల్పుల్లో ఒక యువకుడికి తీవ్ర గాయాలయ్యాయని, వీరంతా సుమారు 20 నుంచి 30 ఏళ్లలోపు వారేనన్నారు. కొందరికి వేళ్లు తెగి పడి తీవ్రగాయాలయ్యాయని, మరికొందరికి స్వల్పస్థాయిలో బుల్లెట్ గాయాలయ్యాయన్నారు. 1865లో బానిసలుగా ఉన్న టెక్సాస్‌లోని గాల్వెస్టాన్‌ప్రాంతంలో వీరికి విముక్తిని ప్రసాదించడంతో స్వేఛ్చ లభించిందన్నారు. ఆనాటి అధ్యక్షుడు అబ్రహాం లింకన్ బానిసత్వానికి విముక్తిని ప్రకటించడంతో టెక్సాసల్‌లోని గాల్వెస్టన్‌నుంచి ముందుగా విడుదలయ్యారు. అందువల్లనే 19వ తేదీని ప్రతి ఏటా జూన్‌టీంత్‌గా పేర్కొంటూ వేడుకలు చేసకుంటారు. ఆరోజును అమెరికాలో 202నుంచి ఫెడరల్ హాలిడేగా ప్రకటించారు. అందరూ ఆరోజుపనులు మానేస్తారు. విద్యార్థులు స్కూళ్లు, కాలేజిలకు వెళ్లరు. వీధుల్లో వేడుకలు జరుపకుంటారు. కచేరీలు, ఇతర నృత్య ప్రదర్శనలు, కార్లరేసింగ్‌లు, బైక్‌రేసింగ్‌లు వంటి వాటితో ఉత్సాహంగా గడుపుతారు. 2021లో ఇదే తరహా వేడుకలో లేక్ మెర్రిట్‌ప్రాంతంలోనే జరిగింది. ఆనాటి వేడుకల్లో కూడా ఇలాగే కాల్పులు జరిపారు. 22 ఏళ్ల శాన్‌ఫ్రాన్సిస్కో వ్యక్తి చనిపోయాడు.

# మధుమేహం,బరువుతగ్గేందుకు నకిలీమందుల జోరు

## ప్రపంచ దేశాలను హెచ్చరించిన డబ్ల్యుహెచ్‌ఒ

**న్యూఢిల్లీ,జూన్ 21:** ప్రపంచ వ్యాప్తంగా మధుమేహం నివారణ, బరువు తగ్గేందుకు వాడుకలోకి వస్తున్న మందులపై జాగ్రత్తలు తీసుకోవాలని ప్రపంచ ఆరోగ్యసంస్థ హెచ్చరికలు జారీ చేసింది. ఇలాంటి నకిలీ, బోగస్ మందులవల్ల ప్రాణహానికూడా ఉంటుందని అప్రమత్తం చేసింది. 2022 నుంచి కూడా అనేక రకాలుగా నకలీ మందులు వస్తున్నాయని నోవో నార్డిస్క్ వెగావీ,ఓజెంపిక్ వంటివి అన్ని భౌగోళిక ప్రాంతాలకు సైతం విస్తరించాయని, వీటిపట్ల అప్రవత్తంగా ఉండాలని సూచించింది. టైప్‌టు డయాబెటిస్ కోసం ఎక్కువగా స్కిన్నీ జాబ్, ఓజెంపిక్ వంటివి వినియోగిస్తున్నారన్నారు. అనేక దేశాల్లో ఇలాంటి నకిలీ మందులు వినియోగంలో ఉన్నాయని డబ్ల్యు హెచ్ఒ హెచ్చరించింది. వీటి వినియోగంతో ప్రాణహాని తప్పదన్నారు. ఔషధ తయారీ సంస్థ ఎలి లిల్లీ అండ్‌కో కూడా ఈ మందుఎల వినియోగంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. సోషల్‌మీడియా పోస్టులద్వారాను, ఆన్‌లైన్ విక్రయాలద్వారా ఈ నకిలీ మందులు విరివిగా వినియోగంలోకి వచ్చాయన్నారు. టీఇర్జేపాటైడ్, మౌన్‌జారో, జప్‌బౌండ్ వంటివి విరివిగా వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఆఫ్‌లేబుల్ చికిత్సలు, వైద్యవిధానాలు ఆరోగ్యానికి హేతుబద్ధం కాదని ఎలీ లిల్లీ హెచ్చరించింది. ఈ మందులు తీవ్రస్థాయి వ్యాధులకు వాడేవి అయినా కాస్మెటిక్ పద్ధతిలో బరువు తగ్గేందుకు ఆమోదించలేదన్నారు. వీటికి అవసరమైన మందులు కేవలం తమ కంపెనీ మాత్రమే తయారుచేస్తోందన్నారు. అంతేకాకుండా తాముఎప్పుడూ కూడా టిరజ్జేపటైడ్ ఔషధాన్ని ఫార్మసీలు, వెల్‌నెస్ సెంటర్లు, ఆన్‌లైన్ రిటైలర్లకు పంపిణీచేయలేదని ఇండియానాపోలిస్ కేంద్రంగా ఉన్న కంపెనీ వెల్లడించింది. ఇలాంటి మందుల వినియోగం ఎప్పటికీ అనర్థమేనని స్పష్టంచేసింది. డబ్ల్యుహెచ్ఒ అసిస్టంట్ డైరెక్టర్‌జనరల్ మాట్లాడుతూ హెల్త్‌కేర్ వృత్తినిపుణులు,సంబంధిత క్రమబద్ధీకరణ అధి కారయంత్రాంగం,ఇలాంటి నాసిరకం, కల్తీమం దుల బ్యాచ్‌లపైజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# మహేశ్‌రౌత్‌కు రెండు వారాల తాత్కాలిక బెయిల్ మంజూరు చేసిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, జూన్ 21:** ఎల్గార్ పరిషద్-మావోయిస్టు సంబంధాల కేసులో నిందితుడైన మానవ హక్కుల కార్యకర్త మహేశ్‌రౌత్‌కు సుప్రీంకోర్టు శుక్రవారం రెండు వారాల తాత్కాలిక బెయిల్ మంజూరు చేసింది. మహేశ్‌రౌత్



తన బామ్మ అంత్యక్రియల తర్వాత జరిగే కార్యక్రమాలకు హాజరయ్యేందుకు గాను సుప్రీంకోర్టు ఈ వెసులుబాటు కల్పించింది. న్యాయమూర్తులు విక్రమ్‌నాథ్, ఎస్‌వీఎస్ భట్టిలతో కూడిన వెకేషన్ బెంచ్.. నిందితుడు రౌత్‌కు తాత్కాలిక బెయిల్ మంజూరు చేస్తూ ఈ నెల 26 నుంచి ఈ తాత్కాలిక బెయిల్ అమలులోకి వస్తుందని, వచ్చే నెల 10న కోర్టు ఎదుట లొంగిపోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కేసులో నిందితుడైన మహేశ్‌రౌత్ తన బామ్మ కర్మకాండ కార్యక్రమాలు ఈ నెల 29-30, జూలై 5-6 తేదీల్లో జరగనున్నాయని, ఆ కార్యక్రమాలకు హాజరయ్యేందుకు తాత్కాలిక బెయిల్ కోరుతూ దాఖలు చేసుకున్న దరఖాస్తును పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు బెంచ్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నిందితుడు మహేశ్‌రౌత్ ఈ నెల 26న జైలు నుంచి విడుదల కావాలని, అలాగే రెండు వారాల వ్యవధి పూర్తి కాగానే వచ్చే నెల 10న కోర్టులో లొంగిపోవాలని పేర్కొన్నారు.

# మరో సమరానికి సిఇసి కసరత్తు

## జమ్ముకాశ్మీర్ సహా 3 రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు



**న్యూఢిల్లీ, జూన్ 21:** జమ్ముకశ్మీర్‌తో పాటు హర్యానా, ఝార్ఖండ్, మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నాహాలు మొదలుపెట్టింది. ఆగస్టు 20 నాటికి ఓటర్ల సవరణ ప్రక్రియ పూర్తి చేసి తుది జాబితాను ప్రకటించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆయా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంత ప్రధాన ఎన్నికల అధికారులకు మార్గదర్శకాలు జారీ చేసింది. ఎన్నికలను సమర్థంగా నిర్వహించేందుకు వీలుగా అవసరమైనచోట కొత్తగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ప్రక్రియ జూన్ 25 నుంచి ప్రారంభమవుతుందని ఇసి వెల్లడించింది. జులై 1 నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించనున్నట్లు స్పష్టం చేసింది. జులై 25న ఓటర్ల ముసాయిదా జాబితాను ప్రకటిస్తామని, ఆగస్టు 9 వరకు అభ్యంతరాలను స్వీకరించిన అనంతరం షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 20న తుది జాబితా విడుదల చేస్తామని పేర్కొంది. 2018లో జమ్ముకశ్మీర్ అసెంబ్లీ రద్దయిన తర్వాత నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ జరిగింది. ఆ తర్వాత అక్కడ అసెంబ్లీ ఎన్నికలు జరగడం ఇదే తొలిసారి. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలో జమ్ముకశ్మీర్ ఓటర్ల నుంచి విశేష స్పందన వచ్చింది. ఈ క్రమంలో ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని విస్తృతం చేయాలని ఇసి నిర్ణయించింది. అర్హులైన ప్రతిఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అక్కడి అధికారులను ఆదేశించింది. మరోవైపు హర్యానా అసెంబ్లీ గడువు నవంబర్ 26, ఝార్ఖండ్ అసెంబ్లీ గడువు జనవరి 5, 2025తో ముగియనుంది. ఈ నేపథ్యంలో వీటన్నింటికీ ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం భావిస్తోంది. మరోవైపు ఎన్నికలు జరగబోయే రాష్ట్రాల ఉన్నతాధికారులతో ఇసిఐ వారం రోజుల్లో సమావేశం కానుంది.



బంగ్లా ప్రధాని షేక్ హసీనా శుక్రవారం ఢిల్లీ వచ్చిన దృశ్యం

# ఢిల్లీ హైకోర్టులో కేజ్రీవాల్‌కు చుక్కెదురు

## ట్రయల్‌కోర్టు బెయిల్‌పై స్టే ఇచ్చిన హైకోర్టు సింగిల్ బెంచ్

**న్యూఢిల్లీ, జూన్ 21:** మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్‌కేసులో అరెస్టు అయిన ఢిల్లీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురయింది. ఈకేసులో ఆయనకు సాధారణ బెయిల్ మంజూరుచేస్తూ ట్రయల్‌కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను ఢిల్లీ హైకోర్టు నిలిపివేసింది. తమ నిర్ణయాన్ని ఈనెల 25వ తేదీ వెల్లడిస్తామని హైకోర్టు సింగిల్ బెంచ్ న్యాయమూర్తి జస్టిస్ సుధీర్‌కుమార్‌జైన్ ప్రకటించారు. అప్పటివరకూ దిగువకోర్టు బెయిల్‌పై స్టే ఉత్తర్వులిస్తున్నట్లు సింగిల్‌జడ్జి హైకోర్టు బెంచ్ ఉత్తర్వులు జారీచేసింది. మద్యం కుంభకోణం కేసులో కేజ్రీవాల్‌కు ముందురోజు సాయంత్రమే రెగ్యులర్ బెయిల్ లభించింది. లక్ష వ్యక్తిగత బాండు సమర్పించిన తర్వాత ఆయన్ను విడుదలచేయవచ్చని న్యాయమూర్తి ఆదేశించారు. విచారణకు ఆటంకం కలిగించకూడదని సాక్షుల్ని ప్రభావితం చేయకూడదని కేజ్రీవాల్‌పై ఆంక్షలు విధించారు. ఎప్పుడు అవసరం అయినా కోర్టుకు హాజరయి విచారణకు సహకరించాలని ఆదేశించారు. ఈ తీర్పుపై పైకోర్టులో అప్పీలు చేయడానికి వీలుగా 48 గంటలపాటు పక్కనపెట్టాలని ఈడీచేసిన వినతిని ట్రయల్‌కోర్టు తిరస్కరించింది. ఈ క్రమంలో శుక్రవారం ఆయన జైలునుంచి విడుదలకావాల్సి ఉండగా ఈడీ హైకోర్టును ఆశ్రయించింది. ట్రయల్‌కోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఈడీ పిటిషన్ దాఖలు చేసింది. బెయిల్‌ను వ్యతిరేకించేందుకు మాకు సరైనఅవకాశం రాలేదని, వెకేషన్‌కోర్టు మా వాదనలు వినిపించేందుకు సరైన సమయం ఇవ్వలేదని ఈడీ తరపున అసిస్టెంట్ జనరల్ ఎస్వీరాజు తన వాదనలు వినిపించారు. ట్రయల్ కోర్టు ఉత్తర్వులపై స్టే విధించి తమ పిటిషన్‌పై అత్యవసర విచారణచేపట్టాలని అభ్యర్థించారు. దీనిపై శుక్రవారమే విచారిస్తామని, అప్పటివరకూ ట్రయల్ కోర్టు బెయిల్ ఉత్తర్వులను అమలు చేయవద్దని ఆదేశాలు జారీచేసింది. దీనితో కేజ్రీవాల్‌ప్రస్తుతానికి జైలునుంచి విడుదలయ్యే అవకాశం లేకుండాపోయింది. ఎఎస్‌జి రాజు తన వాదనలు వినిపిస్తూ ఈడీ ఇప్పటికే ఆప్ లిక్కర్ కుంభకోణంలో వచ్చిన ముడుపులను గోవా అసెంబ్లీ ఎన్నికల్లో వినియోగించిందని, 45 కోట్లువాడినట్లు ఆధారాలు కూడా చూపించామని తెలిపారు. అయితే దిగువకోర్టు వీటిని కొట్టివేసిందని,100 కోట్లు కిక్‌బ్యాక్స్ డిమాండ్‌పైనా కూడా పిటిషన్ కొట్టివేసిందని చెప్పారు. రాజ్యాంగ పదవిలో ఉంటే బెయిల్‌కు అర్హత ఉన్నట్లేనా దీన్ని బట్టిప్రనతి మంత్రి కూడా బెయిల్ ఇచ్చే పరిస్థితి వస్తుందని, ఇకపై ఇలాంటి పరిస్థితి రాకుండా ఇలాంటి ఉత్తర్వులు రాకుండా కట్టడి చేయాల్సిన అవసరం ఉందని రాజు తెలిపారు.



కేజ్రీవాల్ తరపున న్యాయవాది అభిషేక్‌మను సింఘ్వి మాట్లాడుతూ ఒక్కపైసాను కూడా గుర్తించి నట్లు ఆధారాలు చూపించలేక పోయారన్నారు. ఈడీ వైఖరి పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, నిందితుడిని ఎలాంటి ఆధారాలు, సాక్ష్యాలులేకుండా నిరంతరం జైలులో ఉంచకూడదని వాదించారు. వండర్‌లాండ్‌లో గ్రహాంతర వాసులున్నట్లుగా ఈడీ తన సొంత వక్రబుద్ధితో వెళుతోందన్నారు. ఈడీ తన వాదనలోని ప్రతి అంశాన్ని కూడా పక్షపాతంతోనే చూస్తోందని ఆవైఖరే దిక్కుమాలినదని వాదించారు. ఢిల్లీ సీఎం తరపున వాదించిన సీనియర్ న్యాయవాది విక్రమ్‌చౌదరి మాట్లాడుతూ ఈడీ వైఖరి అత్యంత తీవ్రంగా ఉన్నదని, ఈడీ ప్రస్తావించిన అన్ని అంశాలను పరిగణనలోనికి తీసుకున్న తర్వాతనే ట్రయల్‌కోర్టు బెయిల్ మంజూరు చేసిందని గుర్తుచేసారు.

**వెబ్‌సైట్‌లో అప్‌లోడ్‌కాకుండానే అప్పీలుకు ఎలా వెళ్తారు?:** కాగా ఢిల్లీ ట్రయల్‌కోర్టు ఇచ్చినబెయిల్ ఉత్తర్వులు ఇంకా వెబ్‌సైట్‌లో అప్‌లోడ్‌కాకుండానే ఈడీ అధికారులు ఎలా సవాల్ చేస్తారని ప్రశ్నించారు. ట్రయల్‌కోర్టు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ కాకుండానే అప్పీలుచేసారని ఇది ఎలా సాధ్యమని, పూర్తి నియంతృత్వంతో హద్దులు దాటి వ్యవహరిస్తున్నారని కేజ్రీవాల్ సతీమణి సునీతా కేజ్రీవాల్ ఆరోపించారు. సీఎం స్థాయిలో ఉన్న కేజ్రీవాల్‌ను ఉగ్రవాదిలాచూస్తున్నారని, హైకోర్టు న్యాయం చేస్తుందనే ఆశిస్తున్నట్లు తెలిపారు.

# యుఎస్‌లో గ్రాడ్యుయేట్ అయితే నేరుగా గ్రీన్‌కార్డు

## మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనూహ్య ప్రతిపాదన

**మియామీ, జూన్ 21:** అమెరికా కళాశాలల నుంచి గ్రాడ్యుయేట్ అయిన విదేశీ విద్యార్థులకు నేరుగా గ్రీన్‌కార్డు ఇవ్వాలని మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించారు. కంపెనీలు విదేశాల నుంచి ప్రతిభావంతులను నియమించుకోవడంపై మీ ప్రణాళికలేమిటని ఓ ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్నకు ఆయన పైవిధంగా సమాధానమిచ్చారు. ఎన్నికల ప్రచారంలో వలస విధానంపై తరచూ విరుచుకుపడే ఆయన నోటి నుంచి ఇలాంటి వ్యాఖ్యలు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. 'కళాశాలల నుంచి గ్రాడ్యుయేట్ కాగానే ఈ దేశంలో ఉండేందుకు వీలుగా డిప్లొమాతోపాటే నేరుగా గ్రీన్‌కార్డు ఇవ్వాలని అనుకుంటున్నారు. అది రెండేళ్లు.. నాలుగేళ్లు.. ఇలా విద్యాభ్యాసం వ్యవధితో సంబంధం లేదు. జూనియర్ కాలేజీలకు కూడా దీన్ని వర్తింపజేయాలని భావిస్తున్నాను' అని ట్రంప్ అన్నారు. తాను అధికారంలోకి వచ్చిన తొలిరోజే దీనిపై దృష్టి సారిస్తానని వెల్లడించారు. కరోనా వైరస్ కారణంగానే గతంలో దీన్ని అమలు చేయలేకపోయానని సమర్థించుకున్నారు. వీసా సమస్యల కారణంగా భారత్, చైనా వంటి దేశాల నుంచి వస్తున్న చాలామంది అమెరికాలో ఉండలేకపోతున్నారని తెలిపారు. వారంతా సొంతదేశాలకు వెళ్లి వేలాది మందికి ఉపాధి కల్పిస్తు న్నారని పేర్కొన్నారు. రెండోసారి అధ్యక్ష పీఠం కోసం బరిలోకి దిగనున్న ట్రంప్ సాధారణంగా ప్రచార కార్యక్రమాల్లో విదేశీ వలస విధానంపై తీవ్రస్థాయిలో



విమర్శలు గుప్పిస్తుంటారు. కానీ, అందుకు భిన్నంగా ఈసారి ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. అక్రమవలస దారులు దేశంలో నిరుద్యోగం, హింస, నేరాలు, వనరుల దోపిడీకి కారణమవుతున్నారని పలు సందర్భాల్లో తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తాను అధికారంలోకి వస్తే వారందరినీ తిప్పి పంపిస్తానని హామీ ఇచ్చారు. అక్రమంగా వలస వచ్చేవారిపైనే తమ దృష్టి ఉంటుందని ట్రంప్ ప్రచార బృందం పలుమార్లు వివరణ ఇచ్చింది. కానీ, ఆయన అధికారంలో ఉన్నప్పుడు చట్టబద్ధ వలసదారులపైనా ఆంక్షలు విధించారు. కుటుంబ ఆధారిత వీసాలు, వీసా లాటరీ విధానంలో మార్పులు చేశారు. 2017లో అధికారం చేపట్టిన వెంటనే 'బై అమెరికన్, హైర్ అమెరికన్' పేరిట ఉత్తర్వులు జారీ చేశారు. అత్యంత నైపుణ్యం గల వారికి మాత్రమే బిజినెస్ వీసాలు జారీ చేసేలా సంస్కరణలు చేపట్టాలని అప్పటి కేబినెట్‌కు సూచించారు. తద్వారా అమెరికన్ల ఉపాధి అవకాశాలను రక్షించాలని పేర్కొన్నారు.

# రెండుమూడునెలల్లోనే మణిపూర్ సమస్యకు పరిష్కారం: సిఎం బీరేన్‌సింగ్

**ఇంఫాల్, జూన్ 21:** మణిపూర్‌లో పూర్తిస్థాయిలో శాంతి నెలకొంటుందని, వచ్చే రెండు మూడు నెలల్లో సాధారణ పరిస్థితులు నెలకొం టాయని రాష్ట్ర ముఖ్యమంత్రి నాంగ్తోంబాం బీరేన్‌సింగ్ పేర్కొన్నారు. 14నెలలుగా కొనసా గుతున్న హింసకు తెరపడుతుందని, కొత్తగా ఏర్పడిన ఎన్డీయే ప్రభుత్వం కేంద్రంలో మణిపూర్‌పై ప్రత్యేక శ్రద్ధచూపిస్తోందని అన్నారు. మణిపూర్ ఇప్పటికే సాధారణ స్థాయికి చేరిందని, వ్యాపారాలు, వాణిజ్యసంస్థలు తెరుచుకుంటు న్నాయని చెప్పారు. హింస అనేది ఈరోజుల్లో అన్నిచోట్లా ఉందని, మణిపూర్‌లో కొంతమేర తగ్గిందని, 14నెలలపాటు రాష్ట్రం ఈ సంక్షోభంలో కొట్టుమిట్టాడిందని, అసలైన హింస కేవలం ఏడు నెలల్లోనే విజృంభించిందని అన్నారు. ఏడునెలలపాటు జరిపిన కృషివల్ల నేడు స్కూళ్లు, వాణిజ్యసంస్థలు తెరుచు కుంటున్నాయని సింగ్ అన్నారు. అంతర్జాతీయ యోగ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఇంఫాల్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. సెక్యూరిటీ సిబ్బంది కొరత కారణంగా ఇప్పటికీ కొన్ని పాకెట్లలో హింస



కొనసాగుతున్నదన్నారు. వారిలో కొందరిని ఎన్నికల విధులకు పంపించామని వారంతా మళ్లీ తిరిగి విధుల్లోకి వస్తే కీలకప్రాంతాల్లో హింస తగ్గుతుందని అన్నారు. రెండుమూడునెలల్లోనే ఈసమస్యకు పరిష్కారం లభిస్తుందని మణిపూర్ సీఎం పేర్కొన్నారు. నరేంద్రమోడీ 3.0 ప్రభుత్వం ఈసమస్యకు అత్యంత ప్రాధాన్యత నిచ్చిందని అన్నారు. ఇప్పటికే హైసెక్యూరిటీ సమావేశం కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అధ్యక్షతన జరిగిందన్నారు. మైన్మార్‌నుంచి శరణార్థుల రాక, డ్రగ్స్ అరాచకం బయటిప్రాంతాలనుంచి వచ్చినవారే మణిపూర్‌లో అశాంతికి కారణమని తమ ప్రభుత్వం వీటన్నింటినీ కట్టడిచేస్తోందన్నారు. ఇప్పటివరకూ ఈ జాతుల వైరం వల్ల 225 మంది చనిపోయారని, 62 వేలమంది నిరాశ్రయులయినట్లు తెలిపారు. మైయిటీ, కుకీజో తెగలమధ్య గత ఏడాది మే 3వ తేదీ నుంచి ఈ హింస ప్రారంభం అయిందని, మధ్య ఇంపాల్‌లోయనుంచి పరిసరాల్లోని కొండప్రాంతాలకు ఎగబాకిందని, అస్సాం సరిహద్దుల్లోని జిరిబాం జిల్లాలో కూడా ఈ ఘటనలు చోటు చేసుకున్నట్లుమణిపూర్‌సీఎం అన్నారు. ప్రస్తుతం సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని పూర్తిస్థాయిలో శాంతియుత వాతావరణం నెలకొనేందుకు మరికొంత సమయం పడుతుందన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వానికి భారీఆదాయం తెచ్చే బ్రూవరీస్ కార్పొరేషన్‌పై దుష్ప్రచారం సహించం

## మంత్రి జూపల్లిని కలిసి వాస్తవాలు వెల్లడించిన ఉద్యోగ సంఘాల నేతలు

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వానికి ప్రతీ ఏటా రూ.40 వేల కోట్ల ఆదాయాన్ని సమకూర్చుతున్న తెలంగాణ బ్రూవరీస్ కార్పొరేషన్‌ను కొందరు వ్యక్తులు అభాసుపాలు చేయాలని ప్రయత్నించడం



విచారకరమని తెలంగాణ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ ఉద్యోగుల సంఘం పేర్కొంది. ఈమేరకు మీడియాను ఆయుధంగా చేసుకుని కొందరు వ్యక్తులు అభాసుపాలు చేయాలని చేస్తున్న కుట్రలపై ఉద్యోగుల సమాఖ్య నేతలు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును తెలంగాణ సచివాలయంలో కలిసి వాస్తవాలను వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ నిబంధనల ప్రకారం తెలంగాణలో, దేశంలో ఏ రాష్ట్రంలోనైనా ఎక్సైజ్ లైసెన్స్ కలిగి ఉన్న మద్యం, బీరు ఉత్పత్తికి సంబంధించిన బ్రూవరీ, డిస్టిలరీ వారికి సంబంధించిన మద్యాన్ని, బీరును సరఫరా చేయాలని భావించినప్పుడు తెలంగాణ ఎక్సైజ్ శాఖ వద్ద ముందస్తుగా అనుమతి తీసుకునఇ తెలంగాణలో ఎగుమతి, దిగుమతి, రవాణా అమ్మకాలకు సంబంధించి టీజీబీసీఎల్ కార్పొరేషన్‌తో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకుని వ్యాపారాన్ని కొనసాగించాల్సి ఉంటుందన్నారు. తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ ప్రస్తుతం అమలులో ఉన్న నిబంధనల ప్రకారం ఐఏఎస్, కంపెనీ సెక్రటరీ, సిఏల ద్వారా ధృవీకరించిన ఒక టెండర్ కమిటీ ఉంటుందనీ, ఆ కమిటీ సిఫారసులు, ప్రభుత్వం నిబంధనలకు అనుగుణంగా మాత్రమే కార్పొరేషన్ అనుమతులు ఇస్తుందని స్పష్టం చేశారు.

కమిటీ సిఫారసులు, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మాత్రమే కార్పొరేషన్ అనమతులు ఇస్తుందనీ, ఆ నిబంధనలను అతిక్రమించి కార్పొరేషన్‌లో ఉన్న ఏ అధికారి కూడా ఉల్లంఘించే అవకాశం లేకుండా నియమ నిబంధనలను రూపొందించడం జరిగిందని స్పష్టం చేశారు.

ఈ మేరకే ఎక్సైజ్ శాఖచే అనుమతులు పొంది తెలంగాణలో బీర్ల అమ్మకాల కోసం సప్లయిర్లు రిజిస్ట్రేషన్ చేసుకుంటారనీ, ఇటీవల కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకున్న ఆయా బ్రూవరీలు ఎలాంటి బీరు అమ్మకాలను చేపట్టలేదనీ, నిర్ణీత విధానాల్ని అనుసరించిన అనంతరమే టీజీ బీబీఎల్ అనుమతులు ఆయా బ్రూవరీస్‌కు అనుమతులు ఇచ్చారని పేర్కొన్నారు. కానీ, వివిధ పత్రికలలో వరుస కథనాలను మంత్రి జూపల్లి ఆదేశానుసారం కొత్తగా ఇచ్చిన అనుమతులన్నింటినీ కార్పొరేషన్ రద్దు చేసిందనీ, పునర్ పరిశీలన కోసం ప్రభుత్వానికి నివేదించిందని స్పష్టం చేశారు. తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ ఉద్యోగుల సంఘం వివరించిన విషయాలపై మంత్రి జూపల్లి సానుకూలంగా స్పందించారు. కార్పొరేషన్ పాత నిబంధనలను మార్చి ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజల ఆకాంక్షలను అనుగుణంగా మంత్రి పదవికి రాజీనామా చేసిన తొలి వ్యక్తిని తానేననీ, ఇదే స్ఫూర్తితో కొత్త ప్రభుత్వానికి సహకారాన్ని అందించాలని కోరారు.

అనంతరం తెలంగాణ ఎక్సైజ్ శాఖ కమిషనర్ ఇ.శ్రీధర్‌ను కలిసి అన్ని పరిస్థితులను వివరించారు. మంత్రి, కమిషనర్‌ను కలిసిన వారిలో ప్రభుత్వ రంగ ఉద్యోగుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి జీవన్, బ్రూవరీస్ కార్పొరేషన్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎం.కాశీనాథ్, ఉపాధ్యక్షుడు శ్యామ్ కుమార్, అడ్వయిజర్ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు సురేందర్, అర్జున్ రావు, స్టేట్ కో ఆర్డినేటర్ మురళీ, మహిళా కార్యదర్శి అంశ, సతీష్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



# సిఎం రేవంత్‌తో కొరియా రాయబారి బృందం భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 21:** సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని రిపబ్లిక్ ఆఫ్ కొరియా రాయబారి హెచ్.ఈ. చాంగ్ జే-బోక్ బృందం కలిసింది. కొరియా బృందం సిఎంను మర్యాద పూర్వకంగానే కలిసినట్లు సిఎం కార్యాలయం తెలిపింది.

# రాష్ట్రంలో పప్పు దినుసుల బోర్డు ఏర్పాటు చేయాలి

## మంత్రి నాగేశ్వరరావు

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త :** ప్రపంచంలోనే విశిష్ట స్థానం ఉన్న తాండూరు కందిపప్పును మరింత ప్రోత్సహించేందుకు అక్కడ పప్పు దినుసుల బోర్డును ఏర్పాటు చేయాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ శుక్రవారం పప్పు దినుసుల సాగుపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ వరి మాగానిలో మొదటి పంట తర్వాత పప్పు దినుసులు సాగు చేపట్టే విధంగా ప్రణాళికను రూపొందిస్తామన్నారు. పప్పు దినుసుల సేకరణలో విధించిన 25 శాతం పరిమితిని 100 శాతానికి పెంచాలని సూచించారు. ఇందువల్ల మార్కెట్లలో తలెత్తే ఒడిదుడుకులను రైతులు తట్టుకోగలరని చెప్పారు. పప్పు దినుసులు సాగు చేసే రైతులకు ఉత్పాదకాలకు ఇచ్చే సబ్సిడీని కూడా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా తమ ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆయిల్ పామ్ సాగులోని ప్రగతిని కేంద్ర మంత్రికి వివరించారు.

# హెచ్‌సిఎస్‌సి ఎవి వాహనాన్ని ప్రారంభించిన కొత్వాల్ శ్రీనివాస్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** జంట నగరాలలో భద్రతను మరింత పెంచేందుకు, నేరాలను గణనీయంగా తగ్గించేందుకు, ట్రాఫిక్‌పై ప్రజల్లో అవగాహన కలిగి ంచేందుకు వాణిజ్యం సాఫీగా సాగేందుకు తనవంతుగా కృషి చేస్తున్న హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (హెచ్‌సిఎస్‌సి) తరపున రూపొందిన అధునాతన ఆడియో, వీడియో వాహనాన్ని సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం నాడు ప్రారంభించారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ రూం వద్ద ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఆయన జెండ ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల్లో నేరాల తగ్గింపుపై పోలీసు శాఖ తరపున అవగాహ న పెంపొందించడంలో హెచ్‌సి ఎస్‌సి ఎంతగానో కృషి చేస్తోందని అన్నారు. ఇదే సమయంలో ప్రజలకు మరింత మెరుగైన జీవనం అందించడంలో కూడా ఈ విభాగం చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన అన్నారు. అపాత్‌కాలంలో భద్రతపై ప్రజలు ఎలా



హెచ్‌సిఎస్‌సి ప్రచారం కోసం కొత్తగా వచ్చిన ఎవి వాహనాన్ని ప్రారంభించిన కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి

మసలుకోవాలనే దానిపై హెచ్‌సిఎస్‌సి అవగాహన కలిగిస్తోందని, ట్రాఫిక్‌కు సంబంధించి ప్రజల్లో చైతన్యం తీసుకు వస్తోందని, మహిళల భద్రత, మహిళా సంక్షేమం విషయంలో పోలీసు శాఖ చేబడుతున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించడం లోనూ కృషి చేస్తోందని కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. దీంతో పాటు అనేక అంశాలపై హెచ్‌సిఎస్‌సి పోలీసు శాఖ తరపున తనవంతుగా ముందు వరుసలో వుం టోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిటీ అదనపు సిపి (శాంతి భద్రతలు) విక్రం సింగ్ మాన్‌తో పాటు హెచ్‌సిఎస్‌సి ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

# ఎస్‌బిఐలో అంతర్జాతీయ యోగా డే



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 21:** అంతర్జా తీయ యోగా దినోత్సవం సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థానిక హైదరాబాద్ కేంద్ర కార్యాలయంలో అధికారులు, సిబ్బంది యోగా నిర్వహించారు. రామకృష్ణ మఠ్ నుంచి యోగా గురు లివంకర్ నెథికర్ యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. యోగా డే సందర్భంగా సిజీఎం రాజేశ్‌కుమార్ మాట్లాడుతూ ప్రశాంతంగా ఆరోగ్యంగా జీవించాలంటే యోగా, ధ్యానం చేయాల్సి ఉంటుందని తెలియజేశారు. స్వీయనియంత్రణకు యోగా ఎంతో ఉపయోగపడుతుదంని, ఆసనాలు ఫిజికల్ ఎక్సైజ్ కాదని, శరీరానికి రిలీఫ్‌ను, మనసుకు శాంతిని ఇస్తుందన్నారు.

# వెకిలి చేష్టలతో ఆర్టీసీ ప్రతిష్టను దిగజార్చొద్దు

## ఎండి విసి సజ్జనార్

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త :** వెకిలి చేష్టలతో టీజీఎస్‌ఆర్టీసీ ప్రతిష్టను దిగజార్చొద్దని ఆ సంస్థ ఎండి విసి సజ్జన్నార్ అన్నారు. లైక్‌లు, కామెంట్ల కోసం చేసే అనాలోచిన పనులను ఇతరులు అనుకరించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. టీజీఎస్‌ఆర్టీసీ బస్సు వస్తుండగా ఒక వ్యక్తి రోడ్డుపై ఉండి అది తనపై నుంచి వెళ్లిన తరువాత లేచి పరుగెత్తే వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇది వైరల్‌గా మారడంతో సజ్జన్నార్ స్పందించారు.

వెకిలి చేష్టలతో ఆర్టీసీ ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేయడం సరికాదనీ సూచించారు. సరదా కోసం చేసే ఎడిటెడ్ వీడియోలు ఇతరకులకు ప్రాణాపాయం కూడా కలిగిస్తాయనీ, ఇలాంటి ఘటనలను టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం సీరియస్‌గా తీసుకుంటుందని హెచ్చరించారు. బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా సజ్జన్నార్ హెచ్చరించారు.

# బోనాల పండుగలో శివసత్తులకు ప్రత్యేక స్థానం

## దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే బోనాల పండుగలో శివసత్తులకు ప్రత్యేక స్థానమున్నదని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. లక్షలాదిగా భక్తులు హాజరయ్యే బోనాల ఉత్సవాలను భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా వైభవోపేతంగా నిర్వహించేందుకు శాయ శక్తులా కృషి చేస్తామని స్పష్టం చేశారు. శుక్రవారం తెలంగాణ సచివాలయంలో ఆషాఢ బోనాల నిర్వహణ నిమిత్తం ఏర్పాటు చేయబోయే ఉత్సవ కమిటీలలో తెలంగాణ శివసత్తుల సంఘం సభ్యులకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ జోగిని కొలిపాక శ్యామల మంత్రి కొండా సురేఖకు వినతిపత్రం సమర్పించారు. ఈ ఆషాఢ బోనాల్లో ప్రజలు శివసత్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వైభవోపేతంగా బోనాల పండుగను నిర్వహించాలనీ, శివసత్తులకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయాలనీ, సుదీర్ఘకాలంగా బోనాల పండుగ వైభవాన్ని ప్రపంచానికి చాటుతున్న తెలంగాణ శివసత్తుల సంఘానికి ప్రభుత్వ గుర్తింపు ఇవ్వాలని చేసిన విజ్ఞప్తికి మంత్రి కొండా సానుకూలంగా స్పందించారు.

# 24 నుంచి అందుబాటులో గ్రూప్-1 స్కాన్డ్ ఓఎంఆర్ షీట్

## కమిషన్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్.. ప్రిలిమ్స్‌కి 3,02,172 మంది హాజరు

## టిజిపిఎస్‌సి కమిషన్ కార్యదర్శి నవీన్‌నికోలస్

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో 563 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్షకి సంబంధించి స్కాన్డ్ ఓఎంఆర్ షీట్‌ను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమికషన్(టీజీపీఎస్‌సీ) అందుబాటులోకి తీసుకురానుంది.

ఈ నెల 24 సాయంత్రం 5 నుంచి కమిషన్ అధికారిక వెబ్‌సైట్ నుంచి అభ్యర్థులు తమ స్కాన్డ్ ఓఎంఆర్ షీట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు కమిషన్ కార్యదర్శి నవీన్ నికోలస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9న రాష్ట్రంలోని 31 జిల్లాల్లో 897 కేంద్రాల్లో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించారు. పరీక్షకి 4,03,667 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 4,03,645 మందికి హాల్ టికెట్లను జారీ చేశారు. వారిలో 3,02,172 మంది ఈ నెల 9న జరిగిన ప్రిలిమ్స్ పరీక్షకి హాజరయ్యారు. గతంలో గ్రూప్-1 పరీక్షల్లో జరిగిక అవకతవకల నేపథ్యంలో ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసులు జరగకుండా ఉండటం కోసం పలు జాగ్రత్తలు తీసుకున్నట్టు తెలిపారు. అభ్యర్థులకి సంబంధించిన ఓఎంఆర్ షీట్‌లో అభ్యర్థి పేరు, తండ్రి పేరు, తల్లి పేరు కూడా ఇచ్చినట్టు తెలిపారు.

# మూతపడనున్న రామగుండం బి విద్యుత్ కేంద్రం

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని రామగుండం బీ థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం త్వరలో మూతపడనుంది. ఉమ్మడి రాష్ట్రంలోనే తొలి వెలుగులు పంచిన ఈ 62.5 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఈ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నిర్మాణం పనులను 1965లో 14.8 కోట్ల రూపాయలతో చేపట్టారు. 1983లో కేవలం 200 మెగావాట్ల సామర్థ్యంతో ఉత్పత్తిని ప్రారంభించిన ఈ కేంద్రం దశలవారీగా విస్తరణ చేయడంతో 2600 మెగావాట్లకు చేరుకోవడంతో దక్షిణాది రాష్ట్రాలకు విద్యుత్ సరఫరా చేస్తోంది. అయితే బీ థర్మల్ యూనిట్ జీవిత కాలం 50 ఏండ్లే అయినా ప్లాంట్ ఏర్పాటు చేసి 59 సంవత్సరాలు కావడంత తరచూ సమస్యలు వస్తున్నాయి. ఇదే సమయంలో ప్లాంట్ల నిర్వహణ భారం కూడా భారీగా పెరిగింది. బాయిలర్, ట్రాన్స్‌ఫార్మర్, టర్బయిన్స్, మిల్స్ తదితర విభాగాల్లో తరచూ సాంకేతిక సమస్యలు ఉత్పన్నం కావడంతో విద్యుత్ ఉత్పత్తికి తరచూ నిలిచిపోతోంది. బాయిర్లలో ఇటీవల తలెత్తిన సాంకేతిక సమస్యలతో విద్యుత్ ఉత్పత్తి అప్పటి నుండి నిలిచిపోయింది. దీంతో ఈ ప్లాంట్‌ను మూసివేసే ఆలోచనలో విద్యుత్ శాఖ అధికారులు ఉన్నట్లు సమాచారం.

# ఎసిబి వలలో సూరారం సిఐ

## లక్ష రూపాయలు లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం

**హైదరాబాద్ (జీడిమెట్ల), జూన్ 21, ప్రభాతవార్త:** సైబరాబాద్ కమిషనరేట్ పరిధి సూరారం పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం సాయంత్రం ఏసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. భూమి విషయంలో ఓ వ్యక్తి లంచం డిమాండ్ చేసి లక్షరూపాయలు తీసుకున్న సిఐ ఆకుల వెంకటేశం ఏసిబి అధికారులకు పట్టుబడ్డారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం..కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారంకు చెందిన రత్నాకరం సాయిరాజు తన భూమిలో పనులు చేసుకోనుటకు గాను సిఐ వెంకటేశం రూ,5లక్షలు లంచంగా డిమాండ్ చేశారు. కొద్దిరోజుల క్రితం సాయిరాజు మీద రౌడీషీట్ తెరవకుండా ఉండేందుకుగాను రూ,2లక్షల రూపాయలు సిఐ తీసుకున్నట్లు తెలిపారు. మరలా భూమి విషయంలో రూ,5లక్షల డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసిబి అధికారులను ఆశ్రయించాడు. శుక్రవారం సాయంత్రం సాయిరాజు రూ,1లక్ష రూపాయలను లంచంగా సిఐ వెంకటేశం ముట్టజెప్పారు. ఏసిబి అధికారులు దాడులు



లంచంగా తీసుకున్న నగదుతో సిఐ వెంకటేశం

చేయగా సిఐ సంబంధించిన బెడ్‌పై ఉన్న పిల్లో, బెడ్‌షీట్ కింద లక్ష రూపాయలు లభించారు. రసాయన పరీక్షలో నిర్ధారణ కాగా నగదును స్వాధీనం చేసుకొని సిఐ అరెస్ట్ చేసి నాంపల్లి ఏసిబి అడిషినల్ స్పెషల్ జడ్జ్ వద్ద హాజరు పరచనున్నట్లు పేర్కొన్నారు.

# సింగరేణిలో రాష్ట్ర వాటా 51 శాతం

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** సింగరేణిలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై సిబీఐ విచారణ కోరే దమ్ముందా? అంటూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సీబీఐ విచారణ జరిపితే గత ప్రభుత్వ నిర్వాకాలతోపాటు సింగరేణి దుస్థితికి కారకులెవరో తేలిపోతుందన్నారు. సింగరేణిని ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించిన తరువాత కూడా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మళ్లీ తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజల్లో అయోమయం సృష్టిస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం లేకుండా కేంద్ర ప్రభుత్వం సింగరేణిని ప్రవేటీకరణ చేయడం అసాధ్యమని స్పష్టం చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు కరీంనగర్‌లోని ఇంగ్లీష్ యూనియన్ స్కూల్ మున్సిపల్ గ్రౌండ్‌లో నిర్వహించిన యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ కృషి వల్లే అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకుంటున్నమన్నారు. 2014లో ఐక్య రాజ్యసమితిలో మోదీ మాట్లాడుతూ.. యోగా దినోత్సవాన్ని అంతర్జాతీయ దినోత్సవంగా ప్రకటించాలని ప్రతిపాదించడం వల్లే గత పదేళ్లుగా జూన్ 21 రోజు అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నామని చెప్పరు. అన్ని రోగాలకు పరిష్కారం యోగా, చిన్నా పెద్ద తేడా లేకుండా క్రమం తప్పకుండా యోగా చేయాలన్నారు. మన శ్రేయస్సుతో పాటు సమాజ శ్రేయస్సు అనే నినాదంతో ఈసారి యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. సింగరేణిపై తప్పుడు ప్రచారంతో ప్రజలను అయోమయయం చేసే కుట్ర జరుగుతుందన్నారు. ప్రధాని మోదీ రామగుండం వచ్చి సింగరేణిని ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారన్నారు. సింగరేణిలో కేంద్రానిది 49 శాతం వాటా మాత్రమే, రాష్ట్రానిది 51 శాతం ఉందన్నారు. అట్లాంటప్పుడు రాష్ట్ర అనుమతి లేకుండా సింగరేణి ప్రైవేటీకరించడం ఎట్లా సాధ్యం? అని ప్రశ్నించారు. సింగరేణి ఈ

**ఏకపక్షంగా ప్రైవేటీకరణ సాధ్యమా?**

**కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి సంజయ్**

దుస్థితికి రావడానికి ప్రధాన కారణం నాటి సీఎం బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అని తెలిపారు. తాడిచర్లలో ఏపీ జోన్ కోకు ఇస్తే... కేసీఆర్ ప్రభుత్వం ప్రైవేట్ వాళ్లకు అప్పగించింది నిజం కాదా? సింగరేణిని పూర్తిగా ప్రైవేటీకరించిందే కేసీఆర్ అని ఆరోపించారు.. ఆయన మూర్ఖత్వపు ఆలోచన వల్ల సింగరేణిని పూర్తిగా దెబ్బతీశారని, తన కుటుంబానికి ఏటీఎంగా మార్చుకున్నారన్నారు. కాంగ్రెస్ నేత మాట్లాడుతూ.. తప్పనిసరిగా సింగరేణిపై సీబీఐ విచారణ జరపాలని కేంద్రానికి లేక రాస్తామని చెప్పారన్నారు. ఆ మాటకు కట్టుబడి లేఖ రాసే దమ్ముందా? అని ప్రశ్నించారు.



# ఎల్‌ఐసిలో యోగా దినోత్సవం

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని హైదరాబాద్ ఎల్ఐసీ జోనల్ ట్రైనింగ్ సెంటర్‌లో జరిపారు. ఈ సందర్భంగా శుక్రవారం స్వయం మరియు సమాజం కోసం యోగా అనే లక్ష్యంతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎం జిబివి రామయ్య మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం పట్ల అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రతీ వ్యక్తి రోజు వారీ అభ్యాసానికి మద్దతు ఇవ్వడానికి యోగా అవసరం ఉందని చెప్పారు. అన్ని వయసుల వారు యోగాను సులభంగా అనుసరించవచ్చని తెలిపారు. ఈ యోగా శిబిరంలో సీనియర్ అధికారులు థామస్, రాజీబ్ బిస్వాస్, మధుసూధన్, ప్రమోదకుమర్ సాహూ, శరవణన్ పాల్గొన్నారు. అలాగే ఇందిరాపార్క్‌లో జరిగిన మరో కార్యక్రమంలో ఎల్ఐసీ ఆధ్వర్యంలో యోగా శిబిరాన్ని నిర్వహించారు.

# మాదిగల ఉనికి లేకుండా చేస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి

## ఆయనను కలుద్దామని వెళ్తే అపాయింట్‌మెంట్ ఇవ్వట్లేదు

## మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు

**హైదరాబాద్,జూన్ 21,ప్రభాతవార్త:** సిఎం మాదిగలను పక్కన పెట్టి వారి ఉనికి లేకుండా చేస్తున్నారని ఇది బాధాకరమని మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మాదిగశక్తి వ్యవస్థాపకులు బొంకూరి సురేందర్ సన్నీ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో " మాదిగ శక్తి సుస్థిర లక్ష్యాలు "అనే కరపత్రాన్ని అవిష్కరించి చర్చించారు.





ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింహులు తదితరులు

ఈసందర్భంగా మోత్కుపల్లి మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీలో మాదిగలకు జరుగుతున్న అన్యాయాలపై చర్చిద్దామని వెళ్లే 6గంటలు వేచిఉన్నా అవకాశం ఇవ్వలేదన్నారు. గతంలో ఎన్టీఆర్ అందరినీ సమానంగా చూశారని కానీ నేటి నాయకులు వివక్ష చూపుతున్నారన్నారు. నల్గొండ జిల్లాలో రెడ్డి రాజ్యం ఉన్న ప్రాంతంలో 30ఏళ్లు ఎంఎల్ఏగా గెలిచిన తనను నేడు పుట్టగతులు లేకుండా నిర్వీర్యం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో మాదిగలు అంటే డబ్బులిస్తే ఓట్లేసేయంత్రాలుగా భావిస్తున్నారని జాతీచైతన్యం కోసం మాట్లాడకపోతే ఎలా అని ప్రశ్నించారు. మాదిగలకు రాజకీయ చైతన్యం లేకుపోవడం వల్లే ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. ఆంధ్రలో కాపులంతా పవన్ కళ్యాన్‌వెంట ఉండటంతో నేడు ఉపముఖ్యమంతరతి అయ్యారని ఇప్పుడు ఆకులానికి విలువ పెరిగిందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి చంద్రబాబును చూసి నేర్చుకోవాలని రాష్ట్రంలో మాదిగలకు క్యాబినేట్‌లో అవకాశం ఇవ్వాలన్నారు. ఈసమావేశంలో ఉస్మానియా అధ్యాపకులు ప్రొఫెసర్ కాశీం, తాళ్ల అజయ్, భూషిపాక గణేష్, మోరే ప్రభాకర్, డాక్టర్ సంజీవ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ని ఆలోచనలు ఉన్నా మౌనంగానే ఉంటా..

## ఆకలి ఉన్నవాళ్లకు అన్నం పెట్టండి.. సెంటిమెంట్‌తో రెచ్చగొట్టకండి

## ఐటిఐఆర్ వస్తే 15 లక్షల మందికి ఉపాధి దొరికేది: జగ్గారెడ్డి

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** 'నాలో ఎన్ని ఆలోచనలు ఉన్నా మౌనంగానే ఉంటాను, 14 నెలల క్రితం రాహుల్‌గాంధీ నాకు ఒకమాట చెప్పారు అందుకే రాజకీయ వ్యవహారాల్లో నేను ఒక పరిధిని పెటు ్టకొన్నాను' అని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ ఐటిఐఆర్ హైదరాబాద్‌కు తెచ్చే వరకు కార్యాచరణ ప్రణాళిక ప్రకటి స్తానని బిజెపి ఎంపిలకు, మంత్రులకు ఆయన హెచ్చరిక చేశారు. బండి సంజయ్ హైదరాబాద్ గడ్డమీద అడుగుపెట్టి ఐటిఐఆర్ తెస్తా అంటే బాగుండేది భాగ్యలక్ష్మి అమ్మవారిని బంగారు దేవాలయం చేస్తా అన్నాడు ఆకలితో ఉన్న వాళ్లకు అన్నం పెట్టు సెంటిమెంటుతో రెచ్చగొట్టకండి అని ఆయన అన్నారు.

ఐటిఐఆర్ కోసం యుపిఏ ప్రభుత్వం అన్ని పర్మిషన్లు ఇచ్చి మంజూరు చేస్తే ఎన్‌డిఏ ప్రభుత్వం దానిని రద్దుచేసిందని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి ఆరోపించారు. తెలంగాణ నుంచి ఎన్నికైన కేంద్రం మంత్రి మండలిలో ప్రాతినిధ్యం వహించిన మంత్రులు ఐటిఐఆర్‌పై చర్చపెట్టలేదని ఆయన విమర్శిం చారు.

రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని గుడులు గోపురాలు తిరుగుతున్నారు తప్ప యువతకు ఏటా 15లక్షల ఉద్యోగాలు కల్పించే ఐటిఐఆర్ సాధించాలనే తపన వీరికి లేదని జగ్గారెడ్డి ఆవేదన చెందారు. హైదరాబాద్ భౌగోళికంగా అత్యంత సురక్షితమైనదని భావించి ఆనాటి యుపిఏ చైర్మన్ సోనియాగాంధీ, మన్మోహన్ సింగ్ ఐటిఐఆర్ మంజూరు చేశారని పదేళ్ళు గడిచినా కిషన్‌రెడ్డి దత్తాత్రేయలు ఆ ప్రతిపాదననే కిల్ చేశారని ఆగ్రహంవ్యక్తచేశారు. తెలంగాణలో కుల వృత్తులకు కూడా ఉపాధి దొరికేది ఈ జ్ఞానం ఎందుకు బిజెపి నేతలకు లేదో అని ఆయన అన్నారు. తెలంగాణలో నాలుగున్నర కోట్ల మంది కుల వృత్తులపై జీవనం సాగిస్తున్నారని ఆయన లెక్కలు చెప్పారు. పార్టీలో చేరికల అంశం సిఎం పరిధిలోని శాసనసభ వ్యవవహారాల్లో నేను జోక్యం చేసుకోను రాజకీయాల వరకు నా పరిధి అని ఆయన అన్నారు. నాకేదైనా ఇబ్బంది ఉంటే రాహుల్‌గాంధీ తనకు చెప్పమని అన్నాడు.. ఆయ న మాటను జవదాటనని జగ్గారెడ్డి అన్నారు.

## మాజీ మంత్రి తలసాని కుటుంబాన్ని పరామర్శించిన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి


మాజీమంత్రి తలసాని కుటుంబాన్ని పరామర్శిస్తున్న శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

**హైదరాబాద్ (కంటోన్మెంట్), జూన్ 21, ప్రభాతవార్త:** మాజీమ ంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పరామర్శిం చారు. ఇటీవల మాజీ మంత్రి తలసాని సోదరుడు తలసాని శంకర్ యాదవ్ మరణించగా శుక్రవారం శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎం.ఎస్. ప్రభాకర్‌రావు మారేడ్‌పల్లి లోని శంకర్‌యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలిపారు.

# ప్రజావాణికి పోటెత్తిన జంటనగరాల జనం

## పలు అంశాలపై అందిన దరఖాస్తులు 575


ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ప్రజల సమస్యలు వింటున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి తదితరులు

**హైదరాబాద్ (బేగంపేట), జూన్ 21, ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన వారితోపాటు జంట నగరాలకు చెందిన వారు వివిధ సమస్యలపై శుక్రవారం జరిగిన ప్రజావాణి కార్యక్ర మానికి ప్రజలు పోటెత్తారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా.చిన్నారెడ్డి పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. వివిధ శాఖలకు చెందిన సమస్యలతో వచ్చిన ప్రజలు చిన్నారెడ్డిని, ప్రజాభవన్ అధికారులను కలిసి వినతిపత్రాలు అందజేసారు. శుక్రవారం నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 575 దరఖాస్తులు అందాయి. వీటిలో రెవెన్యూ సమస్యలకు సంబంధించి 185, హౌసింగ్‌కు సంబం ధించి 64 దరఖాస్తులు, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, పౌర సరఫరాల శాఖలకు సంబంధించి 42 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 191 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.

### వర్శిటీ ఒప్పంద అధ్యాపకులను క్రమబద్ధీకరించాలి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12 యూనివర్శిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరినీ రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ శుక్రవారం ప్రజాభవన్‌లో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా.చిన్నారెడ్డి, నోడల్ అధికారి దివ్యాదేవరాజన్‌ను కలిసి రెగ్యులరేషన్‌కు సంబంధించి వినతి పత్రం అందించారు. ఈ విషయంపై చిన్నారెడ్డి, దివ్యాదేవరాజన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రెగ్యులరేషన్‌కు సంబంధించి సానుకూలంగా ఉన్నారని, త్వరలోనే తీనిపై మిగతా అధికారులతో కూడా చర్చించి సానుకూలంగా ఒకన నిర్ణయం తీసుకొని మీకు న్యాయం చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్శిటీకి సంబం ధించిన కాంట్రాక్టు అధ్యాపకులు డాక్టర్ వేల్పుల కుమార్, డాక్టర్ పల్లాటి నరేష్, డాక్టర్ సీహెచ్ వెంకటేశ్వర్లు, డాక్టర్ చిరంజీవి, డాక్టర్ సత్యం, డాక్టర్ సనత్ ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

### ఫ్రైడ్ ఇండియాలో ప్లాట్లు కొన్నవారికి న్యాయం చేయాలి

బేగంపేట మాతాజీనగర్ సమీపంలోని ఫ్రైడ్ ఇండియా వెంచర్‌లోని బాలాజీనగర్ ప్లాట్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆరు సంవత్స రాల క్రితం తాము ప్లాట్లు కొనుగోలు చేసామని, కొందరు నిర్మాణాలు కూడా చేసుకున్నారని, ఇటీవల జీహెచ్‌ఎంసీ అధికారులు ఇది హుస్సేన్ సాగర్ ఎఫ్‌టీఎల్ స్థలం అని పేర్కొంటూ తమ ఇళ్లను కూల్చివేసారని, నర్సరీ ఏర్పాటు చేసారని, వారిపై తగిన చర్యలు తీసుకొని తమకు న్యాయం జరిగేలా చూడాలంటూ ప్రజావాణిలో బాలాజీనగర్ ప్లాట్స్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు స్వామి, బేగ్, సలీం, మహేందర్, మునీర్ ఖాన్, జయరాం తదితరులు అధికారులను కోరారు.

## లోన్ తీర్చనందుకు పేటిఎం ఏజెంట్ల బరితెగింపు

### బడంగ్‌పేట్ కో-ఆప్షన్ మెంబర్ భర్తకు కత్తితో బెదరింపు

### పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు

**హైదరాబాద్ (సరూర్‌నగర్), జూన్ 21, ప్రభాతవార్త:** తీసుకున్న అప్పును చెల్లించమంటూ ఓ రుణ గ్రహీతను నానా దుర్భాషలాడి పేటిఎం ఏజెంట్లు కత్తితో బెదిరించారు. ఈ సంఘటన హైదరాబాద్ నగర శివార్లలోని మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కో-ఆప్షన్ సభ్యురాలైన సమైక్య జ్యోతి భర్త అయిన గుర్రంగూడ టీచర్స్ కాలనీవాసి ఇరుగండ్ల అశోక్ (34) బడంగ్‌పేట్‌లో నిర్వహిస్తున్న సెకండ్ హోం బేకరీ అభివృద్ధి నిమిత్తం తన భార్య పేరు మీద పేటిఎం సంస్థ నుండి రూ.6 లక్షల లోను తీసుకున్నాడు. లోను మొత్తంలో రూ.1.60 లక్షలు మాత్రమే చెల్లించిన అశోక్ బేకరీకి నష్టాలు రావడంతో మిగతా డబ్బులను వాయిదాల మేరకు చెల్లించలేక పోయాడు.

ఈ నేపథ్యంలో లోన్ డబ్బుల కోసం ఇటీవల రంగంలో దిగిన పేటిఎం ఏజెంట్లు అశోక్‌ను సంప్రదించగా వాయిదాల్లో చెల్లిస్తానని వారికి హామీనిచ్చి నచ్చజెప్పి పంపాడు. అయితే డబ్బుల కోసం శుక్రవారం మధ్యాహ్నం వచ్చిన ఏజెంట్లు బడంగ్‌పేట్‌లోని సురుచి రెస్టారెంట్ వద్ద ఉన్న అశోక్‌ను లోన్ అమౌంట్ కట్టమని బెదిరించారు. డబ్బులు చెల్లించకపోతే చంపేస్తామంటూ వారు నానా బూతులు తిడుతూ కత్తితో బెదిరించి వెళ్ళిపోయారు. దీంతో ఆందోళన చెందిన అశోక్ మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అయితే డబ్బుల రికవరీ కోసం శివగుండే అలియాస్ గురుచరణ్ సింగ్, మహేష్ పవన్, చిరంజీవితో పాటు మరో వ్యక్తి బడంగ్‌పేట్‌కు వచ్చినట్లు పోలీసులకు తెలిసింది. ఈ మేరకు ఇన్స్‌పెక్టర్ కాశీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## తక్షణమే దివ్యాంగుల పెన్షన్ చెల్లించాలి

### ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న మంద కృష్ణమాదిగ

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 21, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం గత యేడాది డిసెంబరు నుంచి దివ్యాంగులకు, ఒంటరి మహిళలు, వితంతువులకు చెల్లించాల్సిన పెన్షన్‌లను తక్షణమే చెల్లించాలని ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షుడు, దివ్యాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈ నెల 25న అన్ని వికలాంగుల సంఘాలతో రాష్ట్ర స్థాయి సమావేశాన్ని నిర్వ హించి ఉద్యమాన్ని చేపడతామని ఆయన హెచ్చరించారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మా ట్లాడుతూ ఎపి ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే ఏప్రిల్ నుంచి దివ్యాంగులకు పెన్షన్ చెల్లించారని, కెసిఆర్ అధికా రంలోకి వచ్చిన ఒక్క నెలలోనే దివ్యాంగులకు పెన్షన్ చెల్లించారని, కాని సిఎం రేవంత్‌రెడ్డి అధికారం లోకి వచ్చి 7 నెలలు గడిచినా వారికి పెన్షన్ చెల్లించకపోవడం మోసం, దగా చేయడమేనని ఆరోపించారు. వికలాంగులకు సంబంధించిన పెన్షన్ డబ్బులు 6,233 కోట్ల రూపాయలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఈ సమావేశంలో దివ్యాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు ఎల్. గోపాల్‌రావు, అందో రాంబాబు, సుజాత సూర్య వంశీ, భవాని చౌదరి, జంగయ్య, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యానికి, ఒత్తిడిలేని జీవనానికి

# ప్రతిఒక్కరు యోగాను ఆచరించాలి

### మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్

### మేడ్చల్‌లో ప్రపంచ యోగా దినోత్సవం

**మేడ్చల్, జూన్ 21, ప్రభాతవార్త:** సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణకు మన పూర్వీకులు అందించిన యోగాను ప్రతి ప్రతి ఒక్కరు ఆచరించి రోగ రహితులుగా జీవించాలని మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ అన్నారు. పతంజలీ యోగ సమితి ఆధ్వర్యంలో మేడ్చల్ పట్టణంలోని ఎంపిడిఓ కార్యలయ ఆవరణలో శుక్రవారం అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీ మాట్లాడుతూ మనిషి జీవితంలో ఎన్ని ఉన్న ఆరోగ్యం సక్రమంగా లేకపోతే అవన్నీ నిరర్థకంగా మారుతాయని అన్నారు. నేడు సమాజంలో డబ్బులు, ఆస్తులు, అంతస్తులు, పదవులు ఉన్నా మనిషికి ప్రశాంతత కరువైందన్నారు. ఉరుకులు పరుగుల జీవితంతో తీవ్ర ఒత్తిడితో మనిషి జీవించి రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు కష్టపడి పని చేసేవారికి రోగాలు రావని చెప్పేవారు కాని నేడు చిన్న. పెద్ద, బీద, గొప్ప అనే తేడా లేకుండా వయస్సు సంబందం లేకుండా ప్రతి ఒక్కరికి రోగాలు వస్తున్నాయని తెలిపారు. శారీరక శ్రమ కరువైన నేటి రోజుల్లో ఆరోగ్య సమస్యలు రాకుండా ఉండ టానికి మనకు పూర్వి కులు అందించిన యోగాను చేయాలని సూచించారు. మినిషి ఆరోగ్యంగ ఉంటేనే దేశం ఆరోగ్యంగా ఉంటుందని, ఆర్థికా భివృద్ధితో పాటు ఆరోగ్య భారత్‌గా మార్చే బాధ్యత అందరిపై ఉందని, భారత్‌దేశం మరో సారి ప్రపంచానికి విశ్వగురువు కావా లన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పది సంవత్సరాల పూర్వమే ప్రదానమంత్రి మోదీ ప్రపంచ యోగా దినోత్సవాన్ని ప్రారంభించడం గర్వకారణమని తెలిపారు. పది సంవత్సరాలుగా మేడ్చల్‌లో ఈ యోగా దినోత్సవాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, మాజీ జడ్పిటిసి శైలజా హరినాథ్, జిల్లా రైతు సమితి మాజీ అధ్యక్షుడు నందారెడ్డి, బిజెపి మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు అంజనేయులు, మాజీ సర్పంచ్ రాజమల్లారెడ్డి, పతంజలీ యోగ సమితి అధ్యక్షుడు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్‌లో నిర్వహించిన యోగా దినోత్సవంలో పాల్గొన్న మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్

## రిజర్వేషన్లపై పాట్నా హైకోర్టు తీర్పును వ్యతిరేకిస్తున్నాం

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, జూన్ 21,ప్రభాతవార్త:** బిహార్ రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బిసి ఈబిసి సామాజిక రిజర్వేష్లు 50శాతం దాటడం సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధమని కాబట్టి బీహార్ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన సామాజిక రిజర్వేషన్లను రద్దు చేస్తున్నట్లు పాట్నా హైకోర్టు తీర్పు ఇవ్వడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిసున్నామని ఇది ముమ్మాటికి బడుగు బలహీనవర్గాల వ్యతిరేక తీర్పు అని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు.

ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వివిధ బిసి కులసంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ న్యాయస్థానాలు వెలువరించే తీర్పులో కూడా వివక్షత ఉంటుందనడానికి పాట్నా హైకోర్టు తీర్పే నిదర్శనమన్నారు. ఎలాంటి గణాంకాలు లేకుండా కమిషన్ సిఫార్సులు లేకుండా రాజ్యాంగానికి విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈడబ్ల్యూఎస్ 10శాతం రిజర్వేషన్లపై అనుకుకూలమైన తీర్పులు ఇస్తున్న కోర్టులు ఇదే సమయంలో బడుగు బలహీనర్గాల విషయాల తీర్పుల్లో మాత్రమే వ్యతిరేకంగా రావడం చాలా అన్యాయం అన్నారు.

## 24 నుంచి బిసి గురుకుల ఉపాధ్యాయుల సర్టిఫికెట్ వెరిఫికేషన్

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గురుకుల ఉపాధ్యాయుల నియామక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన ఎంజెపీ బీసీ గురుకులాల్లో నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు ఈ నెల 24 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నట్టు బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి సైదులు తెలిపారు.

ఈ నెల 24 నుంచి 30 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 10లోని సంత్ సేవాలాల్ బంజారా భవన్‌లో నిర్వహించ నున్నట్లు తెలిపారు.

బీసీ గురుకులాలోలన నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ఈ నెల 24న ఉదయం 10 గంటల నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి హాజరు కావాలని సూచించారు. 24న లైబ్రేరియన్(స్కూల్, జూనియర్ మరియు డిగ్రీ కాలేజీలు), జూనియర్, డిగ్రీ కాలేజీల పీడీలు, డిగ్రీ లెక్చరర్లు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి హాజరు కావాలన్నారు.

## చొప్పదండి ఎమ్మెల్యే సత్యం భార్య ఆత్మహత్య

### భర్తకు ఫోన్‌చేసి ఆఘాయత్యానికి పాల్పడిన రూపాదేవి

### అల్వాల్‌లో అంత్యక్రియలు పూర్తి


ఎమ్మెల్యే సత్యం, రూపాదేవి(ఫైల్)

**హైదరాబాద్ (అల్వాల్), జూన్ 21, ప్రభాతవార్త:** కష్టకాలంలో ఆమె భర్త వెన్నంటి ఉన్నారు. రూపాదేవి ప్రభుత్వ టీచర్‌గా పనిచేస్తూనే రాజకీయంగా ఉన్నతస్థితికి ఎదగాలని భర్తను ప్రోత్సహించారు. రెండు సార్లు పోటీచేసి ఓడి మూడోసారి గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టి కొద్ది నెలలు కాకుండానే ఆమె కనుమరుగయ్యారు. పిహెచ్‌డి చేసిన ఆమె ఇతరులకు దిశానిర్ధేశం చేసే మనస్తత్వం ఉన్న ఆమెను ఆత్మహత్య వైపు నకు ఎందుకు వెళ్లారో అంతు పట్టని ప్రశ్నగా మారింది. కరీంనగర్ జిల్లా చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భార్య రూపాదేవి ఆత్మహత్య చర్చాంశనీయమైంది. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యసించిన సత్యం, రూపాదేవిలది ప్రేమ వివాహం. ఘటనకు సంబంధించి పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చొప్పదండి అసెంబ్లీకి సత్యం ఎన్నికయ్యారు. ఆయన భార్య బాధితురాలు రూపాదేవి రావల్‌కోల్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ టీచర్‌గా పని చేస్తున్నారు. ప్రస్తుతం అల్వాల్, పంచ్‌షీల్ కాలనీ రోడ్డు నెంబరు 12లోని శ్రీచక్ర నిలయం అపార్ట్‌మెంట్ అద్దె ఫ్లాట్‌లో సత్యం దంపతులు ఇద్దరు పిల్లలు యెజిత్, రిషిక శ్రీతో నివాసం ఉంటున్నారు. గురువారం రాత్రి 9.30 గంటలు సమయంలో భర్తకు రూపాదేవి ఫోన్ చేసి తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని చెప్పింది. షాక్‌కు గురైన ఎమ్మెల్యే హుటాహుటిన ఒంటరిగా వాహనంలో హైదరాబాద్‌కు బయలుదేరారు. మూడు రోజులుపాటు అల్వాల్‌లోని ఇంట్లోనే ఉన్న ఆయన అదేరోజు ఉదయం తన నియోజకవర్గానికి వెళ్ళారు. తల్లి భూలక్ష్మీ పిల్లలుతో కొద్ది సేపు ఉండి బెడ్‌రూములోకి వెళ్ళి తలుపులు మూసుకుందని కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యులు గుర్తించి బెడ్‌రూము తలుపులు విరగొట్టి ఆమెను కొంపల్లిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె మరణించినట్లు వైద్యులు స్పష్టం చేయడం జరిగింది. రాత్రి 12 గంటలు సమయంలో ఆసుపత్రికి చేరుకున్న ఎమ్మెల్యే సత్యం భార్యను విగత జీవిగా చూసి సొమ్మిసిల్లి పడిపోయారు. ఆయనతో పాటే ఉన్న రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఓదార్చారు. మాజీ శాసనసభ్యుడు మైనంపల్లి హనుమంతరావు అంత్యక్రియలకు సంబంధించిన వ్యవహారాలను దగ్గర ఉండి చూసుకున్నారు. మానుకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కానాపూర్ ఎమ్మెల్యే వెద్మ బొజ్జు, ప్రభుత్వ విప్‌లు శ్రీనివాస్, లక్ష్మణ్‌లు ఎమ్మెల్యే సత్యం ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కంటోన్మెంట్, టీచర్స్ కాలనీలోని స్వర్గవాటికలో రూపాదేవి అంత్యక్రియలు శుక్రవారం మధ్యాహ్నం జరగగా మంత్రి శ్రీధర్ బాబు ఇతర రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు.

# రిజర్వేషన్లపై బీహార్ హైకోర్టు తీర్పు సుప్రీం తీర్పునకు వ్యతిరేకం

### రాజ్యాంగాన్ని సవరించాలని ఆ రాష్ట్ర సిఎం నితీష్‌కుమార్‌కు ఆర్.కృష్ణయ్య లేఖ

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 21, ప్రభాతవార్త:** బిసి రిజర్వేషన్లు 65 శాతానికి పెంచడాన్ని అభ్యంతరం వ్యక్తం చేస్తూ బీహార్ హైకోర్టు రిజర్వేషన్ల పెంపును కొట్టివేయడం అన్యాయమని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల సందర్భంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకమని ఈడబ్ల్యూఎస్‌కు 10 శాతం రిజర్వేషన్లు కల్పించినప్పుడు సుప్రీంకోర్టు 50 శాతంకు ఉండటం సబబేనని, 50 శాతంకు మించి ఉండవచ్చునని, తీర్పు చెప్పిందని సుప్రీంకోర్టు ఇచ్చిన ఫుల్‌బెంచ్ ఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా బీహార్ హైకోర్టు తీర్పు ఇలా ఇవ్వడం అన్యాయమన్నారు. జనాభా లెక్కలు శాస్త్రీయంగా ఉంటే దాని ప్రకారం రిజర్వేషన్‌లు పంచవచ్చునని ఉత్తరప్రదేశ్‌లోని ఒక కేసు విషయంలో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రధాని నరేంద్రమోదీ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని ఆర్.కృష్ణయ్య కోరారు. బీహార్ సిఎం కేంద్రం లోని ఎన్డీఏ ప్రభుత్వంలో భాగస్వామి అని, రాజ్యాంగాన్ని సవరించి బిసిలకు రిజర్వేషన్‌లు పెంచుతూ రాజ్యాంగ సవరణ చేయాలని కోరా లన్నారు. ఈ మేరకు శుక్రవారం బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌కు ఆర్.కృష్ణయ్య లేఖ రాశారు.

# డిఎస్సీ-2024కు సుమారు 2.79 లక్షల దరఖాస్తులు

### జూలై 17 నుంచి 31 వరకు పరీక్షలు

### ఫిబ్రవరి 29న 11,062 పోస్టులకు జారీచేసిన నోటిఫికేషన్

**హైదరాబాద్, జూన్21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి జారీ చేసిన డీఎస్సీ-2024కి 2లక్షల 79వేల 966 లక్షల దరఖాస్తులు వచ్చాయి. గురువారంతో దరఖాస్తు గడువు ముగిసినప్పటికీ.. శుక్రవారం సాయంత్రం వరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయో తేలింది. సబ్జెక్టు వారీగా, మీడియం వారీగా ఎన్ని దరఖాస్తులు వచ్చాయో అధికారులు వివరాలను వెల్లడించారు. గతంలో 2017లో ఉపాధ్యాయ నియామకాలను అప్పటి టీఎస్‌పీఎస్సీ చేపట్టిన నేపథ్యంలో దరఖాస్తు గడువు ముగిసిన తరువాత సబ్జెక్టుల వారీగా మీడియం వారీగా వివరాలను ప్రకటించింది. కానీ ఈ సారి డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలను విద్యా శాఖనే చేపడుతున్నందున.. డీఎస్సీ దరఖాస్తులను పాఠశాల విద్యా శాఖ అధికారులే స్వీకరించారు. డీఎస్సీ పరీక్షలను జులై 17 నుంచి 31 వరకు నిర్వహించనున్నట్టు ఇప్పటికే పాఠశాల విద్య శాఖ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఇప్పటి వరకు రోజు వారీ షెడ్యూల్‌ను మాత్రం అధికారులు విడుదల చేయలేదు. పరీక్షలకి నెల రోజుల సమయం కూడా లేకపోవడంతో.. పరీక్షల రోజు వారీ షెడ్యూల్ కోసం నిరుద్యోగ అభ్యర్థులు ఎదురు చూస్తున్నారు. డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఫిబ్రవరిలో జారీ చేయగా.. అనంతరం మార్చిలో డీఎస్పీ పరీక్షలను జులై 17 నుంచి 31 వరకు నిర్వహించనున్నట్టు పాఠశాల విద్య శాఖ అధికారులు ప్రకటించారు. అధికారులు ప్రకటించిన పరీక్షల తేదిలకి నెల రోజుల సమయం కూడా లేదు. ఈ నేపథ్యంలో 15 రోజులపాటు నిర్వహించనున్న పరీక్షలకి సంబంధించి రోజువారీ సబ్జెక్టు వారీ పరీక్షల షెడ్యూల్‌ను జారీ చేయాలని నిరుద్యోగ అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. పరీక్షలకి సిద్ధమవ్వడానికి నెల రోజుల సమయం కూడా లేకపోవడం.. ఇప్పటి వరకు రోజువారీ షెడ్యూల్ ప్రకటించకపోవడంతో.. అసలు జులై 17 నుంచి డీఎస్సీ పరీక్షలు జరుగుతాయా? లేదా? అనే సందేహాన్ని అభ్యర్థులు వ్యక్తం చేస్తున్నారు. జులై 17 నుంచి పరీక్షలను నిర్వహించేటట్టు అయితే వెంటనే పరీక్షల రోజు వారీ, సబ్జెక్టుల వారీ షెడ్యూల్‌ను వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అలా చేస్తే డీఎస్సీకి సిద్ధమయ్యే నిరుద్యోగులు టెన్షన్ లేకుండా తమ పరీక్షలకి సిద్ధమవుతారని అభ్యర్థులు అంటున్నారు. 11,062 పోస్టులకు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ(డీఎస్సీ) నోటిఫికేషన్ నంబర్ 24/ఆర్‌సీ-1/టీఆర్‌టీ/డీఎస్సీ/2024ని జారీ చేశారు. పరీక్షను కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(సీబీఆర్‌టీ) విధానంలో నిర్వహించనున్నారు.. 11,062 పోస్టుల్లో స్కూల్ అసిస్టెంట్ 2629 పోస్టులు ఉండగా.. 6508 సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్‌జీటీ) పోస్టులు, లాంగ్వేజన పండిట్ పోస్టులు 727, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్(పీఈటీ) 182 పోస్టులతో కలిపి మొత్తం 11,062 పోస్టులకు నోటిఫికేషన్‌ను జారీ చేశారు.

తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘ కార్యాయము, బాన్సువాడ, జిల్లా కామారెడ్డి
బాన్సువాడ మునిసిపాలిటీ పరిధిలో ఈ క్రింద తెలిపిన పనుల కొరకు సీల్డ్ కొటేషన్ స్వీకరించుట
నెం. E1/33/2024-25 తేది: 21.06.2024
వివరములు క్ర.సం.1. Consultancy for Third party Quality Control for Engineering Works in all 19 wards of Banswada Municipality. పైన చూపబడిన వస్తువుల యొక్క సీల్డ్ కొటేషన్స్ తేది: 26.06.2024 సాయంత్రం 4.00గం.ల వరకు పురపాలక సంఘ కార్యాలయము, బాన్సువాడ యందు సమర్పించగలరు. మిగతా వివరాలకు కార్యాలయ పనివేళల యందు ఫోన్ నం.6305996373నకు సంప్రదించగలరు.
సం/-. కమిషనర్, పురపాలక సంఘం బాన్సువాడ.
DIPR.No. 958-PP/CL/Advt/1/2024-25 తేది: 21.06.2024

# బాలకృష్ణ తెలుగు సినీ ఇండస్ట్రీలో 50 యేళ్లు పూర్తి

తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి, తెలుగు చలనచిత్ర వాణిజ్యమండలి, తెలంగాణ స్టేట్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్, మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ తరపున హిందూ పురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గారు భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా కలిసి అభినందనలు తెలిపారు. నందమూరి బాలకృష్ణ తెలుగు సినీ ఇండస్ట్రీలో 50 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. అద్భుతమైన బ్లాక్‌బస్టర్ విజయాలు సాధిస్తూ ఎప్పుడూ ముందంజలో ఉంటారు. అదే విధంగా బసవతారకం హాస్పిటల్‌తో బిజీగా వుండి కూడా ఎంతోమందికి సేవలందిస్తూ సేవా కార్యక్రమాలలో ముందుంటారు. ఇటీవల వరుస మూడు సినిమాలు బ్లాక్‌బస్టర్ విజయం సాధించడంతో హ్యాట్రిక్ హీరోగా నిలబడ్డారు. అంతే కాకుండా హిందూపూర్ నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిచి హ్యాట్రిక్ లీడర్ అనిపించుకున్నారు. అదే విధంగా ప్రజలకు ఎన్నోవిధాలుగా సేవ చేస్తున్నారు. 2024లో ఆంధ్రప్రదేశ్ ఎన్నికలలో హిందూ పురం నియోజకగవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించిన శ్రీ నందమూరి బాలకృష్ణ గారికి పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలిపిన తెలుగు చలనచిత్ర నిర్మాత మండలి అధ్యక్షులు కె.ఎల్.దామోదర్ ప్రసాద్, కార్యదర్శి టి. ప్రసన్న కుమార్, ఈసీ మెంబర్ వి. వెంకట రమణ రెడ్డి(దిల్‌రాజు), తెలుగు చలనచిత్ర వాణిజ్యమండలి అధ్యక్షులు వి. వెంకట రమణ రెడ్డి(దిల్‌రాజు), కార్యదర్శి, కె.ఎల్ దామోదర్ ప్రసాద్, కోశాధికారి టి. ప్రసన్న కుమార్, తెలంగాణ స్టేట్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి కె.అనుపం రెడ్డి, మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మాదాల రవి తదితరులు.



# 'పద్మవ్యూహంలో చక్రధారి' ప్రీ రిలీజ్

వీసీ క్రియేషన్స్ బ్యానర్‌పై కే.ఓ. రామరాజు నిర్మాతగా, సంజయ్‌రెడ్డి బంగారపు దర్శకత్వంలో రూపొందించిన చిత్రం పద్మవ్యూహంలో చక్రధారి. ప్రవీణ్ రాజ్‌కుమార్ హీరోగా, శశిక టిక్కూ, అశురెడ్డి హీరోయిన్స్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రం తాజాగా ప్రీ రిలీజ్ వేడుక జరుపుకుంది. ఆంధ్రప్రదేశ్‌లోని రాయచోటిలో ప్రముఖులు, ముఖ్య అతిథుల మధ్య చిత్ర యూనిట్ ఘనంగా ప్రీ రిలీజ్ వేడుక జరిగింది. ఈ వేడుకలో మూవీ కాస్ట్ అండ్ క్రూతో పాటు జబర్దస్త్ నటీనటులు వినోదిని, పంచుప్రసాద్ నాగిరెడ్డి, ఫణి, ఉప్పల్ బాలు, శాన్వి, సత్తి, రేలారే రేలా గోపాల్ పాలు



పంచుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ, రాయలసీమ బ్యాక్‌డ్రాప్ వస్తున్న పద్మ వ్యూహంలో చక్రధారి సినిమా పెద్ద హిట్ అవుతుందని చెప్పారు. ఈ సినిమా హీరో ప్రవీణ్‌రాజ్‌కుమార్ ఇదే ప్రాంతం వాడు అయినందుకు ఎంతో సంతోషిస్తున్నట్లు పేర్కొన్నారు. చిత్ర దర్శక నిర్మాతలు మాట్లాడుతూ, సినిమాను ఆదరించి విజయవంతంగా నటించారు. అందరూ పద్మవ్యూహంలో చక్ర ధారి ఆదరిస్తారనే నమ్మకం ఉంది. ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వస్తుంది. యూత్ ఫుల్ లవ్ ఎంటర్ టైనర్ ట్రైలర్ చాలా బాగుండడంతో ప్రేక్షకులకు సినిమాపై మంచి అంచనాలు ఏర్పాడ్డాయి అన్నారు.

# 'కల్కి 2898 ఎడి' త్రీ వరల్డ్స్ మధ్య నడిచే కథ

మోస్ట్ ఎవైటెడ్ అప్ కమింగ్ సైన్స్‌ఫిక్షన్ ఎపిక్ 'కల్కి 2898 ఎడి' ఫెంటాస్టిక్ ప్రమోషనల్ కంటెంట్‌తో గ్లోబల్ వైడ్‌గా సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్స్‌కి గ్రాండ్ బ్రేకింగ్ రెస్పాన్స్ వచ్చింది. 'భైర అంథమ్' ఇండియన్స్ బిగ్గెస్ట్ సాంగ్ ఆఫ్ ది ఇయర్‌గా టాప్ చార్ట్‌లో వుంది. ఎపిక్ జర్నీ ఎపిసోడ్ 1 – ది ప్రిల్యూడ్ ఆఫ్ కల్కి 2898ఎడి మరింత క్యూరియాసిటీ పెంచింది. ఈ రోజు.. మేకర్స్ ఆఫ్ కల్కి 2898 ఎడి – ఎపిసోడ్ 2ని రిలీజ్ చేశారు. వరల్డ్ ఆఫ్ కల్కి 2898ఎడి – ఎపిసోడ్ 2లో డైరెక్టర్ నాగ్ అశ్విన్ మాట్లాడుతూ, కాశీ భూమి మీద మొదటినగరం. అలాంటిది ఈ ప్రపంచంలో కాశీనే ఆఖరిసిటీ అయితే ఎలా ఉంటుందన్న ఐడియాతో కల్కి స్క్రిప్ట్ స్టార్ట్ చేశాం. కలియుగం ఎండింగ్‌లో అంతా అయిపోయిన తర్వాత గంగ ఎండిపోయి తర్వాత లాస్ట్ సిటీ ఏముంటుందని అనుకుంటే, అలాంటి సమయంలో మన కాశీ వుంటే ఎలా వుంటుంది. ఇండియన్ ఆర్కిటెక్చర్, వెహికిల్స్, కరెన్సీ ఇలా అన్ని ఫ్యూచరి స్టిక్‌గా కాశీని బిల్డ్ చేయడం మొదలుపెట్టాం. కాశీపైన పిరమిడ్ ఆకాశంలో ఉండే స్ట్రక్చర్ వుంటుంది. దాన్ని మేము కాంప్లెక్స్ అంటాం. భూమిపై లేని నేచర్, యానిమల్స్, ఫుడ్, ఇలా ప్రతిదీ ఇక్కడ ఉంటుంది. ఒక రకమైన స్వర్గం అనుకోవచ్చు. కల్కి కథలో మూడో వరల్డ్ కూడా వుంది. అదే శంబాల.



విజనరీ డైరెక్టర్ నాగ్ అశ్విన్

ఇది కల్కి స్టోరీకి ఇంటిగ్రల్‌గా వుంటుంది. ఈ వరల్డ్ వున్న వారు కాంప్లెక్స్‌లో వున్నవారిని ఛాలెంజ్ చేస్తుంటారు. ఈ వరల్డ్‌లో గాడ్ అనే ఐడియా వుండదు. గాడ్‌ని బ్యాస్ చేసి వరల్డ్. ఈ మూడు వరల్ట్ మధ్య మన కథ నడుస్తుది. ఒక్కొక్క వరల్డ్‌ని ఒక్కథాట్ ప్రాజెస్‌తో డిజైన్ చేశాం. కాశీలో ప్రజలు, వెహికిల్స్, కరెన్సీ, ఫుడ్ వెపన్స్ ఒకలా వుంటాయి. ఒక్కొక్క ఒక్కో కల్చర్. శంబాలాలో దేవుడు మళ్లీ పుడతాడనేది ఒక బిలీవ్‌వుంది. కల్కి అవతారం శంబాలాలో పుడుతుందనే నమ్మకం మన పాపులర్ కల్చర్‌లో వుంది. ఈ మూడు వరల్డ్స్ ఒకదానితోఒకటి కనెక్ట్ అవుతూ 'కల్కి' కథ నడుస్తుంది అన్నారు.

# ఇవిబఎల్ డిఫరెంట్ టైటిల్

ఈ మధ్య కాలంలో చిన్నసినిమా పెద్ద సినిమా అని తేడా లేకుండా కొత్తగా ఉండి, ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటే నెత్తిన పెట్టేసుకుంటున్నారు. అందుకే దర్శక నిర్మాతలు కూడా కొత్తదనం ఉండేలా సినిమాలు ప్లాన్ చేసుకుంటున్నారు. ఇక ఈ క్రమంలోనే ఒక ఆసక్తికరమైన సినిమా నుంచి ట్రైలర్ రిలీజ్ చేశారు మేకర్స్. సూర్య శ్రీనివాస్, శివ బొడ్డు రాజు హీరోలుగా జెనిఫర్ ఇమ్మానుయేల్ హీరోయిన్లుగా నటించిన సినిమా ఇవిఓఎల్ (ప్రేమ)ని ఈవోఎల్ అని ఈ సినిమా కూడా ఒక రివర్స్ లవ్‌స్టోరీగా మన ముందుకు రాబోతుందని ప్రాజెక్ట్ ప్రొడ్యూసర్ - డైరెక్టర్ రామ్ యోగి వెలగపూడి. రిలీజ్ అయిన ట్రైలర్‌ని మంచి స్పందన లభిస్తోంది. ఈవోల్ డిఫరెంట్ టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమా వివరాలను ప్రసాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో నిర్వహించిన పత్రిక సమావేశంలో దర్శక నిర్మాత రామ్‌యోగి వెలగపూడి పాల్గొని మాట్లాడుతూ, తేడా బ్యాచ్ సినిమా సమర్పణలో నక్షత్ర ఫిల్మ్ ల్యాబ్స్ పతాకంపై రూపొందించిన ఈ చిత్రం ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధంగా ఉంది. ఇద్దరు స్నేహితుల మధ్య అండర్ స్టాండింగ్, నేపథ్యంలో సాగే కథ అని. సినిమా డిఫరెంట్ అంశాలు, వాణిజ్య విలువలతో క్రైమ్ థ్రిల్లర్‌గా. రూపొందించిన ఆద్యంతం ఉత్కంఠంగా సాగుతుంది. ఈ హైదరాబాద్, వైజాగ్ పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ జరిపాం.



నటీనటులు:
సంగీత దర్శకుడు: సునీల్ కశ్యప్, కెమెరా: తేడా బ్యాచ్ సినిమా టీమ్, ఎడిటర్: విజయ్, కళ: యోగి వెలగపూడి, కొరియోగ్రాఫర్: జిన్నా, కథ- స్క్రీన్ ప్లే - మాటలు- నిర్మాత - దర్శకత్వం: రామ్ యోగి వెలగపూడి, పిఆర్‌వో: మధు విఆర్.

# కృతి సనన్ న్యూలుక్



# 'లెవెన్' యూనిక్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్: హీరో నవీన్ చంద్ర

నవీన్ చంద్ర లోకేశ్ అజ్ల్స్, ఎఆర్ ఎంటర్‌టైన్‌మెంట్ తెలుగు తమిళ్ బైలింగ్వల్ 'లెవెన్' టీజర్‌ని లాంచ్ చేసిన హీరో నిఖిల్ నవీన్ చంద్ర హీరోగా లోకేశ్ అజ్ల్స్ దర్శకత్వంలో రూపొందిన రేసీ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'లెవెన్' ఎఆర్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అజ్మల్ ఖాన్, రేయా హరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీని తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందించారు. ఈ సినిమా టీజర్‌ని హీరో నిఖిల్ ట్విట్టర్ ద్వారా లాంచ్ చేశారు. 'లెవెన్' టీజర్ చాలా ఎంగేజింగ్ అండ్ స్టన్నింగ్‌గా వుంది. సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. టీం అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్ చెప్పారు నిఖిల్. రంజిత్ లాంటి ఎఫిషియంట్ పోలీస్ ఆఫీసర్ ఈ కేసుని ఎందుకు క్రాక్ చేయలేకపోయాడో ఇప్పుడు అర్థమౌతోంది అంటూ నవీన్ చంద్ర వాయిస్ ఓవర్‌తో మొదలైన టీజర్ అవుట్ అండ్ అవుట్ ఎంగేజింగ్‌గా వుంది. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో నవీన్ చంద్ర మాట్లాడుతూ, లెవెన్ కథ విన్న వెంటనే చాలా బావుందని పించింది. ఈ సినిమాని తమిళ్, తెలుగు ఒరిజినల్‌గా ఒక షాట్‌ని రెండుసార్లు షూట్ చేయడం జరిగింది. ఎనిమిది నెలలు ప్రీ ప్రొడక్షన్ చేయడం జరిగింది. నా కెరీర్‌లో బెస్ట్ థ్రిల్లర్ అవుతుంది. తప్పకుండా సినిమా థియేటర్‌లో చూడండి అని కోరారు. డైరెక్టర్ లోకేశ్ అజ్ల్స్ మాట్లాడుతూ, ఈ కథ చెప్పినప్పటి



నుంచి నిర్మాతలు చాలా బలంగా సపోర్ట్ చేశారు. నవీన్ దిబెస్ట్ ఇచ్చారు. ఇందులో ఆయన క్యారెక్టర్ చాలా డిఫరెంట్‌గా వుంటుంది. ఈ టీజర్‌ను లాంచ్ చేసిన నిఖిల్‌కి థాంక్స్ చెప్పారు. నిర్మాత అక్బర్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఇది మా మూడో సినిమా. తొలి రెండు సినిమాలు బాక్సాఫీసు హిట్స్ అయ్యాయి. లెవెన్ సినిమాని తెలుగు తమిళ్‌లో స్ట్రయిట్ సినిమాలా తీశాం. అందరికీ నచ్చుతుంది అన్నారు. యాక్టర్ శశాంక్ మాట్లాడుతూ, నవీన్ వలనే ఈ సినిమా చేశాను. నన్ను పిలిచి ఈ పాత్ర గురించి చెప్పారు. యాక్టర్‌గా మంచి ఎక్స్‌పీరియన్స్. లోకేషన్ పెద్ద డైరెక్టర్ అవుతారు. నిర్మాతలు చాలా ఫ్యాషన్‌తో సినిమా చేశారు. ఇందులో చాలా కీలక పాత్ర చేశాను. తప్పకుండా ఈ సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ చిత్రానికి ప్రముఖ సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు అన్నారు.

# 'మట్కా' న్యూ లెన్తీ షెడ్యూల్ షురూ

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ తన అప్ కమింగ్ పాన్ - ఇండియా మూవీ 'మట్కా'తో దేశవ్యాప్తంగా ప్రేక్షకులను అలరించడానికి రెడీ అవుతున్నారు. కరుణకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీని వైరాఎంటర్టైన్మెంట్స్ డా.విజయేందర్ రెడ్డి తీగల, ఎస్ఆర్‌టి ఎంటర్టైన్మెంట్స్ రజనీ తాళ్లూరితో కలిసి నిర్మిస్తున్నారు. ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ గ్రాండ్ స్కేల్‌లో రూపొందుతోంది. హ్యూజ్ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో అద్భుతమైన నటీనటులు, టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. 'మట్కా' తాజా షెడ్యూల్ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. మ్యాసీవ్ సెట్‌లో శరవేగంగా షూటింగ్ జరుగుతోంది. ఈ లెన్తీ 40 -రోజుల ముఖ్యమైన షెడ్యూల్ కోసం ఆర్ఎఫ్‌సిలో మ్యాసీవ్ సెట్‌ను నిర్మించారు. ఇందులో యూనిట్ చాలా కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తుంది. వరుణ్‌తేజ్, నోరాఫతేహి, మీనాక్షిచౌదరి ఈ షెడ్యూల్‌లో పార్ట్ అయ్యారు. 'మట్కా' దేశం అంతటా సెన్సేషన్ క్రియేట్ చేసిన నిజ జీవిత సంఘటన స్ఫూర్తితో డిఫరెంట్ టైం లెన్స్‌లో రూపొందుతోంది. క్యారెక్టర్ పట్ల వరుణ్‌తేజ్ చాలా డెడికెట్‌గా వున్నారు. ఇందులో నాలుగు డిఫరెంట్ అవతార్‌లో కనిపిస్తారు. మెయిన్ కాస్ట్ మీనాక్షి చౌదరి, నోరాఫతేహి నవీన్‌చంద్ర, అజయ్‌ఘోష్, కన్నడ కిషోర్, రవీంద్రవిజయ్, పి.రవిశంకర్ ఉన్నారు. మట్కా భాషాపరమైన హద్దులు దాటిన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందిస్తుంది. 'మట్కా' సినిమాటోగ్రఫీ ఎ.కిషోర్‌కుమార్ అందిస్తున్నారు. జివి ప్రకాష్ కుమార్ సంగీతం సమకూరుస్తున్నారు. ఎడిటింగ్ కార్తీక శ్రీనివాస్ ఆర్ హ్యాండిల్ చేస్తున్నారు. ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఈ చిత్రం కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఎంటర్‌టైన్మెంట్‌తో పాటు నిజ జీవితంలోని సంఘటనలు హ్యూమన్ ఎమోషన్స్ చాలా అద్భుతంగా వుండబోతున్నాయి.



నటీనటులు: వరుణ్‌తేజ్, నోరాఫతేహి, మీనాక్షి చౌదరి, నవీన్‌చంద్ర, అజయ్‌ఘోష్, కన్నడ కిషోర్, రవీంద్రవిజయ్, పిరవి శంకర్ తదితరులు.
సాంకేతిక సిబ్బంది: కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: కరుణకుమార్, నిర్మాతలు: డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి, బ్యానర్లు: వైర ఎంటర్టైన్మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్మెంట్స్, సంగీతం : జివి ప్రకాష్‌కుమార్, డీవీపీ : ఎ.కిషోర్ కుమార్, ఎడిటర్ : కార్తీక శ్రీనివాస్ ఆర్, సీఈఓ : ఈవీవీ సతీష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : ఆర్కేజానా, ప్రశాంత్ మండవ, సాగర్.

# 'ది కానిస్టేబుల్' షూటింగ్ పూర్తి

వరుణ్ సందేశ్ హీరోగా ఆర్యన్ సుభాన్ ఎస్‌కె దర్శకత్వంలో జాగృతి మూవీ మేకర్స్ పతాకంపై బలగం జగదీష్ నిర్మిస్తున్న చిత్రం 'ది కానిస్టేబుల్'. వరుణ్ సందేశ్‌కి జోడిగా మధులిక వారణాసి హీరోయిన్‌గా తొలిపరిచయం కానున్నారు. ఈ సినిమా హైదరాబాద్‌లో షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా హీరో వరుణ్ సందేశ్ మాట్లాడుతూ, 'సినిమా షూటింగ్ అంతా చాలా హాయిగా సాగింది. త్వరలో కానిస్టేబుల్ పాత్రలో కొత్తకోణంలో, ఒక థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాను' అని చెప్పారు. నిర్మాత బలం జగదీష్ మాట్లా డుతూ, 'కథ, కథనాలు అద్భుతంగా అమర్చిన చిత్రమిది. పోలీస్ పాత్రలో వరుణ్ సదేశ్ ఆకట్టుకుంటారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి' అని



పేర్కొన్నారు. దర్శకుడు ఆర్యన్ సుభాన్ ఎస్‌కె మాట్లాడుతూ, సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ చిత్రమిది. ఇందులో వరుణ్ సందేశ్ నట విశ్వరూపం చూడవచ్చు. త్వరలో ఈ చిత్రం పాటలను, మోషన్ పోస్టర్‌ను విడుదల చేస్తామని అన్నారు. ఈ చిత్రంలో దువ్వాసి మోహన్, సూర్య, రవివర్మ, మురళీ ధర్ గౌడ్, బలగం జగదీష్, ప్రభావతి, కల్పలత, నిత్యశ్రీ, శ్రీ భవ్య తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: హజరత్ షెక్(వలి), సంగీతం: సుభాష్ ఆనంద్, ఎడిటింగ్: వరప్రసాద్, బి.జి.ఎమ్.గ్యాని, ఆర్ట్: వి.నాని, పండు, మాటలు : శ్రీనివాస్ తేజ; పాటలు: రామారావు, శ్రీనివాస్‌తేజ, సహనిర్మాత: బి.జగదీష్, నిర్మాత: బలగం జగదీష్, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: ఆర్యన్ సుభాన్ ఎస్.కె.

# 'అహో! విక్రమార్క' టీజర్ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నా..

## ఈవెంట్‌లో దేవ్ గిల్

బ్లాక్ బస్టర్ 'మగధీర' సహా పలు దక్షిణ భారత చిత్రాలలో విభిన్న పాత్రలు, ఆకర్ష ణీయమైన నటనతో దేవ్ గిల్ అందరినీ ఆకట్టుకున్నారు. ప్రస్తుతం ఆయన నేతృత్వంలో దేవ్ గిల్ ప్రొడక్షన్స్ నుంచి 'ఆహో! విక్రమార్క' అనే మొదటి ప్రాజెక్టు రాబోతోంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ రిలీజ్ చేశారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన టీజర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.. దేవ్‌గిల్ మాట్లాడుతూ, మగధీర నుంచి నామీద ప్రేమను కురిపిస్తూనే ఉన్నారు. పూణెలో మా తల్లిదండ్రులు జన్మనిచ్చి ఉండొచ్చు.. కానీ హైదరాబాద్‌లో రాజమౌళి నాకు పేరు ఇచ్చారు. రమా నాకు తల్లిలా సపోర్ట్ ఇచ్చారు. వారి వల్లే ఈ రోజు 'అహో విక్రమార్క' అనే చిత్రాన్ని నిర్మించగలిగాను. మీటీజర్ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నాను. త్వరలోనే పాటలు రిలీజ్ చేస్తాం. మా సినిమా మీద ఆడియోన్స్ ప్రేమను కురిపించి, ఆదరించాలని కోరకుంటున్నాను అని అన్నారు. యువరాజ్ మాట్లాడుతూ, నేను ప్రొడక్షన్ టీంలో పనిచేశారు. తెలుగు ప్రజలంతా ఈ సినిమాను ఆదరిస్తారని కోరుకుంటున్నాను. దేవ్‌గిల్ భార్య, నిర్మాత ఆర్తి మాట్లాడుతూ, మా కల నేరవేరోబోతోంది. ఇదేమాకు మొదటి చిత్రం రాబోతోంది. తెలుగు ప్రేక్షకుల మాపై ఇప్పటి వరకు ప్రేమను కురిపిస్తూనే వచ్చారు. ఈచిత్రం కొత్తగా ఉండబోతోంది. టెక్నికల్‌గా ఈ సినిమా అద్భుతంగా ఉంటుంది. అందరూ మా సినిమాను ఆదరించండి. నటి చిత్రా శుక్లా మాట్లాడుతూ, ఈ చిత్రంలో ఎంతో స్ట్రాంగ్ కంటెంట్ ఉంది. త్రికోటితో పని చేసినందుకు ఆనందంగా ఉంది. దేవగిల్‌తో పనిచేయడం ఆనందంగా ఉంది. అందరు మా సినిమాపై ఆడియోన్స్ ప్రేమ కురిపిస్తారని ఆశిస్తున్నాను.



# పాత్రలపై మరకలు పోవాలంటే !

మనం తయారుచేసే ప్రతి కూరలోనూ పసుపు వేయడం సహజం. ఈ క్రమంలో కొన్నాళ్లకు ఆ పాత్ర లోపలి వైపు పసుపు పచ్చగా మారిపోవడం, మెరుపు కోలోనపవడం.. వంటివి గమనిస్తుంటాం. ఇక ఈ మరకలు స్టీల్ స్క్రబ్బర్‌తో ఎంత రుద్దినా ఓ పట్టాన వదలవు. మరి ఇలాంటి మొండి మరకల్ని తొలగించాలంటే కొన్ని చిట్కాలు ఉపయోగపడతాయంటున్నారు నిపుణులు.



+ రెండు కప్పుల నీటికి, పావు కప్పు గ్లిజరిన్, మరో పావు కప్పు లిక్విడ్ సోప్‌ను జతచేసి మిశ్రమంగా తయారుచేసుకోవాలి. ఇందులో ఒక క్లాత్ ముంచి. దాంతో పసుపు మరకల ఉన్న పాత్ర లోపలి భాగంలో ఈ మిశ్రమాన్ని పూయాలి. పావుగంట తర్వాత డిష్‌వాషింగ్ లిక్విడ్‌తో ఒకసారి రుదినద వేడి నీటితో శుభ్రం చేస్తే మరక వదలిపోతుంది.


+. నిమ్మలోని ఆమ్ల గుణాలకు ఎలాంటి మరకనైనా తొలగించే శక్తి ఉంటుంది. అందుకే దీన్ని సహజ క్లీనర్‌గా పరిగణిస్తాం. వేడినీళ్లలో కొంచెం నిమ్మరసం కలిపి ఆ మిశ్రమాన్ని పసుపు మరక ఉన్న పాత్రలో నింపాలి. రాత్రంతా అలాగే ఉంచి ఉదయాన్నే అన్ని గిన్నెలతో పాటు సాధారణంగా శుభ్రం చేస్తే సరిపోతుంది.ఇక్కడ నిమ్మ రసానికి బదులు వెనిగర్ కూడా వాడచ్చు.

+ బేకింగ్ సోడాలో కొద్దికొద్దిగా నీళ్లు పోస్తూ పేస్ట్‌లా తయారుచేసుకోవాలి. దీన్ని పసుపు మరకలున్న పాత్ర లోపలి వైపు పూయాలి. అరగంట తర్వాత స్క్రబ్బర్‌తో రుద్ది సాధారణ డిష్ వాష్ లిక్విడ్‌తో శుభ్రం చేస్తే మరక వదిలి పోతుంది.



+ హైడ్రోజన్ పెరాక్సైడ్‌తోనూ పాత్రలపై పడిన పసుపు మరకల్ని తొలగించచ్చు. ఈ క్రమంలో మరక ఉన్న చోట కొన్ని చుక్కల ఈ ద్రావణాన్ని వేసి.. పావుగంట పాటు పక్కన పెట్టేయాలి. ఆపై సాధారణంగా కడిగేస్తే ఫలితం ఉంటుంది.

+ పసుపు మరకలున్న పాత్రల్లో బ్లీచ్-నీళ్లు కలిపి తయారుచేసిన ద్రావణాన్ని నింపాలి. కొన్ని నిమిషాల తర్వాత స్క్రబ్బర్‌తో రుద్ది కడిగేస్తే సరిపోతుంది.



+ పాత్రపై పడిన పసుపు మరకను తొలగించడానికి టూత్ పేస్ట్‌ని కూడా ఉపయోగించచ్చు. ఈ క్రమంలో కొద్దిగా పేస్ట్‌ను మరక ఉన్న చోట మందంగా పూయాలి. అరగంట తర్వాత పొడి క్లాత్‌తో రుద్ది సాధారణ డిష్‌వాషింగ్ లిక్విడ్‌తో శుభ్రం చేయచ్చు.

+ రెండు వంతులవేడి నీటికి ఒక వంతు వెనిగర్ లేదా బ్లీచ్‌ని కలిపి ఈ మిశ్రమాన్ని పసుపు మరక ఉన్న పాత్రలో నింపాలి. రాత్రంతా అలాగే వదిలేసి ఉదయాన్నే సాధారణ సోప్‌తో కడిగేస్తే ఫలితం ఉంటుంది. ఈ చిట్కా గ్లాస్, సెరామిక్.. వంటి పాత్రలకూ వర్తిస్తుంది. □

# ఆడపిల్లల్లో ధైర్యాన్ని నింపుతూ..

**నల్లపిల్ల, కాకి అంటుంటే రంగు వల్లే అని సరిపెట్టుకుంది. కానీ అవి శ్రుతిమించాయి. వేధింపులు, ఛీత్కారాలు.. బలాత్కారాలుగా మారాయి. మగ నీడను చూసినా.. సమాజామన్న మాట విన్నా ఒళ్లంతా వణికేది. అలాంటి సంధ్యా నాయర్.. తన తలరాతను మార్చుకోవడమే కాదు, ఆడపిల్లల్లో ధైర్యాన్నీ నింపుతోంది. ఆమె మనోగతం గూర్చి తెలుసుకుందాం.**

అమ్మ నాలుగిళ్లల్లో పాచిపని చేస్తోంటే నేను తోచిన సాయం చేసేదాన్ని. అందమైన బాల్యమంటే నాకు గుర్తొచ్చే సంఘటన అదే. అప్పటికి అయిదారేళ్లు ఉంటాయేమో! యూనిఫామ్‌లో స్కూలుకి వెళుతున్న వాళ్లని చూసి, నేనూ వెళతానని మారం చేశా. పాపం అమ్మకు కాస్త భారమే. అయినా నన్ను కాన్వెంట్‌లో చేర్చింది. బోలెడంతమంది స్నేహితులు అవుతారని ఉత్సాహంగా వెళితే నల్లపిల్ల, కాకి అంటూ ఏడిపించడం మొదలుపెట్టరు. బాధేసినా తట్టుకున్నా.కానీ ఒక రోజు వాళ్లచూపుల్లో మార్పు. ఈ సారి సరదాగా ఆటపట్టించడం కాదు అసహ్యం కనిపించింది. ఎవరు ఎటునుంచి కొట్టేవారో తెలీదు. రక్త కారుతున్నా టీచర్లు వాల్లను ఏమనకపోగా నన్నే చీదరించుకునేవారు. ఆఖరి బెంచీలో కూర్చోబెట్టేవారు. ఒక్కరూ మాట్లాడరు, కలిసి భోజనం చేయరు. ఇలాగైనా స్కూలు వదిలిపోతానని వాళ్ల ఆశ మరి! ఓ సారి ఎందురు తిరిగితే 'మీ అమ్మ వేశ్య' అన్నారు. టాయ్‌లెట్‌లో నా తల ముంచి 'ఇదే నీ స్థానమన్నారు. వేశ్య అంటే ఏమిటో.. నాకీ చిత్రహింసలు ఎందుకో ఆ వయసులో నాకేం అర్థమవలేదు. తరవాత నెమ్మదిగా నా చుట్టూ గమనించుకున్నాక కాస్త బోధపడింది. అమ్మేకాదు మా చుట్టుపక్కల వాళ్లదీ అదే వృత్తి. నేను పుట్టింది ముంబయిలోని కామటిపురాలో మరి. అమ్మ అక్కడికెలా చేరిందో తెలీదు. కానీ తన గురించి తెలిసీ మిలిటరీలో పనిచేసే నాన్న పెళ్లాడారు. ఫలితమే నేను. ఆయనేమో సరిహద్దుల్లో.. మేమక్కడా మిగిలాం. వయసు పెరిగేకొద్దీ నా పరిస్థితి మరింత దిగజారింది. పదేళ్ల వయసులో తొలిసారి బలాత్కారానికి గురయ్యా. తరవాత అది సర్వసాధారణమైంది. నోరు తెరిస్తే చంపేస్తామన్న బెదిరింపులు. ప్రతిరోజు తప్పించుకోవడానికి చేయని ప్రయత్నం ఉండేదికాదు. అమ్మకిమేమీ తెలియదు. తనకు చెప్పలేక.. ఆ బాధ తగ్గకోలేక లోలోపలే ఏడ్చి డిప్రెషన్‌లోకి వెళ్లిపోయా. పానిక్ అటాక్‌లూ వచ్చేవి. చనిపోవడానికీ ప్రయత్నించి, బతికి బయటపడ్డా, దీనంతటికీ అమ్మే కారణం అనిపించేది. తనంటే అసహ్యం, కోపం. తనే లేకపోతే నాకీ పరిస్థితి ఉండేది కాదనుకునేదాన్ని ఇంతలో ఫోన్.. నాన్న ఆరోగ్యం బాగోలేదు. సొంతూరికి చేరామని. అలా కేరళ చేరుకున్నాం. అప్పటికి నా పదోతరగతి పూర్తయ్యిందంతే! నాన్న చనిపోయాక అమ్మ టైలరింగ్ చేసేచోట కుదురుకుంది. ఆ డబ్బులతో ఇల్లే గడిచేదికాదు. నా చదువుకీ అంటే కష్టమే. అందుకే నేనూ పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేసేదాన్ని. అలా ఇంటర్, డిగ్రీ చదువుతూ వచ్చా. నరకం నుంచి బయటపడినా..మగవాళ్ల నీడ చూసినా భయపడేదాన్ని. ఓసారి పేపర్‌లో ఒకమ్మాయి ఇంటర్వ్యూ చూశా. తనదీ నాలాంటి కథే. కానీ విదేశాల్లో చదువుతోంది. అది చూశాక ఆమె నాకు ఏదైనా సాయం చేయగలదేమోనన్న ఆశ కలిగింది. ఇంటర్నెట్ కెఫేకి వెళ్లి ఫేస్‌బుక్‌లో ఆమె ఐడి వెదికి మరీ నా జీవితం గురించి రాసుకొచ్చా. బయటపడే మార్గం చెప్పమని కోరా. రోజూ తిరుగు సమాధానం వచ్చిందేమోనన్న ఆశ. అలాగన వెళ్లి చూద్దామంటే కెఫేకి డబ్బులు కట్టాలి. అందుకని బలవంతంగా నన్ను నేను సంభాళించుకొని వారం రోజులయ్యాక వెళితే అవతలి నుంచి రిప్లై ఉంది. తనకి క్రాంతి అనే ఎన్‌జిఓ సాయం చేసిందనీ, వాళ్లని సంప్రదించమనీ చెప్పింది. అలాగే చేశా. అదే నా జీవితాన్ని మలుపు తిప్పంది. వాళ్లు ముందు నాకు మానసిక చికిత్స అందించారు తరవాత ఉన్నత చదువులకు సాయం చేశారు. కాబట్టే విదేశాల్లో చదువుకోగలిగా.యూనివర్సిటీ ఫర్ పిస్ నుంచి క్లినికల్ సైకాలజీలో మాస్టర్స్ పూర్తిచేశా. ఇప్పుడు నాలో చాలా మార్పు అమ్మంటే అసహ్యం లేదు. కష్టాలు పడి నాకో భవిష్యత్తును ఇవ్వాలనుకున్న తనపై కృతజ్ఞత మాత్రమే ఉంది. ప్రస్తుతం హిమాచల్‌ప్రదేశ్‌లో స్థిరపడ్డా. మరో 50 మంది అమ్మాయిలతో కలిసి నాలాంటి వారికి సాయం చేయడంపై దృష్టిపెట్టా. చాలామంది నా కథను చెప్పమని అడుగుతున్నారు. నేనూ ధైర్యంగా చెబుతున్నా. కారణం.. ఎవరూ ఇష్టంగా వేశ్యావృత్తిలోకి రారు. అందరూ అనుకున్నట్టుగా వారి జీవితాలు పూలపాన్నుకాదు. వాళ్ల పిల్లలకి జీవించే హక్కు ఉందని చెప్పడంతోపాటు నిరాశలో కూరుకుపోయిన నాలాంటి వాళ్లు బయటపడేలా చేయడమే నా ఉద్దేశం. మానసిక ప్రశాంతత.. మనలోని అంతర్గత శక్తి స్రవంతులను, అతీంద్రియ కేంద్రాలను తెరవగలిగే శారీరక భంగిమలే ఆసనాలు. ఇవి శారీరక, మానసిక స్థితిని తెలియజేస్తాయి. వీటివల్ల బాధ, ఒత్తిడి, ఆందోళనలను అధిగమించే అవకాశం కలుగుతుంది. మనసునుశాంతపరిచి సమతుల్యత సాధించటానికి యోగాభ్యాసం ఉపకరిస్తుంది. □





# చీరెకు వన్నెల సింగారం !

ట్రెండ్‌ని ఫాలో అవ్వాలంటే దుస్తుల డిజైన్ మాత్రమే కాదు.. వాటి రంగుల ఎంపికా ముఖ్యమే. మనలో కొందరిని ముదురు ఛాయలు మెప్పిస్తే, లేత వర్ణాలు ఇంకొందరి మనసు దోచుకుంటాయి. మరికొందరు రెండింటినీ ఇష్టపడినా.. తమ ఒంటికి నప్పవేమో అన్న భయంతో వాటిని ఎంచుకోవడానికి వెనకడుగు వేస్తారు. ఇలాంటివారంతా ఇప్పుడు రెండు మూడు రంగులూ ఛాయలూ కలగలిసిపోయేలా డై చేసిన ఓంబ్రే చీరల్ని ఎంచుకోవచ్చు.



## రసబలీ

ఒడియా ప్రసిద్ధ పండివంటల్లో 'రసబలీ' మిఠాయి ఒకటి. దీన్నెలా చేయాలంటే అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో రెండు కప్పుల పాలు పోసి, కాస్త కుంకుమ పువ్వు వేయాలి. సన్న సెగ మీద పాలు సగం అయ్యేవరకూ మరిగించాలి. అందులో అర కప్పు పంచదార వేసి అది కరిగాక, పావు చెంచా యాలకుల పొడి వేసి..కలియ తిపి దించేయాలి. మరోపాత్రలో కప్పు తురిమిన పనీర్, చెంచా చొప్పున ఉప్మా రవ్వ, గోధుమ పిండివేసి బాగా కలిపితే.. మెత్తటి పిండిలా తయారవుతుంది. దాన్ని నిమ్మ కాయంత భాగాలుగా చేసి, టిక్కీలుగా ఒత్తుకోవాలి. సైజు, మందం అన్నీ సమానంగా ఉండేట్లు చేసి, కాగుతున్న నూనెలో బంగారు రంగు వచ్చేవరకూ వేయించాలి. వీటిని టిష్యూ పేపర్ మీదికి తీస్తే.. అదనంగా ఉన్న నూనె పీల్చేసుకుంటాము. ఈ టిక్కీస్‌ను మరిగించిన పాలలో వేయాలి. అరగంట నానితే సరి.. తియ్యటి రసబలీ మిఠాయి సిద్ధమైపోతుంది. సులువైన ఈ స్వీటు సూపర్ టేస్టీగా ఉంటుంది. తిని ఆనందించడమే తరువాయి. □



### చెలి చిట్కా

రోజ్ వాటర్‌లో చందనంపొడి పసుపునీళ్ళలో కలిపి పేస్టులాచేసి ముఖానికిరాసి పది నిమిషాల తర్వాత కడగాలి. □

## కార్డియో వాస్కులార్ ట్యూబిర్క్యులోసిస్



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

దీన్నే కార్డియాక్ టాంపనేడ్, ట్యూబర్క్యులస్ పెరికార్డటిస్, గుండెకు వచ్చే క్షయవ్యాధిగా వ్యవహరింస్తారు. ఇది అరుదుగా వస్తుంది. గుండెలోని కండరాలకు , చుట్టూ ఉన్న కణజాలానికి క్షయ రావడం వల్ల ఇన్‌ఫ్లమేటరీ ఛేంజ్స్ మరియు ద్రవం చేరడం వల్ల దీన్ని 3 రకాలుగా విభజించవచ్చు.

1. ఆక్యూట్ పెరికార్డైటిస్, 2. పెరికార్డియల్ ఎఫ్యూజన్ 3. కన్‌స్ట్రక్టివ్ పెరికర్డైటిస్ కార్డియో వాస్కులార్ ట్యూబిర్క్యులోసిస్ ప్రపంచ వ్యాంగా 3-8% మందిలో వస్తుంది. **వ్యాప్తి:** ఇది పల్మోరీ లేదా బోన్ టి.బి. మిడియస్టీయినల్ టి.బి. ఉన్నప్పుడు వస్తుంది. ఇది రక్తం ద్వారా, లింఫాటిక్స్ (లింఫ్ ద్రవం) ద్వారా లింఫ్ గ్రంధుల నుంచి డైరక్ట్‌ఈ వస్తుంది. ఇది శరీరంలో క్షయ లేదా టిబి వున్నప్పుడు గుండె జబ్బులున్న వారిలో, ఊపిరితిత్తుల వ్యాధులున్న వారిలో, పోషకాహార లోపం ఉన్న వారిలో, అతి పేదరికం, హెచ్ఐవి ఇన్ఫెక్షన్ ఉన్నవారిలో, సరైన వైద్య వసతులు లేనిప్పుడు, అపరిశుభ్రత, చిత్తడి, మురికి వాడల్లో, సరైన వసతులు లేని చోట, తీవ్ర అనారోగ్య పరిస్థితులున్నప్పుడు, సరైన వ్యాధి నిర్ధారణ జరిగినప్పుడు, క్షయ వ్యాధి ముదిరినప్పుడు, క్షయ వల్ల కాంప్లికేషన్స్ ఏర్పడినప్పుడు వస్తుంది.పిల్లల్లో, ముసలివారిలో, అనాథలు, నిరాశ్రయులు, వలసలు వెళ్లేవారు, క్షయ వ్యాధి ప్రబలి ఉన్న ప్రాంతాల్లో (ఎండమిక్ ఏరియా) నివశించేవారిలో ఇది ఎక్కువగా కన్పిస్తుంది 1% మంది మధ్య వయస్కుల్లో కన్పిస్తుంది. ఇది గేండు కండరాల పొరల్ని, చుట్టు ఉన్న కణజాలాన్ని ప్రభావితం చేయడం వల్ల గుండెకు క్షయవ్యాధివచ్చే అవకాశాలు, సరైన జీవన వసంతులు, సాంఘిక ఆర్థిక వ్యత్యాసాల వల్ల వచ్చే ఆస్కారం ఉంది. గుండెకు టిబి బాసిల్లె (మైక్రోబాక్టీరియమ్ ట్యూబర్క్యులోసిస్) చేరే విధానాన్ని బట్టి దీన్ని మూడు విధాలుగా గుర్తిస్తారు.



**రకాలు :** 1 ఆక్యూట్ పెరికార్డైటిస్: గుండెలోని సీరో ఫ్రైబికన్ లేయర్ ఇన్‌వాల్వ్ కావడం వల్ల ఇది వస్తుంది, నగ్రాన్యులోమాటస్ ఇన్‌ఫ్లమేటరీ ఛేంజ్స్ పెరికార్డియమ్‌లోని పై పొర అయిన పెరైటల్ లేయర్‌లో ఏర్పడడం వల్ల దీన్ని అక్యూట్ పెరికార్డైటిస్ అని అంటారు.

**వ్యాధి లక్షణాలు :** వ్యాధి లక్షణాలు నిదానంగా ఏర్పడతాయి. వీక్‌నెస్, నిస్సత్తువ, వళ్ళునొప్పులు, బరువు తగ్గడం ఆకలి లేకపోవడం, జ్వరం, దగ్గు, దగ్గినప్పుడు రక్తం పడడం, ఛాతీనొప్పి గాలి బలంగా తీసుకున్న ఎక్కువవుతుంది. ఛాతీనొప్పి దగ్గిన, ముందుకు వంగిన, ఎంగిరి మ్రింగిన తగ్గుతుంది. ఛాతీ నొప్పి ఛాతీ ముందు భాగంలో ఉండి ఎడమ భుజం, మెడ చెయ్యి వరకు ఉంటుంది. గుండె వేగంగా కొట్టుకోవడం, ఊపిరి బలంగా తీసుకోవడం ఉంటుంది. పెరికార్డియల్ రబ్ ఉంటుంది. □

ఆరోగ్య భాగ్యం

## కసరత్తులు చేస్తున్నారా?

క్రమం తప్పకుండా వ్యాయామం చేసేవారికి ఎక్కువ శకినతనిచ్చే కొన్ని పోషకాలు అవసరమవుతాయి. అవేంటంటారా?

✪ కసరత్తులు చేసేవారు తప్పనిసరిగా రోజూ గుప్పెడు బాదం నానబెట్టి తీసుకోవాలి. ఇవి కండరాలకి శక్తినిస్తాయి. చెడుకొవ్వుల్ని కరిగించి.. రక్తంలో చక్కెర స్థాయిలను అదుపు చేస్తాయి.

✪ ఒమెగా-3 ఫ్యాటీ ఆమ్లాలు మెదడు ఆరోగ్యాన్ని కాపాడతాయి. పీచు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే యాపిల్, జామ, బొప్పాయి వంటివి తీసుకోవాలి. ఇవి హృదయ సంబధిత రోగాలను రానివ్వవు. వ్యాయామానికి ముందు కొన్ని నట్స్ తీసుకోవడం వల్ల మెదడు, శరీరం మరింత ఉత్సాహంగా పనిచేస్తాయి. కండరాల పనితీరుకీ ఎముకల ఆరోగ్యానికీ మేలు చేస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లూ, మెగ్నీషియం, ఫైబర్ మెండుగా ఉండి రోగనిరోధక శక్తిని మెరుగు పరుస్తుంది. □



## అహల్య ప్రాయశ్చిత్తం



పూర్వం సత్యవర్ష మహర్షి అనే జ్ఞాని అరణ్యంలో కుటీరం ఏర్పరచుకుని, వేదపాఠాలు నేర్పేవాడు. ఒకసారి ఓ శిష్యుడు 'గురుదేవా! ఎంతోకాలంగా నన్నొక సంశయం పట్టిపీడిస్తోంది. దాన్ని తీరానచల్సి ందిగా ప్రార్థిస్తున్నాను అంటూ చేతులు జోడించాడు. ఏమిటో చెప్పమన్నారాయన. అయ్యా! దేవేంద్రుడిది తేజోమయమైన దివ్యదేహం. అహల్యది మట్టితో కూడినది. ఈ రెండు దేహాలకూ సాంగత్యం కుదరదు కదా! మరీ దీన్నెలా అర్థం చేసుకోవాలి? అనడిగాడు. నాయనా! అహల్య భావపరమైన మోహానికి పాల్పడింది. అందువల్ల భర్త శపించాడు. సంవత్సరాల తరబడి ఆమె ఆకలిదప్పులు లేని ఒక శిలామూర్తిగా ఉండిపోయింది. అలా ప్రాయశ్చిత్తం చేసుకోవడం వల్ల తన మానసిక దోషాన్ని సంపూర్ణంగా ఉండిపోయింది. అలా ప్రాయశ్చిత్తం చేసుకోవడం వల్ల తన మానసిక దోషాన్ని సంపూర్ణంగా ప్రక్షాళన చేసుకుంది. అది చాలక. పరమ పావన మైన శ్రీరామచంద్రుడి పాదస్పర్శకూ నోచుకుంది. అందువల్లే ఆమె కడిగిన ముత్యంలా ప్రకాశించింది. పతివ్రతా శిరో మణుల్లో తొలి స్థానం అందుకుని పూజ్యురాలయ్యింది. కేవలం మానసిక దోషానికే అంత ప్రాయశ్చిత్తం చేసుకున్నదంటే.. ఇక మనలాంటి సామాన్యులు ఎంత అప్రమత్తంగా ఉండాలో ఎన్ని జాగ్రత్తలు తీసుకోవాలో అహల్యగాథ తెలియచేస్తుంది అంటూ వివరించాడు సత్యవర్ష

ఆధ్యాత్మికం

## ఊబకాయం తగ్గేదెలా ?

ప్రస్తుత సమాజంలో ఊబకాయం ఎంతో ప్రమాదకరంగా పరిణమిస్తోంది.

ఆరోగ్య సమస్యల్లో ఇది ప్రధాన సమస్యగా మారుతోంది. మారుతున్న జీవన విధానంలో ఆహార అలవాట్లు మారుతుండటం ఊబకాయం (ఒబెసిటీ) వ్యాధికి కారణమని వైద్యనిపుణులు పేర్కొంటున్నారు. శారీరక వ్యాయామం లేకపోవడం ఇందుకు కారణం. పెద్దలతో పాటు చిన్నారులు ఊబకాయం బారినపడడం ఆందోళన కల్గిస్తుంది.

**సమస్య ఇలా..** పెద్దవారిలో సహా, చిన్నపిల్లలు 20 శాతం ఈ ఊబకాయం వ్యాధి బారినపడుతున్నారు. నెయ్యి, డాల్డా, నూనె అధిక మోతాదులో కలిసిన ఆహార పదార్థాలు ఎక్కువగా తినటంతో రక్తంలో కొవ్వు శాతం పెరుగుతుంది. దీని కారణంగా ఊబకాయ బాధితుల్లో 40 శాతం మంది గుండెపోటుకు గురవుతున్నారు. అధిక రక్తపోటు, మధుమేహం సమస్యలు వీరిని పట్టిపీడిస్తున్నాయి. పక్షవాతం, నరాల సమస్యలు వంటివి దారితీస్తున్నాయి. గత పదేళ్లలో ఆహార అలవాట్లు ఇతరత్రా కారణాల వల్ల చిన్నారుల్లో ఊబకాయ సమస్యలు తీవ్రంగా ఉంది.

**ముందు జాగ్రత్తలు..** సమతుల్యమైన ఆహారపు అలవాట్లు రోజు తీసుకోవాలి. వ్యాయమాన్ని కొనసాగిస్తే బరువు పెరగకుండా కాపాడుకోగలుగుతాం. ఒబెసిటీకి గురయ్యాక చేసే వర్కవుట్ల కంటే ముందస్తూ జాగ్రత్తలు పాటించాలి.

**వ్యాయమాలు చేయాలి...** చాలామంది ఒబెసిటీకి గురవుతుంటారు. మొదటి నుంచే బరువు పెరుగకుండా సమతుల్యత పాటిస్తే ఉబకాయాన్ని కచ్చితంగా నివారించవచ్చు. మంచి ఆహారపు అలవాట్లు, మానసిక ప్రశాంతత, రోజు వ్యాయమాలు చేయాలి.



జాగ్రత్తలు ఇవే.. ఊబకాయ సమస్యతో బాధపడేవారు శరీర బరువు తగ్గాలంటే వారంలో రెండు రోజులు ఉపవాసం చేయాలి. 20 ఏళ్లు దాటినవారు ప్రతీరోజు 2,500 కేలరీలు తీసుకోవాలి. ఏ ఆహారం తీసుకున్న ఈ కెలరీలు దాటకుండా చూసుకోవాలి. మిగిలిన రెండు రోజుల్లోకేవలం పావు వంతు అంటే 500 కేలరీలు మాత్రమే తీసుకోవాలి. కార్బొహైడ్రేట్లు తక్కువగా ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలి. కూరగాయలతోపాటు అన్నానికి బదులు రాగి, జొన్న, చేపలు, చికెన్ తీసుకోవాలి. కాఫీ టీ తీసుకోవచ్చు. తరచూ నీటిని తాగుతూ ఉండాలి. □

# ఆస్ట్రేలియాకు వరుణుడి లక్




## బంగ్లాదేశ్‌పై 28 పరుగుల తేడాతో గెలుపు

## సూపర్ 8లో డక్‌వర్త్ పద్ధతిన అంపైర్ల నిర్ణయం

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టి20-2024 సూపర్ మ్యాచ్‌ల్లో వరుణిడి కటాక్షం ఆస్ట్రేలియాకు కలిసొచ్చింది. సూపర్-8 మ్యాచ్‌లో భాగంగా నార్త్ సౌండ్‌లోని వివైన్ రిచర్డ్స్ స్టేడియంలో శుక్రవారంజరిగిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై ఆస్ట్రేలియా 28 పరుగుల తేడాతో విజయం సాధించింది. బంగ్లాదేశ్ నిర్దేశించిన 141 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో వరుణుడు అడ్డు తగలడంతో డక్‌వర్త్ లూయిస్ పద్ధతిన ఆసీస్‌ను విజేతగా ప్రకటించారు. వర్షం మొదలయ్యే సమయానికి ఆస్ట్రేలియా స్కోరు 11.2 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 100 పరుగులుగా ఉంది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్ జుట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 140 పరుగులు స్కోరు చేసింది. బంగ్లాన ఇన్నింగ్స్‌లో ఆజట్టు కెప్టెన్ నజ్ముల్ హుస్సేన్ షాంటో 36 బంతుల్లో 41 పరుగులు,5 ఫోర్లు, 1 సిక్స్, తౌహిద్ హ్రిదోయ్ 28 బంతుల్లో 40 పరుగులు, 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో రాణించారు. మిగిలిన వారంతా తమ పేలవఫామ్ వల్ల జట్టు అంతంత మాత్రంగానే స్కోర్ చేయగలిగింది.

తంజిద్ హసన్ 0, లిటన్ దాస్ 16 పరుగులు, రిషద్ హోసేన్ 2 పరుగులు, షకీబ్ 8 పరుగులు, మహ్మదుల్లా 2 పరుగులు, మెహిది హసన్0 పరుగులకు ఔటయ్యారు. తస్కిన్ అహ్మద్ 13 పరుగులు, తంజిమ్ హసన్ సకీబ్ 4 పరుగులతో అజేయంగా నిలిచారు. ఇక ఆస్ట్రేలియా జట్టులో కమిన్స్ (4-0-29-3), ఆడమ్ జంపా(4-0-24-2), మిచెల్‌స్టార్క్ (4-0-21-1), మ్యాక్స్‌వెల్ (2-0-14-1) ధాటికి నిర్ణీత ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 140 పరుగులకే పరిమితమైంది. 141 పరుగుల లక్ష్యన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఆస్ట్రేలియా జట్టుకు కాసేపటి వరకూ ఆడినప్పటికీ వరుణుడు అంతరాయం కలిగించడంవల్ల ఆటకు బ్రేక్ పడింది. వర్షం మొదలయ్యే సమయానికి ఆసీస్ 11.2 ఓవర్లలో 2 వికెట్లు నష్టానికి 100 పరుగులు చేసింది. ఓపెనర్ డేవిడ్ వార్నర్ 35 బంతుల్లో 53 పరుగులు, 5ఫోర్లు, 3 సిక్సులతో నాటౌట్‌గాను, మ్యాక్స్‌వెల్ 6 బంతుల్లో 14 పరుగులు, 1 ఫోరు, 1సిక్స్‌తో నాటౌట్‌గా క్రీజ్‌లో ఉన్నారు. వార్నర్, ట్రవిస్ హెడ్ 31 పరుగులతో ఆస్ట్రేలియాకు మెరుపు ఆరంభాన్ని ఇచ్చారు. వీరిద్దరూ కలిసి పవర్ ప్లేలో 59 పరుగులు జోడించారు. ఈ సమయంలో వర్షం ప్రారంభం కావడంతో స్ట్రేలియాను విజేతగా ప్రకటిస్తూ అంపైర్లు నిర్ణయం తీసుకున్నారు. డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం ఆస్ట్రేలియా 28 పరుగులతేడాతో బంగ్లాపైవిజయం చేజిక్కించుకుంది.



# వరల్డ్ కప్‌లో నిరాశపర్చిన ఇండియా రికర్వ్ ఆర్చర్లు

**న్యూఢిల్లీ:** వరల్డ్ కప్ స్టేజ్-3లో ఇండియా రికర్వ్ ఆర్చర్లు నిరాశపరిచారు. ఒక్కరు కూడా మెడల్ సాధించ లేకపోయారు. అయినా పారిస్ ఒలింపిక్స్‌లో బెర్త్‌కు చేరువగానే ఉన్నారు. టర్కీలోని అంటాల్యాలో జరిగిన వరల్డ్ కప్ సెమీస్‌లో భజన్ కౌర్, కుమారి దీపికా, అంకితా భాకట్‌తో కూడిన ఇండియా త్రయం 4-5తో ఫ్రాన్స్ చేతిలో ఓడింది. అంతకు ముందు జరిగిన క్వార్టర్స్‌లో ఇండియా 5-3తో ఉక్రెయిన్‌ను ఓడించి సెమీస్‌లోకి అడుగుపెట్టింది. ఇక బ్రాంజ్ మెడల్ మ్యాచ్‌లోనూ ఇండియా 0-6తో జపాన్ చేతిలో చిత్తయ్యారు. ధీరజ్, తరుణ్ దీప్ రాయ్, ప్రవీణ్ జాదవ్‌తో కూడిన ఇండియా మెన్స్ టీమ్ కూడా 1-5తో నెదర్లాండ్స్ చేతిలో కంగు తిన్నది. స్టేజ్-3 పూర్తయ్యేసరికి ఇండియా మహిళల టీమ్ 4వ స్థానంలో నిలిచింది. కాగా దీనికి సంబంధించి ఈ నెల 24వ తేదీన పారిస్ ఒలింపిక్స్ కటాఫ్ ర్యాంకింగ్స్ వరల్డ్ ఆర్చరీ ప్రకటించనుంది. కొత్త నిబంధనల ప్రకారం ఒలింపిక్ క్వాలిఫయర్స్‌లో కోటాను సాధించ లేక పోయిన తొలి 2 దేశాలకు పారిస్ ఒలింపిక్స్‌లో బెర్త్‌లను కేటాయించనున్నారు.

# టీమిండియా మహిళా జట్టులో షబ్నమ్

## దక్షిణాఫ్రికాతో 23న మూడో వన్డే




**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో స్వదేశంలో జరుగుతున్న మహిళల వన్డే క్రికెట్ సిరీస్‌ల్లో పాల్గొంటున్న టీమిండియా మహిళా జట్టులో అదనంగా మరో ప్లేయర్‌ను చేర్చారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 17 ఏళ్ల మీడియం పేస్ బౌలర్ షబ్నమ్ షకీల్‌ను తొలిసారి భారత్ సీనియర్ జట్టులోకి ఎంపిక చేశారు. మూడు ఫార్మాట్‌లలోని వన్డే, టెస్టు, టీ20లలో టిమిండియాలో షబ్నమ్‌కు చోటు దక్కడం విశేషం. విశాఖపట్నంకు చెందిన షబ్నమ్ గత ఏడాది జనవరిలో జరిగిన అండర్-19 మహిళల టి 20 ప్రపంచకప్‌లో విజేతగా నిలిచిన భారత్ జట్టులో సభ్యురాలిగా ఉంది. అలాగే ఈ ఏడాది మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) గుజరాత్ జెయింట్స్ తరపున నాలుగు మ్యాచ్‌లు ఆడిన షబ్నమ్ 4 వికెట్లు పడగొట్టింది. ప్రస్తుతం దక్షిణాఫ్రికా జట్టుతో జరుగుతున్న సిరీస్‌లో బెంగళూరు వేదికగా జరిగిన తొలి రెండు వన్డేల్లో భారత్ జట్టు గెలిచింది. మరో మ్యాచ్ మిగిలి ఉండగానే టీమిండియా సిరీస్‌ను 2-0తో సొంతం చేసుకుంది. కాగా ఈ రెండు జట్ల మధ్య చివరిదైన మూడో వన్డే ఆదివారం బెంగళూరులోనే జరుతుంది.



## ఫుట్‌బాల్ టోర్నీలో ఇంగ్లండ్ ఖాతాలో తొలి డ్రా

**న్యూఢిల్లీ:** యూరో కప్ ఫుట్‌బాల్ టోర్నీలో గత రన్నరప్ ఇంగ్లండ్ జట్టు ఖాతాలో తొలి డ్రా చేరింది. డెన్మార్క్‌లో జరిగిన గ్రూప్ సి లీగ్ మ్యాచ్‌ను ఇంగ్లండ్ 1-1 గోల్స్‌తో డ్రాగా ముగించింది. ఇంగ్లండ్ తరపున ఆట 18వ నిముషంలో హ్యారీ కేన్ గోల్ చేయగా, 34వ నిముషంలో హిజుల్ మండ్ చేసిన గోల్‌తో డెన్మార్క్ జట్టు స్కోరును సమం చేసింది. ఆ తర్వాత రెండు జట్లు మరో గోల్ చేయలేకపోయాయి. ఇక గ్రూప్ ఎలో స్కాట్లాండ్, స్విట్జర్లాండ్ మధ్య జరిగిన మ్యాచ్ 1-1తో, గ్రూప్ సిలో స్లోవేనియా, సెర్బియా మధ్య జరిగిన మ్యాచ్ కూడా 1-1తో డ్రాగా ముగిశాయి.

# దక్షిణాఫ్రికాతో టీమిండియా టి20 సిరీస్

## నవంబరు 8 నుండి మ్యాచ్‌ల షెడ్యూల్ ఖరారు




**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాలో భారత్ క్రికెట్ జట్టు పర్యటన ఖరారైంది. ఈ ఏడాది నవంబరులో దక్షిణాఫ్రికా పర్యటనకు టీమిండియా వెళ్లనుంది. ఈ మేరకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు, దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డు సంయుక్తంగా శుక్రవారం షెడ్యూల్ విడదల చేశాయి. ఈ టూర్‌లో భాగంగా సఫారీ గడ్డపై భారత్ 4 మ్యాచ్‌ల టీ 20 సిరీస్ ఆడనుంది. ఇరు జట్ల మధ్య నవంబరు 8వ తేదీన డర్బన్ వేదికగా తొలి టి20తో ఈ సిరీస్ ప్రారంభం కానుంది. రెండో టీ 20 మ్యాచ్ 10వ తేదీన సెయింట్ జార్జ్ పార్క్‌లోను, మూడో టీ 20 ఇదే నెల 13వ తేదీన సెంచూరియన్‌లో, నాలుగో టి 20 నవంబరు 15న జోహన్స్‌బర్గ్‌లోనూ దక్షిణాఫ్రికా, భారత్ జట్ల మధ్య మ్యాచ్‌లు జరుగనున్నాయి.

ఈ సందర్భంగా దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డు ఛైర్‌పర్సన్ లాసన్ నైడూ మాట్లాడుతూ దక్షిణాఫ్రికా క్రికెట్‌ఉ ఎల్లప్పుడూ మద్దతుగా నిలుస్తున్న భారత్‌కు ధన్యవాదాలు తెలిపారు. భారత్, దక్షిణాఫ్రికా మధ్య ఈ సిరీస్ క్రికెట్ అభిమాను లకు ఎంతో అనుభూతి కల్పిస్తుందన్నారు. అలాగే భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు కార్యదర్శి జైషా మాట్లాడుతూ భారత్, దక్షిణాఫ్రికా మధ్య టీ 20 సిరీస్‌పై హర్షం వ్యక్తం చేశారు. ఇరు జట్ల మధ్య పోటీ ఎప్పుడూ ఉత్కంఠ భరింతంగా ఉంటుందని చెప్పారు.

# ప్రపంచంలోనే మూడో అతిపెద్ద మార్కెట్ భారత్

**న్యూఢిల్లీ, జూన్ 21:** ప్యాసింజర్‌వాహనాలకు సంబంధించి ప్రపంచంలోనే మూడో అతిపెద్ద మార్కెట్‌గా భారత్ ఎదిగింది. స్పోర్ట్ యుటిలిటీ వాహనాల (ఎస్‌యువి) వాటా ఇందులో దాదాపు సగం స్థాయిలో ఉంటోంది. దేశీయంగా గత ఆర్థిక సంవత్సరం నాటికి 60లక్షలకు చేరొచ్చని, ఇందులో 20-21శాతం వాటా ఎలక్ట్రిక్ వాహనాలదేఉండొచ్చనే అంచనాలున్నాయి. ఈ నేపథ్యంలోనే వాహనాల డిమాండ్ కి అనుగుణంగా ఉత్పత్తి సామర్థ్యాలను పెంచుకోవడం, పర్యావరణ అనుకూల కొత్త టెక్నాలజీలను వినియోగంలోకి తేవడంపై ఆటోమొబైల్ కంపెనీలు మరింతగా దృష్టి పెడుతున్నాయి. వచ్చే కొన్నేళ్లలో ఇందుకోసం దాదాపు రూ.2 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టనున్నాయి. మారుతి సుజుకి ఎస్‌యువి కేటగిరిలో తొలి ఈవీని గతేడాదే ఆవి ష్కరించనున్నట్లు తొలుత ప్రకటించినా అది ఈ ర్థిక సంవత్సరానికి వాయిదా పడింది. 2029-30 నాటికి మొత్తం ఆరు ఈవీలను భారత్‌లో ప్రవేశ పెట్టాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. 50శాతం మార్కెట్ వాటాను తిరిగి దక్కించుకునే క్రమంలో సామర్థ్యాల పెంపు, కొత్త మోడళ్ల అభివృద్ధి మొదలైన వాటిపై 2024-25లో రూ.10వేల కోట్లు ఇన్వెస్ట్ చేయనున్నట్లు ప్రకటించింది. ఇందులో సింహభాగం వాటా హరియాణాలోని ఖార్ఖోడా ప్లాంటుపైనే వెచ్చించనుంది. 2025 నాటికి ఇందులో ఉత్పత్తి ప్రారంభం కానుండగా, సంస్థకు యేటా 2,50,000 యూనిట్ల ఉత్పత్తి సామర్థ్యం జతకానుంది. ఎంఎస్ఐఎల్ ప్రస్తుతం గురుగావ్, మానెసర్, హన్సల్‌పూర్ ప్లాంట్లలో యేటా 23.5 లక్షల యూనిట్లను ఉత్పత్తి చేస్తోంది. వార్షిక ఉత్పత్తి సామర్థ్యాన్ని 40 లక్షల యూనిట్లకు, మోడళ్ల శ్రేణిని 28కి పెంచుకునేందుకు 2023-31 నాటికి రూ.1.25 లక్షల కోట్లు ఇన్వెస్ట్ చేసే ప్రణాళికల్లో కంపెనీ ఉంది. టాటా మోటార్స్ 2030 ఆర్థిక సంవత్సరం నాటికి ఈవీలపై రూ.16,000-18,000 కోట్లు ఇన్వెస్ట్ చేయనున్నట్లు ఇటీవల ప్రకటించింది. ప్రస్తుతం నాలుగు ఎలక్ట్రిక్ కార్ల మోడల్స్ విక్రయిస్తున్న కంపెనీ 2026 మార్చి నాటికి మరో ఆరు ఈవీలను ఆవిష్కరించాలని నిర్దేశించుకుంది. 2030 నాటికి పివి మార్కెట్లో 20 శాతం వాటాను లక్ష్యంగా పెట్టుకుంది.



ఈవీల విభాగం మహీంద్రా ఎలక్ట్రిక్ ఆటోమొబైల్‌పై వచ్చే మూడేళ్లలో రూ.12వేల కోట్లు ఇన్వెస్ట్ చేసే ప్రతిపాదనకు ఎంఅండ్ఎం బోర్డు ఆమోదముద్ర వేసింది. 2025 తొలి త్రైమాసికంలో కంపెనీ తమ తొలి 'బార్న్ ఈవీ) శ్రేణిని ప్రవేశ పెట్టే యోచనలో ఉంది. 2027 నాటికి ఎంఅండ్ఎం అమ్మకాల్లో ఈవీల వాటా 20-30శాతం ఉంటుందని అంచనా. 2030 నాటికి తొమ్మిది ఎస్‌యువిలను, ఏడు బార్న్ ఎలక్ట్రిక్ వాహనాలను, ఏడు తేలికపాటి వాణిజ్య వాహనాలను ప్రవేశపెట్టేందుకు 2024-25 నుంచి 2026-27 మధ్య కాలంలో రూ.27వేల కోట్లు ఇన్వెస్ట్ చేయనున్నట్లు కంపెనీ గతంలో తెలిపింది. ఇందులో ఐసిఇ వాహనాల కోసం రూ.8,500 కోట్లు వెచ్చించనుంది.

## బడ్జెట్‌లో వేతన జీవులకు ఊరట!

**న్యూఢిల్లీ, జూన్ 21:** మూడోసారి ప్రధాని మోడీ అధికారంలోకి రావడంతో జులైలో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాబోయే బడ్జెట్‌లో తక్కువ ఆదాయం గల వ్యక్తులకు పన్ను తగ్గించేలా నిర్ణయాలు ఉండే అవకాశం ఉందని సమాచారం. ప్రస్తుతం రూ.5 లక్షల నుంచి రూ.15 లక్షల లోపు ఆదాయం ఉన్న వారికి 5 నుంచి 20శాతం మధ్య పన్ను విధిస్తుండగా, వాటిలో మార్పులు తేవాలని కేంద్రం భావిస్తున్నట్లు తెలుస్తోంది. కొత్త పన్ను శ్లాబ్ల గురించి ప్రస్తుతం ఆర్థిక శాఖ చర్చలు జరుపుతుందని సంబంధిత వర్గాల వారు తెలిపారు. పన్ను రేట్లను తగ్గించడం ద్వారా వినియోగం పెరిగి జిఎస్‌టి రూపంలో ప్రభుత్వానికి భారీ ఆదాయం సమకూరుతుందని కేంద్రం భావిస్తోంది. దాదాపు రూ.50 వేల కోట్ల అంటే 6 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ విలువైన వినియోగాన్ని పెంచే చర్యలను పరిశీలిస్తున్నారు. అలాగే రాబోయే బడ్జెట్ వేతన జీవులకు మాత్రమే కాకుండా ఇతర వర్గాలకు సైతం మేలు కలిగేలా పలు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు పేర్కొన్నారు. కనీస ఉపాధి హామీ పథకం కింద వార్షిక చెల్లింపును పెంచడం, మహిళా రైతులకు ఆర్థిక సహాయాన్ని విస్తృతం చేయడంపై కూడా చర్చలు జరుగుతున్నాయని వారు తెలిపారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ వారం నుంచి ఆర్థికవేత్తలు, ట్రేడ్ యూనియన్లు, పరిశ్రమల ఛాంబర్‌లతో సహా వాటాదారులతో ముందస్తు బడ్జెట్ సంప్రదింపులు జరుపుతున్నారు.




## ఫుడ్ డెలివరికి ప్లాస్టిక్ కంటైనర్లు ప్రమాదం

### జొమాటో సిఇఒ

**ముంబై, జూన్ 21:** ప్లాస్టిక్ వినియోగం పెరగడంపై చాలాకాలంగా ఆందోళనలు మొదలయ్యాయి. ప్రపంచాన్ని కలవర పెడుతున్న ఈ ప్లాస్టిక్ భూతం గురించి ఎందరో నిపుణులు హెచ్చరిస్తూనే ఉన్నారు. ఇటీవలే ప్రముఖ న్యూట్రిషనిస్ట్, లైఫ్‌స్టైల్ ఎక్స్‌పర్ట్ 'ల్యూక్ కౌటిన్హో' తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఫుడ్ డెలివరీ సర్వీస్ అండ్ రెస్టారెంట్‌ల ద్వారా ప్లాస్టిక్ కంటైనర్‌లను ఉపయోగించడం గురించి తన భయాన్ని తెలియచేశారు. వేడి ఆహారాన్ని ప్యాక్ చేయడానికి ప్లాస్టిక్ కంటైనర్ల వాడకం అనారోగ్యానికి కారణమవుతుందని పేర్కొన్నారు. బయోడిగ్రేడబుల్ మెటీరియల్‌లను ఫుడ్ డెలివరీ చేయడానికి ఉపయోగించాలని ప్లాట్‌ఫామ్‌లను కోరారు. స్విగ్గీ, జొమాటో, రెస్టారెంట్‌లు బయోడిగ్రేడబుల్ నాన్ ప్లాస్టిక్ కంటైనర్‌లలో ఫుడ్ డెలివరీలు జరిగేలా చూడాలని విన్నవించారు. మంచి ఆహారాన్ని మాత్రమే కాకుండా ప్లాస్టిక్ వాడకం నియంత్రించి ఆరోగ్యాన్ని కూడా అందించాలని కోరారు. ప్లాస్టిక్‌లోని వేడి ఆహారాన్ని ప్రజలకు అనారోగ్యానికి గురిచేస్తున్నాయని వెల్లడిస్తూ, హార్మోన్లు, సంతానోత్పత్తి, ఈస్ట్రోజెన్‌ల ఉత్పత్తి కూడా తగ్గుతుందని ల్యూక్ కౌటిన్హో పేర్కొన్నారు. కౌటిన్హో సందేశానికి దీపిందర్ గోయల్ రిప్లై ఇచ్చారు. ల్యూక్‌కు ధన్యవాదాలు తెలియచేస్తూ, మేము చేయగలిగినంత తప్పకుండా చేస్తాము. బయోడిగ్రేడబుల్ ప్యాకేజింగ్‌కు ప్రాధాన్యత ఇస్తామని, తద్వారా కౌటిన్హో కోరుకున్న దిశలో అడుగులు వేస్తానని వాగ్దానం చేశారు. దీపిందర్ గోయల్ రిప్లైకు కౌటిన్హో కృతజ్ఞతలు తెలిపారు. నామాటలను అంగీకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

# స్విస్ బ్యాంకులో తగ్గిన డిపాజిట్లు

## వాణిజ్యం


**న్యూఢిల్లీ, జూన్ 21:** స్విస్ బ్యాంకుల్లో భారతీయుల డిపాజిట్లపై తాజాగా కొంత సమాచారం బయటకొచ్చింది. స్విస్ బ్యాంకులో భారతీయుల డిపాజిట్లు 2023లో 70శాతం క్షీణించాయి. వార్షిక కనిష్ట స్థాయి 1.04 స్విస్ ఫ్రాంక్‌లకు (రూ.9,771 కోట్లు) చేరాయి. సెంట్రల్ బ్యాంకు ఆఫ్ స్విట్జర్లాండ్‌ను ఉటంకిస్తూ ఈ డేటా బయటకు వచ్చింది.

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ స్విట్జర్లాండ్ వార్షిక డేటా ప్రకారం స్విస్ బ్యాంకుల్లో భారతీయ ఖాతాదారుల మొత్తం ఆస్తులు వరుసగా రెండవ సంవత్సరం క్షీణించాయి. 2021 సంవత్సరంలో ఇది 14 సంవత్సరాల గరిష్ట స్థాయి 3.83 బిలియన్ స్విస్ ఫ్రాంక్‌లకు చేరుకుంది. డేటా ప్రకారం కస్టమర్ డిపాజిట్ ఖాతాలలో జమ చేసిన నిధులు, భారతదేశంలోని ఇతర బ్యాంకు ఖాతాల ద్వారా ఉన్న నిధులలో కూడా పెద్ద క్షీణత ఉంది. ఇవి స్విస్ నేషనల్ బ్యాంకుకు బ్యాంకులు నివేదించిన అధికారిక గణాంకాలు, స్విట్జర్లాండ్‌లో భారతీయులు కలిగి ఉన్నా పెద్దగా చర్చించిన నల్లధనం మొత్తాన్ని సూచించలేదు. ఈ గణాంకాలలో భారతీయులు, ఎన్నారైలు లేదా ఇతరులు మూడవ దేశ సంస్థల పేరుతో స్విస్ బ్యాంకుల్లో ఉంచిన డబ్బును చేర్చలేదు. స్విస్ బ్యాంకుల మొత్తం బాధ్యతలు లేదా 2023 చివరి నాటికి వారి భారతీయ కస్టమర్లకు బకాయి ఉన్న మొత్తాలను స్విస్ నేషనల్ బ్యాంకు సిహెచ్ఎఫ్ 103.98 కోట్లుగా నివేదించింది. కస్టమర్ల డిపాజిట్లలో 310 మిలియన్ స్విస్ ఫ్రాంక్‌లు, ఇతర బ్యాంకుల ద్వారా 427 మిలి యన్ స్విస్ ఫ్రాంక్‌లు, 10 మిలియన్ స్విస్ ఫ్రాంక్‌లు ట్రస్ట్‌ల ద్వారా ఉన్నాయి. 302 మిలియన్, బాండ్‌లు, సెక్యూరిటీలు, అనేక ఇతర ఆర్థిక సాధనాల రూపంలో కస్టమర్‌లకు చెల్లించాల్సింది. ఎస్ఎన్‌బి డేటా ప్రకారం మొత్తం 2006లో దాదాపు 6.5 బిలియన్ స్విస్ ఫ్రాంక్‌ల రికార్డు స్థాయిలో ఉంది.




# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస లాభాల నుంచి నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలున్నప్పటికీ, దేశీయంగా కొనుగోళ్ల అండతో శుక్రవారం ఉదయం సూచీలు ఉత్సాహంగానే ప్రారంభమయ్యాయి. అయితే ఆ జోరు ఎంతోసేపు నిలవలేదు. గరిష్టాల వద్ద ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో సూచీలు ఒత్తిడికి గురయ్యాయి. చివరికి సెన్సెక్స్ 269.03 పాయింట్లు నష్టపోయి 77,209.90 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 65.90 పాయింట్లు నష్టపోయి 23,501.10 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకం రూపాయి విలువ 10 పైసలు పెరిగి 83.54 వద్ద ముగిసింది. ఐటి, మెటల్, మీడియా, టెలికం షేర్లు 0.5-1శాతం మేరనష్టపోయాయి. ఆటో, ఎఫ్ఎంసిజి, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్, రియాల్టీ షేర్లు ఒక శాతం మేర కుంగాయి. నిఫ్టీలో ఎయిర్‌టెల్, ఎల్‌టిఐ మైండ్‌ట్రీ, అదానీ పోర్ట్స్, హిండాల్కో, ఇన్ఫోసిస్ వంటి షేర్లు పుంజుకున్నాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, అల్ట్రాటెక్ సిమెంట్స్, భారత్ పెట్రోలియం, టాటా మోటార్స్, టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ షేర్లు నష్టపోయాయి.




## ఇపిఎఫ్ఓలో పెరుగుతున్న చందాదారులు!

**న్యూఢిల్లీ, జూన్ 21:** ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఇపిఎఫ్ఒ) చందాదారుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ఇపిఎఫ్ఒ సంస్థ ఏప్రిల్ గణాంకాలను విడుదల చేసింది. ఏప్రిల్ 2024లో 18.92 లక్షల మంది నికర సభ్యులను చేర్చుకున్నట్లు కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ తెలిపింది. ఏప్రిల్ 2018లో మంత్రిత్వ శాఖ డేటాను సేకరించడం ప్రారంభించినప్పటి నుంచి ఇది రికార్డు. నికర సభ్యుల సంఖ్య మార్చి 2024కి సంబంధించిన గణాంకాలతో పోలిస్తే 31.29 శాతం పెరిగింది. ఏప్రిల్ 2023తో పోలిస్తే నికర సభ్యుల చేర్పులలో 10శాతం వృద్ధిని సంవత్సరానికి సంబంధించిన విశ్లేషణ చూపిస్తుంది. ఏప్రిల్ 2024 నాటికి దాదాపు 8.87 లక్షల మంది కొత్త సభ్యులు నమోదు చేసుకున్నారని డేటా పేర్కొంటోంది. ఇందులో 18 నుంచి 25 సంవత్సరాల మధ్య వయస్సు గల వ్యక్తులు ఉన్నారు. దేశంలోని సంఘటిత రంగంలో చేరుతున్న వారిలోఎక్కువ మంది యువతేనని దీన్ని బట్టి తెలుస్తోంది. ఈ వయస్సులో 55.50 శాతం మందికి ఏప్రిల్‌లో ఉద్యోగాలు వచ్చాయి. వీరిలో చాలా మంది మొదటి సారిగా పనిచేస్తున్నారు. ఏప్రిల్ 2024లో 14.53 లక్షల మంది సభ్యులు ఇపిఎఫ్ఒను విడిచిపెట్టి, మళ్లీ అందులో చేరారు. అటువంటి పరిస్థితిలో గత నెలతో పోలిస్తే వారి మొత్తం సంఖ్య 35.06 శాతం పెరుగుదల కనిపించింది. ఇపిఎఫ్ఒ డేటా ప్రకారం, చాలా మంది వ్యక్తులు నిపుణుల సేవలు, ట్రేడింగ్, వ్యాపార సంస్థలు, తయారీ, మార్కెటింగ్ సేవలు, కంప్యూటర్ ఆపరేటర్లు మొదలైన రంగాల్లో ఉద్యోగాలు పొందారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.